RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in

Cell: 9292104449 / 9848384973
SRAVANTHI Enterprises
OFFSET PRINTERS

We undertake Printing of Daily News Papers

06 జూలై 2025 ఆదివారం | హైదరాబాద్ | పేజీలు:12 | వెల రూ.2.00 | సంపుటి:21 | సంచిక:32

## ప్రతి రెవెన్యూ గ్రామానికి గ్రామ పరిపాలనాధికారులు

### విఆర్వో, విఏవోలకు మరో అవకాశం
### రెవెన్యూ ఉద్యోగ సంఘాలతో మంత్రి పొంగులేటి భేటీ



హైదరాబాద్ :- గ్రామాల్లో రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేయాలన్న లక్ష్యంతో ప్రతి రెవెన్యూ గ్రామానికి ఒక గ్రామ పరిపాలన అధికారి ( జీపీవో) ను నియమిస్తున్నామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఇందుకోసం గతంలో విఆర్వో ,విఏవో గా పనిచేసినవారికి జీపీవోలుగా అవకాశం కల్పించడానికి ప్రత్యేక పరీక్ష నిర్వహించడం జరిగింది. ఇందులో 3,454 మంది అర్హత సాధించారని తెలిపారు. రెవెన్యూ ఉద్యోగ సంఘాల విజ్ఞప్తి మేరకు విఆర్వో, విఏవో లకు మరో అవకాశం కల్పించి ఇందుకు సంబంధించి అర్హత పరీక్ష త్వరలో నిర్వహించాలని నిర్ణయించినట్లు వెల్లడించారు. సోమవారం నాడు డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ సచివాలయంలో రెవెన్యూ కార్యదర్శి డి ఎస్ లోకేష్ కుమార్‌తో కలిసి రెవెన్యూ సంఘాలతో సమావేశమై ప్రతి రెవెన్యూ గ్రామానికి రెవెన్యూ అధికారిని నియమించడంపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గత ప్రభుత్వం రెవెన్యూ వ్యవస్థను చిన్నాభిన్నం చేసిందని విఆర్వో విఏవో వ్యవస్థను రద్దు చేసి సామాన్యులకు రెవెన్యూ సేవలను దూరం చేసిందన్నారు.రాష్ట్రంలో భూ సమస్యల పరిష్కారం లక్ష్యంగా భూ భారతి చట్టాన్ని తీసుకురావడం జరిగిందని, అదేవిధంగా సామాన్య ప్రజలకు రెవెన్యూ సేవలను చేరువ చేయడానికి ప్రజా కోణంలో నిర్ణయాలు తీసుకొని గ్రామ పాలనా అధికారుల ఏర్పాటుకు శ్రీకారం చుట్టామన్నారు. మీ అందరి సహకారంతో రెవెన్యూ సదస్సులు విజయవంతమయ్యాయని సంతృప్తి వ్యక్తం చేశారు. భూ భారతి ఫలితాలు ప్రతి పేదవాడికి చేరేలా చట్టం అమలుకు క్షేత్రస్థాయిలో పనిచేయాలని కోరారు. పదవులు శాశ్వతం కాదని పదవిలో ఉన్నప్పుడు తీసుకున్న సంస్కరణలు విధాన పరమైన నిర్ణయాలు పదిమందికి మేలు జరిగేలా ఉండాలన్నారు. సమావేశంలో తెలంగాణ ఎంప్లాయిస్ సర్వీసెస్ అసోసియేషన్ అధ్యక్ష , ప్రధాన కార్యదర్శులు వంగా రవీందర్ రెడ్డి, కె. గౌతమ్ కుమార్, తెలంగాణ డిప్యూటీ కలెక్టర్స్ అసోసియేషన్ అధ్యక్ష , ప్రధాన కార్యదర్శులు వి. లచ్చిరెడ్డి, కె. రామకృష్ణ, తెలంగాణ తహశీల్దార్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కె. రాములు, తెలంగాణ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బి. రామ్‌రెడ్డి,వి. భిక్షం, ట్రెసా అసోసియేట్ అధ్యక్షులు పి.రాజ్‌కుమార్, ఉపాధ్యక్షులు నిరంజన్, రాష్ట్ర నాయకులు రమణరెడ్డి , రామకృష్ణా రెడ్డి, తెలంగాణ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ సిసిఎల్ఏ యూనిట్ అధ్యక్ష , ప్రధాన కార్యదర్శులు ఆర్. రాంబాబు, క్రిష్ణచైతన్య, తెలంగాణ గ్రామ పాలన ఆఫీసర్స్ అసోసియేషన్ అధ్యక్ష , ప్రధాన కార్యదర్శులు జి. ఉపేందర్ రావు. లక్ష్మీ నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## మహిళ సాధికారతలో తెలంగాణ రోల్ మోడల్

### ఈనెల పది నుంచి రాష్ట్రవ్యాప్తంగా ఉత్సవంలా వడ్డీ లేని రుణాలు
### ౧-ఇందిరా మహిళా శక్తి సంబరాల్లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు



మహిళా సాధికారతలో తెలంగాణ రాష్ట్రం ఒక రోల్ మోడల్ గా నిలవాలని, దేశం అంతా తెలంగాణ రాష్ట్రానికి వచ్చి చూసేలా ప్రభుత్వ అందిస్తున్న ప్రోత్సాహాన్ని మహిళా సంఘాలు అందిపుచ్చుకోవాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. శనివారం ప్రజాభవంలో ఇందిరా మహిళా శక్తి సంబరాల్లో భాగంగా మహిళా సంఘాలకు ఆర్టీసీ నుంచి రావాల్సిన అద్దె చెక్కులను అందజేసిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. మహిళలను మహారాణులుగా గౌరవించుకోవాలని రేవంత్ రెడ్డి నాయకత్వంలోని యావత్ క్యాబినెట్ మహిళలకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తూ ముందుకు పోతుందని డిప్యూటీ సీఎం తెలిపారు. మహిళా సంఘాలు లాభాలు ఆర్జించి వారి కుటుంబాలు ఆర్థికంగా నిలదొక్కుకొని బాగా ఎదగాలన్న ఆలోచనతో రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంఘాలను ప్రోత్సహిస్తుందని వివరించారు. రాష్ట్ర విభజన అనంతరం 10 సంవత్సరాలు పరిపాలించిన టిఆర్ఎస్ నేతలు వడ్డీ లేని రుణాలు, మహిళా సంఘాలకు ప్రోత్సాహకాలను గాలికి వదిలేసారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే తిరిగి వడ్డీ లేని రుణాలను ప్రారంభించి మహిళా సంఘాలను ప్రోత్సహించి వారితో ప్రత్యేకంగా వ్యాపారాలు చేయిస్తుందని తెలిపారు. హైదరాబాద్ నగరం నడిబొడ్డున లక్షలాదిమందితో సభ నిర్వహించి ఇప్పటికే రెండుసార్లు వడ్డీ లేని రుణాల చెక్కులు పంపిణీ చేశామని గుర్తు చేశారు. మరోసారి వడ్డీ లేని రుణాలను మహిళా సంఘాలకు పంపిణీ చేసే కార్యక్రమాన్ని ఉత్సవంలా నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలిపారు. వడ్డీ లేని రుణాల ద్వారా లభించిన పెట్టుబడులను ఎలా సద్వినియోగం చేసుకోవాలి, ఏ ఏ వ్యాపారాలు చేయాలి అనే అంశంపై ఈనెల ఏడు నుంచి తొమ్మిది వరకు జిల్లా, మండల, గ్రామ శాఖ స్థాయిలో మహిళా సంఘాలు సమావేశమై చర్చించుకోవాలని వడ్డీ లేని రుణాలు ప్రభుత్వం అందిస్తున్న విషయాన్ని విస్తృతంగా ప్రచారం చేయాలని డిప్యూటీ సీఎం మహిళా సంఘాలకు సూచించారు. మహిళా సంఘాల ద్వారా బస్సులు కొనుగోలు చేయించి ఆ బస్సులను ఆర్టీసీకి అద్దెకు ఇప్పించాం, మొదటి దశలో కోటి రూపాయల అద్దెను ఈరోజు మహిళా సంఘాలకు ఆర్టీసీ ద్వారా అందజేయడం ఒక గొప్ప శుభ పరిణామం అని డిప్యూటీ సీఎం హర్షం వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో ఆర్టీసీ నుంచి పెద్ద ఎత్తున రాబడులు మహిళా సంఘాలకు అందుతాయని, త్వరలోనే వాటిని ప్రకటిస్తామని తెలిపారు.

మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దాలన్న ఆలోచనతో విద్యుత్ శాఖ మహిళా సంఘాలతో సోలార్ విద్యుత్ ఉత్పత్తికి ఒప్పందాలు చేసుకున్న విషయాన్ని డిప్యూటీ సీఎం వివరించారు. మహిళా సంఘాల ద్వారా 1,000 మెగావాట్లకు తగ్గకుండా విద్యుత్ ఉత్పత్తి చేసేందుకు ఒప్పందాలు జరిగాయని తెలిపారు. రాష్ట్రంలో అవకాశం ఉన్న ప్రతి దగ్గర క్యాంటీన్లు, పాఠశాలల మరమ్మత్తులు, విద్యార్థుల స్కూల్ డ్రెస్సులు కుట్టడం వంటి పనులను మహిళా సంఘాలకు ఇచ్చి వారిని ఆర్థికంగా ప్రజా ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని డిప్యూటీ సీఎం తెలిపారు. మహిళా సంఘాలు తీసుకున్న వడ్డీ లేని రుణాలు ఎక్కడ పెట్టుబడి పెట్టాలి, ఎలాంటి వ్యాపారాలు చేయించాలి, మహిళా సంఘాలు ఉత్పత్తి చేసిన వస్తువులను తిరిగి ప్రభుత్వమే కొనుగోలు చేసే ఆలోచనను రాష్ట్ర ప్రభుత్వం చేస్తుందని తెలిపారు.

రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు అందులో భాగంగా మొదటి సంవత్సరం 21 వేల కోట్ల వడ్డీ లేని రుణాలు మహిళా సంఘాలకు అందించాం, ప్రతి ఏటా 20 వేల కోట్లకు తగ్గకుండా మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు అందిస్తామని డిప్యూటీ సీఎం తెలిపారు. ఈనెల 10 నుంచి 16 వ తేదీ వరకు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని శాసనసభ నియోజకవర్గాల్లో ప్రజలందరి సమక్షంలో వడ్డీ లేని రుణాలకు సంబంధించిన చెక్కుల పంపిణీ కార్యక్రమం పెద్ద ఎత్తున చేపడుతున్నట్టు డిప్యూటీ సీఎం తెలిపారు. కేవలం వడ్డీ లేని రుణాలే కాదు బ్యాంకు లింకేజ్, లోన్ బీమా, ప్రమాద బీమా వంటి సౌకర్యాలు స్వయం సహాయక సంఘాలకు రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తుందని తెలిపారు. ప్రజా ప్రభుత్వం మనందరిదీ సమాజంలో కుటుంబ వ్యవస్థ ప్రధానమైనది ఆ వ్యవస్థను నడిపేది మహిళ వారిని ఆర్థికంగా బలోపేతం చేస్తే రాష్ట్రం, ప్రజలు తలెత్తుకుని జీవించే పరిస్థితి రాష్ట్రంలో ఏర్పడుతుందని తెలిపారు.

## సమరభేరి విజయం కాంగ్రెస్ కార్యకర్తల కృషి ఫలితం...

### సభకు విచ్చేసిన ఏఐసీసీ పెద్దలకు ధన్యవాదాలు.
### టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్...



**నాంపల్లి గాంధీభవన్ ప్రజాబలం ప్రతినిధి:** హైదరాబాద్ లో జరిగిన సామాజిక న్యాయ సమరభేరి అద్భుతంగా విజయవంతం కావడానికి ప్రతి కాంగ్రెస్ కార్యకర్త, నాయకుడి కృషి ఫలితమని ప్రతి కార్యకర్తకు పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుతున్నానని టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ అన్నారు.

సభను విజయవంతం చేసేందుకు కార్యకర్త నుంచి రాష్ట్ర నాయకుల వరకు అందరూ అహర్నిశలు కృషి చేశారని సభ పెద్దఎత్తున విజయవంతం అయిందని రాష్ట్రంలో ప్రతి మారుమూల నుంచి నాయకులు సభలో పాల్గొన్నారని ఆయన అన్నారు.

సభకు పిలవగానే రాష్ట్రానికి విచ్చేసి 2 రోజులపాటు ఇక్కడే ఉండి పీసీసీ పీఏసీ సమావేశాలలో కార్యవర్గ సమావేశంలో సభలో పాల్గొన్న ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసి వేణుగోపాల్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ క్యాడర్ కు ఎంతో స్ఫూర్తినిచ్చారని అన్నారు. ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే, ప్రధాన కార్యదర్శి కె.సి వేణుగోపాల్, ఏఐసీసీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, కార్యదర్శి విశ్వనాధన్, మంత్రులు అందరికి ఆయన ధన్యవాదాలు తెలిపారు.

సభ ను విజయవంతం చేసేందుకు మండల అధ్యక్షులు, బ్లాక్ నాయకులు, డీసీసీ అధ్యక్షులు, ఎంపీ లు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, నియోజక వర్గ ఇంచార్జ్ లు, టీపీసీసీ ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు ఎంతో కృషి చేశారని అన్నారు

సభ సక్సెస్ ప్రతి ఒక్కరి కృషి అని, సభ ఏర్పాట్లను ఎప్పటికప్పుడు పర్యవేక్షించి అన్ని సజావుగా జరిగేలా కృషి చేసిన వారికి టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ధన్యవాదాలు తెలిపారు.

## ఢిల్లీ పాలకులు దిగివచ్చేలా రైల్ రోకో

వార్తా 2 లో

## కేటీఆర్ దేశంలో లేకపోవడం వల్ల సమాచారం తెలియలేదేమో

### మంత్రి పొన్నం ప్రభాకర్



**జూబ్లీహిల్స్ ప్రజాబలం ప్రతినిధి:** ముఖ్యమంత్రి బనకచర్ల ఇష్యూ ,రాష్ట్రంలో అమలు చేస్తున్న ప్రభుత్వ పథకాలకు సంబంధించి బాధ్యత గల ప్రతిపక్ష నాయకుడు శాసనసభ స్పీకర్ కి లేఖ రాస్తే శాసన సభ వేదికగా మేము చర్చకు సిద్ధమని ముఖ్యమంత్రి తెలిపారు..

జరిగే శాసన సభలో ఎ అంశంపై అయిన చర్చ కు సిద్ధమని అర్ధరాత్రి వరకు సమయం ఇచ్చాం..

ఈ సమస్య కు కారకులైన మీరు చేస్తున్న రాజకీయాలపై వాస్తవాలు తెలంగాణ ప్రజలకు చెప్పాలనుకుంటే ప్రజాస్వామ్య పద్ధతిలో దేవాలయం లాంటి శాసన సభ వేదికగా చర్చ కు సిద్ధం..

ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికైన శాసన సభ్యుడు చర్చ చేయాల్సింది శాసన సభలో కాదనీ అని పాత్రికేయుల కార్యాలయం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో చర్చ చేద్దామని సవాలు చేస్తున్నారు

ప్రెస్ క్లబ్ వాళ్ళే ప్రభుత్వం కి సంబంధించి మాతో మీతో చర్చిస్తామంటే కచ్చితంగా వస్తాం

మీరు బహిరంగ చర్చకు అక్కడికి పిలవడం సరైన విధానం కాదు..

మీకు ప్రజలు ఇచ్చిన శాసన సభ్యుడిగా చర్చ సభలో చేయాలి

ప్రభుత్వ విధానాలు అంశాల పై మేము చర్చించడానికి సిద్ధంగా ఉన్నాం.

కెటిఆర్ కి సవాలు చేస్తున్న చర్చ బషీర్ బాగ్ లో కాదు శాసన సభలో చేద్దాం.. తెలంగాణ ప్రజలు లైవ్ చూసేటప్పుడు చర్చ చేద్దాం..

ప్రతిపక్ష నాయకుడు కేసీఆర్ తో లేఖ రాయించండి

స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిచి చూపిస్తాం..

బెషజాలాలు లేవు బేసిన్ లు లేవు అన్న వారితో ఏం మాట్లాడతాం..

సంవత్సరాల కోసం ఎన్నిక కాబడిన ప్రభుత్వం ఉంది

ఇది ఎన్నికల సమయం కానీ కోడ్ ఉన్న సమయం కాదు మేము చర్చించడానికి సిద్ధంగా ఉన్నాం

శాసన సభ లో చర్చిద్దాం రండి

ఇతర బీఆర్ఎస్ నాయకులు ,కాంగ్రెస్ నాయకులు చర్చిద్దమనడం వేరు.. ప్రజాస్వామ్యం లో ఎన్నికైన శాసన సభ్యులం

మాజీ మంత్రివి ,శాసన సభ్యుడివి ఎక్కడ చర్చ చేద్దామో తెలియదా..

మేము చర్చకు వెనుకబడే వాళ్ళం కాదు

గత 10 సంవత్సరాలుగా తెలంగాణ కు నష్టం జరిగేలా తీసుకున్న నిర్ణయాలు తీసుకుంది మీరు..

మీరు చేసిన తప్పులు ప్రజల ముందు పెట్టినాము

మీరు జగన్మోహన్ రెడ్డి తో తీసుకున్న నిర్ణయాలు ఓపెన్ సీక్రెట్

రెడ్ కార్పెట్ వేసి నీళ్లు తీసుకుపోయింది మీరే కదా..

రాయలసీమ రత్నాల సీమ చేస్తామని మేము అన్నమా..? అది దానిని పరిపాలిస్తున్న ప్రభుత్వం బాధ్యత

తెలంగాణకు అన్యాయం జరిగిందే మీ హయాంలో

మా ప్రాంత రైతుల హక్కులు కాపాడే బాధ్యత మాది..

తెలంగాణ బిడ్డను ఎవరికి వ్యతిరేకం కాదు..

తెలంగాణ కు అన్యాయం జరిగితే ఎవరితో కాంప్రమైజ్ కాము..

గోదావరి నికర జలాలు వరద జలాలు మా హక్కు..

రాయలసీమ కు వ్యతిరేకం కాదు..కానీ ఇక్కడి నీళ్ళు అక్కడికి ఇస్తామని చెప్పడానికి మీరు ఎవరు

మా నీళ్ళు మాకు ఇచ్చిన తరువాత మీ నీళ్ళు మీరు తీసుకోండి..

10 ఏళ్లలో తెలంగాణ కు అన్యాయం చేశారు..

భవిష్యత్ తరాలకు తెలిసేలా శాసన సభలో చర్చిద్దాం..

ప్రతిపక్ష నాయకులు లేఖ రాస్తే శాసన సభ ఏర్పాటు చేస్తామని ముఖ్యమంత్రి చెప్పారు..

# ప్రజాబలం

**06 జూలై 2025 ఆదివారం**


## నేడు మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి

భారత ప్రజలకు లభించిన 'అన్మోల్ రతన్' (అమూల్యరత్నం) అని కితాబు పొందిన ప్రజాసేవకుడు, బాబూ జగ్జీవన్ రామ్. పండిట్ నెహ్రూ నుంచి కార్యదక్షుడిగా మన్ననలను పొంది, అగ్రశ్రేణి నాయకుల్లో ఒకడుగా, భారత స్వాతంత్ర్య ఉద్యమంలోను, నవభారత నిర్మాణంలో ఉదాత్తమైన పాత్ర నిర్వహించిన జగ్జీవన్ రామ్, 1908, ఏప్రిల్ 5న బిహార్ రాష్ట్రంలోని షాబాద్ జిల్లా, చాంద్వా గ్రామంలో బసంతీదేవి, శోభిరామ్ దంపతులకు జన్మించారు. అప్పటి ఆచారాల ప్రకారం 8వ ఏటనే బాల్యవివాహం జరిగింది. ప్రాథమిక పాఠశాల విద్య ముగిసిన తర్వాత 1928లో ఆయన కాశీని వదలి కలకత్తాకు వెళ్లి అక్కడ 1931లో బిఎస్సీ డిగ్రీని పొందారు. చదువుకునే రోజుల్లో మదన్ మోహన మాలవ్యా, పండిత గోవింద వల్లభ పంత్‌లతో పరిచయం ఏర్పడింది. విద్యాభ్యాసం ముగిసిన తర్వాత బాబూ రాజేంద్ర ప్రసాద్‌తో కలిసి దళితుల సేవా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. 1933లో భార్యా వియోగం జరగడంతో, 1935లో సంపన్న కుటుంబానికి చెందిన 'ఇంద్రాణి'ని వివాహం చేసుకున్నారు. బిహార్ రాష్ట్ర హరిజన సేవా సంఘ కార్యదర్శిగా పనిచేసారు. బిహార్‌లో భూకంపం సంభవించినప్పుడు మహాత్మాగాంధీతో పాటు జగ్జీవన్ రామ్ సహాయ కార్యక్రమాల్లో పాల్గొన్నారు.. డాక్టర్ రాజేంద్రప్రసాద్, టక్కర్ బాబాల ఆశీర్వాదంతో రిజర్వ్‌డ్ నియోజకవర్గం నుంచి నాటి శాసనసభకు ఎన్నికయ్యారు. 1935 ఇండియా చట్టం కింద రాష్ట్రాల్లో మంత్రివర్గాలు ఏర్పడినప్పుడు బిహార్ రాష్ట్ర మంత్రివర్గంలో ఆయన మొదటిసారి పార్లమెంటరీ కార్యదర్శి అయ్యారు. 1937లో బిహార్ రాష్ట్ర కార్మికశాఖ మంత్రిగా పనిచేశారు. వ్యష్టి సత్యాగ్రహంలో పాల్గొని హజారిబాగ్ జైల్లో ఉన్నప్పుడు ఆయనకు జయప్రకాశ్ నారాయణ్‌తో పరిచయం ఏర్పడింది. డాక్టర్ రాజేంద్ర ప్రసాద్, జగ్జీవన్ రామ్, జయప్రకాశ్ నారాయణ్‌లు బిహార్ త్రిమూర్తులుగా పేరు తెచ్చుకున్నారు. 1946లో నెహ్రూ నాయకత్వంలో అవిభక్త భారత్‌లో ఏర్పడిన తాత్కాలిక ప్రభుత్వంలో కార్మికశాఖను నిర్వహించారు. 1947లో అంతర్జాతీయ కార్మిక సమావేశంలో పాల్గొని తిరిగివస్తుండగా, బస్రా సమీపంలో ఆయన ప్రయాణం చేస్తున్న విమానం ప్రమాదానికి గురైంది. తీవ్రంగా గాయపడిన ఆయన నెల రోజులపాటు బ్రిటీష్ సైనిక ఆసుపత్రిలో చికిత్స పొందారు. ఆ తర్వాత 1948లో హైదరాబాద్‌లో జరిగిన దళిత వర్గాల మహాసభకు ముదిగొండ లక్ష్మయ్య అధ్యక్షత వహించగా, జగ్జీవన్ రామ్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. 1952లో నెహ్రూ మంత్రివర్గంలో తపాలాశాఖను, 1956లో రైల్వేశాఖను నిర్వహించారు. తదనంతరం వ్యవసాయశాఖ మంత్రిగా దేశంలో హరి త విప్లవానికి కారణభూతుడై ఆహార ధాన్యాలను నిల్వ చేయడానికి వీలుగా "?భరత ఆహార సంస్థ" (ఎఫ్‌సిఐ), సెంట్రల్ వేర్ హౌజింగ్ కార్పొరేషన్‌లను ఏర్పాటు చేశారు. నెహ్రూ అనంతరం లాల్‌బహదూర్ శాస్త్రీ, ఇందిరాగాంధీ మంత్రివర్గంలో మళ్లీ కార్మిక, ఉపాధి కల్పనాశాఖలు లభించాయి. 1967లో వ్యవసాయశాఖకు మారారు. కిద్వాయ్ తర్వాత వ్యవసాయశాఖను సమర్థవంతంగా నిర్వహించారన్న పేరు సంపాదించుకున్నారు. కాంగ్రెస్ రెండుగా చీలినప్పుడు ఇందిరాగాంధీ పక్షాన ఉంటూ 1969లో బొంబాయిలో జరిగిన కాంగ్రెస్ సమావేశంలో జగ్జీవన్ రామ్ కాంగ్రెస్ అధ్యక్షులుగా ఎంపికయ్యారు. తర్వాతికాలంలో ఆయన రక్షణ మంత్రిగా కూడా బాధ్యతలు నిర్వర్తించారు. 1976లో దేశంలో విధించిన అత్యవసర పరిస్థితికి నిరసనగా కాంగ్రెస్ పార్టీకి, మంత్రిపదవికి రాజీనామా చేశారు. తర్వాత కాంగ్రెస్ ఫర్ డెమోక్రసీ అనే పార్టీని స్థాపించారు. బాబూ జగ్జీవన్ రామ్ ప్రజాభిమానం కలిగిన నాయకులు. 1977, మార్చి 6న గుంటూరులో జరిగిన బహిరంగ సభలో ఆయన ప్రసంగాన్ని వినడానికి గత 38 ఏళ్లలో ఎన్నడూ రానంతమంది జనం వచ్చారు. రామ్‌కు ఆంధ్రా యూనివర్సిటీ గౌరవ డాక్టరేట్ ఇచ్చి సత్కరించింది. అలుపెరుగని తన సుదీర్ఘ రాజకీయ ప్రస్థానికి ఇక సెలవంటూ, 1986, జులై 6న ఈ లోకాన్ని వీడారు.

## రైతు సంక్షేమం గురించి చర్చించేందుకు తెలంగాణలో ఎక్కడైనా చర్చకు సిద్ధమే..

### తేల్చుకుందాం రా.. సీఎం రేవంత్ రెడ్డికి కేటీఆర్ సవాల్



హైదరాబాద్ జూలై5 రైతు సంక్షేమం గురించి చర్చించేందుకు తెలంగాణలో ఎక్కడైనా చర్చకు సిద్ధమేనని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ (ఋఖీ) అన్నారు. 72 గంటల్లో రా.. తేల్చుకుందామని సీఎం రేవంత్ రెడ్డికి సవాల్ విసిరారు. ఈ నెల 8న ఉదయం 11 గంటలకు సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో చర్చకు సిద్ధమని చెప్పారు. చర్చకు మూడు రోజుల సమయం ఇస్తున్నామని, ప్రిపేర్ అయ్యి రావాలన్నారు. లేదంటే చర్చకు వచ్చి బేసిన్లు, బెండకాయలు అంటే ఇజ్జత్ పోతుందని ఎద్దేవా చేశారు. పార్టీ నేతలతో కలిసి తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడారు. 'తెలంగాణలో రైతు రాజ్యం తెచ్చింది కేసీఆర్. రైతు కేంద్రంగా ప్రభుత్వాన్ని నడిపింది బీఆర్ఎస్. నిజం తెలిసినా ఒప్పుకోలేని వ్యక్తి రేవంత్ రెడ్డి. సభ పెడితే బూతులు మాట్లాడుడే రేవంత్ రెడ్డి పనిగా పెట్టుకున్నాడు. రైతు సంక్షేమంపై రేవంత్ రెడ్డి ఎక్కడ చర్చ పెట్టినా మేం రెడీ. 72 గంటలు సమయం ఇస్తున్నా.. ప్రిపేర్ అయ్యి చర్చకు రండి. రేవంత్ రెడ్డికి బేసిన్ తెలవదు, బెండకాయ తెల్వదు. దేవాదుల గోదావరి బేసిన్‌లో ఉందా అని అడుగుతడు. నల్లమల పులి అంటాడు.. మళ్లీ నల్లమల తెలంగాణలోనే ఉందా అని అంటడు.నీళ్లు, నిధులు, నియామకాల నినాదంతో తెలంగాణ ఉద్యమాన్ని నడిపాం. రేవంత్ రెడ్డి వచ్చాక నీళ్లను ఆంధ్రాకు, నిధులను ఢిల్లీకి పంపుతున్నారు. తన అనుచరులకు నియామకాలు ఇచ్చారు. కేసీఆర్ ప్రభుత్వం చేసినట్లు రైతులకు ఎక్కడా, ఎవరూ చేయలేదు. 70 లక్ష మంది రైతుల ఖాతాల్లో నిధులు జమచేశాం. రైతులకు ఉచిత విద్యుత్ ఇచ్చిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుంది. రైతుకు పెట్టుబడి, ఉచిత విద్యుత్, వాగులు నిపిన ఘనత కూడా కేసీఆర్‌దే. రైతు చనిపోతే రూ.5 లక్షల బీమా ఇచ్చింది కేసీఆర్ ప్రభుత్వమే. దశాబ్దాల కాంగ్రెస్ పాలనలో చెరువులను ధ్వంసం చేశారు. మిషన్ కాకతీయ ద్వారా చెరువులకు జీవం పోశాం. రూ.30 వేల కోట్ల విలువైన మత్స్య సంపద సృష్టించాం. రాష్ట్రాన్ని కోటి ఎకరాల మాగాణిగా మార్చింది కేసీఆర్ కాదా?. 75 ఏండ్ల స్వాతంత్ర్యం తర్వాత వ్యవసాయ రంగానికి కేసీఆర్ చేసినంత ఎవరూ చేయలేదు. ఎరువుల పంపిణీ చేతకాని మీరు.. కేసీఆర్‌ను చర్చకు పిలుస్తారా?.యూరియా కోసం రైతులు అష్టకష్టాలు పడుతున్నారు. ఎరువులు, విత్తనాల కోసం లైన్లలో చెప్పులు పెట్టడమేనా ఇందిరమ్మ రాజ్యం అంటే. ఆసిఫాబాద్ జిల్లాలో రైతులు ఎరువల కోసం యుద్ధాలు చేస్తున్నారు. ఆధార్ కార్డు చూపిస్తే రైతుకు ఒక బస్తా యూరియా ఇవ్వాలని ఆదేశించారు. రైతుల ఆత్మహత్యలకు కేరాఫ్ అడ్రస్‌గా మార్చింది రేవంత్ రెడ్డి కాదా. వాగులు, వంకలు నింపిన ఘనత కేసీఆర్‌ది. బోనస్ ఇవ్వకుండా ఎగ్గొట్టిన ఘనత కేసీఆర్ ప్రభుత్వానిది. ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా కేసీఆర్ రైతు బీమా తీసుకొచ్చారు. ఆ రైతు బీమాను ఎగ్గొట్టింది రేవంత్ రెడ్డి కాదా?. కేసీఆర్ దేశంలోనే తెలంగాణను నంబర్ వన్ రాష్ట్రంగా మార్చారు. కిందికి నీళ్లను తీసుకెళ్తుంటే కాంగ్రెస్ పార్టీ నాయకులు హారతలు పట్టారు. గోదావరి, కృష్ణ నీటిని ఒడిసిపట్టి కోటి ఎకరాల మాగాణం చేసింది కేసీఆర్ కాదా?. ఇదంతా తెలంగాణ రైతాంగానికి తెలియదా. మీ గురువు చంద్రబాబు బనకచర్ల ద్వారా నీళ్ల దోపిడీకి పాల్పడుతున్నాడు. చంద్రబాబుకు వత్తాసు పలుకుతున్నదెవరో ప్రజలకు తెలియదా. నల్లగొండ జిల్లాను ఫ్లోరైడ్ నుంచి విముక్తి కల్పించింది కేసీఆర్ కాదా. రెండు దఫాలుగా కేసీఆర్ రైతు రుణమాఫీ చేశారు. కరోనా, నోట్ల రద్దును తట్టుకుని రూ.34 వేల కోట్ల రుణమాఫీ చేశారు. వరంగల్ రైతు డిక్లరేషన్‌లో ఒక్కదైనా అమలు చేశారా. ఒకేసారి రుణమాఫీ చేస్తామని చెప్పారు.. చేశారా?. రేవంత్ రెడ్డి ఎక్కడ చర్చకు రావాలో ప్లేస్, డేట్ చెప్పు.. నువ్వు పారిపోతే మేం టైమ్, ప్లేస్ చెబుతున్నాం.. చర్చకు రా. సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో 8 తారీఖునాడు చర్చకు సిద్ధం. ఉదయం 11 గంటలకు సమయం ఇస్తున్నాం. వస్తవా.. పారిపోతావో నువ్వే తేల్చుకో. నాలుగు పంటలకు రైతుభరోసా ఎగ్గొట్టి పండుగ చేసుకోమంటున్నవు. రైతు భరోసాకు రూ.15 వేలు ఇస్తున్నవా?. కౌలు రైతులకు లేఖలు రాసి ఇప్పుడెందుకు పైసలు ఇస్తలేవు?. రైతు బంధులో మొత్తం రూ.39 వేల కోట్లు ఎగ్గట్టారు. మొదటి విడుతలో రూ.15 వేలు అని చెప్పి రూ.10 వేలే వేశారు. ఎన్నికల వరకే రైతుభరోసా ఇస్తాడు. తర్వాత మొత్తం బంద్ పెడుతారు. ఒక్కో రైతుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం రూ.19 వేలు బాకీ ఉంది. రైతు రుణమాఫీ రూ.12 వేల కోట్లు మాత్రమే చేశారు. సన్న వడ్లకు రూ.500 బోనస్ ఇవ్వలేదు. 30 శాతం వడ్లు మాత్రమే కొనుగోలు చేశారు.కేసీఆర్ హయాంలో ప్రారంభమైన ఉద్యోగ ప్రక్రియకు అపాయింట్‌మెంట్ ఉద్యోగాలు ఇచ్చాడు. మందికి పుట్టిన బిడ్డను మా బిడ్డ అని చెప్పుకుంటున్నాడు. అశోక్ నగర్ చౌరస్తాలో రాహుల్, రేవంత్ రెడ్డి చర్చకు రావాలి. రూ.2500 కోసం కోటీ 40 లక్షల మంది మహిళలు ఎదురు చూస్తున్నారు. స్కూటీల కోసం విద్యార్థినిలు ఎదురు చూస్తున్నరు. రేవంత్ రెడ్డి తెలంగాణను పే సీఎం.. పే ఢిల్లీ ఏటీఎంగా మార్చిండు' అని కేటీఆర్ అన్నారు.

## 20 ఏళ్ల తర్వాత ధాక్రే బ్రదర్స్



ముంబై, జూలై 5 మహారాష్ట్ర రాజకీయాల్లో సరికొత్త సమీకరణాలు నెలకొంటున్నాయి. దాదాపు రెండు దశాబ్దాల తర్వాత అన్నదమ్ములు ఇద్దరూ ఒకే వేదికపై కనిపించారు. అంతేకాకుండా ఒకొరిని ఒకరు హగ్ చేసుకోవడం అక్కడ ఉన్నవారిని ఆకట్టుకుంది. ఇంతకీ ఆ అన్నదమ్ములు ఎవరు అనుకుంటున్నారా..? ఉద్ధవ్ థాక్రే, రాజ్ థాక్రే. 2005లో చివరిసారిగా ఒకే వేదికపై కలిసి కనిపించిన ఈ ఇద్దరూ.. మళ్లీ 20 ఏళ్ల తర్వాత కనిపించారు. ప్రభుత్వం తీసుకున్న ఓ నిర్ణయం వల్ల ఈ ఇద్దరు అన్నదమ్ములు కలిశారు. దీంతో బాల్ థాక్రే అభిమానులు సంతోషంగా వ్యక్తం చేస్తున్నారు. ఇటీవలే మహారాష్ట్ర ప్రభుత్వం స్కూళ్లలో హిందీ భాషను తప్పనిసరి చేస్తూ నిర్ణయం తీసుకుంది. 1 నుంచి 5వ తరగతి వరకు హిందీని బోధించాలని ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ ఉద్దవ్, రాజ్ సంయుక్తంగా ఆందోళనలకు పిలుపునిచ్చారు. ముంబై పట్టణంలోని వర్లీలో కలిసి ర్యాలీలో పాల్గొన్నారు.రాజ్ థాక్రే వేదిక మీదకు రాగానే ఉద్ధవ్ వెళ్లి ఆయన్ని హగ్ చేసుకున్నాడు. ఆ తర్వాత ఇద్దరూ కలిసి వెళ్లి పక్కపక్క సీట్లలో కూర్చున్నారు. ఇది చూసిన అక్కడున్నవారంత చప్పట్లతో సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వంపై రాజ్ థాక్రే తీవ్ర విమర్శలు చేశారు. బాల్ థాక్రే చేయలేనిది.. సీఎం దేవేంద్ర ఫడ్నవీస్ చేశారంటూ సెటైర్లు వేశారు. "20ఏళ్ల తర్వాత మేం కలిశాం. బాల్ థాక్రే మమ్మల్ని కలపలేకపోయారు. కానీ దేవేంద్ర ఫడ్నవీస్ తాను తీసుకున్న నిర్ణయంతో మమ్మల్ని కలిపారు" అని వ్యాఖ్యానించారు. తాము హిందీకి వ్యతిరేకం కాదని.. కానీ భాష కోసం ప్రజలను బలవంతం పెట్టకూడదని చెప్పారు. గతంలో మరాఠా పాలకులు ఎన్నో ప్రాంతాలు పాలించారు. కానీ మరాఠాను ఆయా ప్రాంతాలపై మీద రుద్దలేదని గుర్తు చేశారు. మరాఠీ భాష, మరాఠ ప్రజల సమస్యలపై పోరాడడంలో వెనకాడబోమని స్పష్టం చేశారు.కాగా 2005లో మాల్వాన్ అసెంబ్లీ ఉప ఎన్నికల ప్రచారంలో ఈ అన్నదమ్ములు ఇద్దరు కలిసి పాల్గొన్నారు. ఆ తర్వాత కొన్నిరోజులకే రాజ్ థాక్రే పార్టీని వీడారు. నేను కోరుకుంది గౌరవం.. కానీ నాకు దక్కింది అవమానమంటూ రాజ్ థాక్రే శివసేనకు రాజీనామా చేశారు. 2003లో ఉద్దవ్ థాక్రేను పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నియమించడం కూడా రాజ్ థాక్రేకు నచ్చలేదు. ఎట్టకేలకు ఈ అన్నదమ్మలిద్దరు మళ్లీ కలవడంతో మహారాష్ట్ర రాజకీయాల్లో కీలక పరిణామాలు చోటుచేసుకునే అవకాశం ఉంది

### జై గుజరాత్ అంటున్న షిండే

ఓబొ కార్యకర్తలు దుకాణదారుడిపై దాడి చేసిన వివాదం కొనసాగుతున్న తరుణంలో మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే శుక్రవారం తన ప్రసంగాన్ని "జై గుజరాత్" నినాదంతో ముగించారు. పూణేలో జరిగిన ఒక కార్యక్రమంలో మాట్లాడుతూ.. హోంమంత్రి అమిత్ షాను ప్రశంసిస్తూ, తన ప్రసంగాన్ని "జై హింద్, జై మహారాష్ట్ర, జై గుజరాత్" ఈ నినాదంతో ముగించారు.షిండే చేసిన జై గుజరాత్ నినాదంపై ప్రతిపక్ష సభ్యులు విమర్శలు గుప్పిస్తున్నారు. అమిత్ షా, ప్రధాని నరేంద్ర మోదీ గుజరాత్‌కు చెందినవారు కాబట్టి షిండే ఈ నినాదం పలికారని, ఆయనకు "అధికార దాహం" ఉందనంటూ ఎన్‌సిపి (ఎస్పీ) నాయకుడు క్లైడ్ క్రాస్టో ఆరోపించారు.అయితే మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ షిండేను సమర్థిస్తూ.. "షిండే 'జై గుజరాత్' అని అన్నంత మాత్రాన, షిండే మహారాష్ట్ర కంటే గుజరాత్‌ను ఎక్కువగా ప్రేమిస్తున్నాడని అర్థం కాదు. అలాంటి సంకుచిత ఆలోచన మరాఠీ ప్రజలకు ఉండదు అంటూ అని ఫడ్నవీస్ షిండేను వెనకేసుకొచ్చారు.ముంబైలో మరాఠీ మాట్లాడటానికి నిరాకరించారనే ఆరోపణలతో రాజ్ థాకరేకు చెందిన మహారాష్ట్ర నవనిర్మాణ సేన (ఎంఎన్ఎస్) కార్యకర్తలు దుకాణదారులను కొట్టిన వీడియోలు వైరల్ అయిన తర్వాత ఈ నినాదాల వివాదం మొదలైంది. బిజెపి నేతృత్వంలోని ప్రభుత్వం రాష్ట్ర పాఠశాలల్లో 1వ తరగతి నుండి హిందీని మూడవ భాషగా ప్రవేశపెట్టాలని ప్రయత్నించిన తర్వాత, రాబోయే పౌర ఎన్నికలకు, మరాఠీ భాష, మరాఠీ గౌరవంపై వివాదం తలెత్తింది

## ఢిల్లీ పాలకులు దిగివచ్చేలా రైల్ రోకో

### బీసీ రిజర్వేషన్ల ఉద్యమంలో పౌర సమాజం కలిసి రావాలి,తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

### రైల్ రోకోకు భీం ఆర్మీ మద్దతు,ఎమ్మెల్సీ కవితను కలిసి సంఘీభావం ప్రకటించిన నాయకులు

హైదరాబాద్ : ఢిల్లీ పాలకులు దిగివచ్చేలా రైల్ రోకో నిర్వహిస్తామని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తేల్చిచెప్పారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కోసం చేపట్టిన ఈ ఉద్యమంలో పౌర సమాజం కలిసి రావాలని విజ్ఞప్తి చేశారు. తెలంగాణ జాగృతి, యూపీఎఫ్ ఆధ్వర్యంలో ఈనెల 17న తలపెట్టిన రైల్ రోకోకు భీం ఆర్మీ నాయకులు సంఘీభావం ప్రకటించారు. భీం ఆర్మీ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సయ్యద్ అలీ ఆయాజ్ ఆధ్వర్యంలో నాయకులు బంజారాహిల్స్ లోని నివాసంలో ఎమ్మెల్సీ కవితతో సమావేశమయ్యారు. రైల్ రోకోకు భీం ఆర్మీ చీఫ్, ఎంపీ చంద్రశేఖర్ ఆజాద్ మద్దతు ప్రకటించారని తెలిపారు. రైల్ రోకోలో తమ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొంటారని పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ, స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రాజకీయ రిజర్వేషన్లు సాధించడంతో పాటు విద్య, ఉద్యోగాల్లోనూ 42 శాతం రిజర్వేషన్లు సాధించుకోవాలంటే కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెట్టడం ఒక్కటే మార్గమన్నారు. రిజర్వేషన్ల పెంపు బిల్లులను రాష్ట్ర శాసనసభ, శాసన మండలి ఆమోదించి కేంద్ర ప్రభుత్వ ఆమోదం కోసం పెంపినా నెలల తరబడి పెండింగ్ లో పెట్టారని తెలిపారు. బీసీ రిజర్వేషన్లు ఇవ్వకుండానే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించే ప్రయత్నాల్లో రాష్ట్ర ప్రభుత్వం ఉందన్నారు. రిజర్వేషన్లు కల్పించకుంటే కాంగ్రెస్ పార్టీకి తగిన రీతిలో బుద్ధి చెప్తామన్నారు. కార్యక్రమంలో భీం ఆర్మీ రాష్ట్ర కార్యదర్శి సత్యనారాయణ, హన్మంతరావు, సురేశ్ కుమార్, యూపీఎఫ్ కో ఆర్డినేటర్ ఆలకుంట హరి తదితరులు పాల్గొన్నారు.

### రేషన్ కార్డుల రద్దు చేసేందుకు కాంగ్రెస్ సర్కారు కుట్ర

రాష్ట్రంలో రేషన్ కార్డులను రద్దు చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రలు చేస్తోందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత 'ఎక్స్' వేదికగా ఆందోళన వ్యక్తం చేశారు. వర్షాకాలం నేపథ్యంలో ప్రభుత్వం జూన్ లో ఒకేసారి మూడు నెలల రేషన్ పంపిణీ చేసిందన్నారు. జూన్ లో పంపిణీ చేసిన రేషన్ ను అనివార్య కారణాలతో 7.24 లక్షల కుటుంబాలు తీసుకోలేదని తెలిపారు. రేషన్ తీసుకోకపోవడాన్ని సాకుగా చూపుతూ ఏడు లక్షలకు పైగా కుటుంబాల రేషన్ కార్డులను తొలగించే ప్రయత్నాల్లో ప్రభుత్వం ఉందన్నారు. రాష్ట్రంలో అర్హులైన వారందరికీ కార్డులు ఇస్తామని, అవసరమైతే 30 లక్షల నుంచి 40 లక్షల కార్డులు ఇస్తామని ప్రకటనలు చేయడం తప్ప కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటి వరకు కొత్తగా ఒక్క కార్డు కూడా ఇవ్వలేదన్నారు. రేషన్ తీసుకోలేదనే కారణంతో రేషన్ కార్డులను తొలగించే ప్రయత్నాలు మానుకోవాలన్నారు. వారికి మరోసారి రేషన్ బియ్యం పంపిణీకి చర్యలు తీసుకోవాలన్నారు. రేషన్ కార్డులు తొలగించే ప్రయత్నాలు చేస్తే ప్రజా ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు.

# అడ్డగోలుతనంతో దౌర్జన్యాలు చేస్తే కచ్చితంగా కాలం గట్టిగా సమాధానం చెప్తుంది - మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి

- జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి
- 11వ రోజుకు చేరిన జర్నలిస్టుల రిలే నిరాహార దీక్షలు
- అర్ధనగ్న ప్రదర్శన చేసిన జర్నలిస్టులు
- దీక్షలకు మద్దతు ప్రకటించిన బీఆర్ఎస్ బిజెపి సిపిఎం ఎమ్మార్పీఎస్ తదితర ప్రజాసంఘాలు





**కొల్లాపూర్ ప్రజాబలం ప్రతినిధి జులై 5**కొల్లాపూర్ పట్టణంలో ఆర్డీవో కార్యాలయం ఎదుట నియోజకవర్గంలోని జర్నలిస్టులకు ఇంటి స్థలాలు ఇవ్వాలని కోరుతూ చేపట్టిన రిలే నిరాహార దీక్షలకు శనివారం మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి దీక్ష శిబిరాన్ని సందర్శించి సంపూర్ణ మద్దతు ప్రకటించారు దీక్ష శిబిరంలో కూర్చున్న టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు తాటికొండ కృష్ణ జిల్లా అధ్యక్షులు రామచందర్ నియోజకవర్గ కన్వీనర్ జలకం మద్దిలేటి జిల్లా నాయకులు మల్లికార్జున సాగర్ సీనియర్ జర్నలిస్టులు కురుమయ్య సిపి నాయుడు రమణ గోవిందు మల్లయ్య సందు శ్రీనివాసులు కళ్లెపు భాను ప్రకాష్ స్వాములు శివ రాములు తరుణ్ సురేందర్ జర్నలిస్టులకు పూలదండలు వేసి సంఘీభావం ప్రకటించారు అనంతరం సీనియర్ జర్నలిస్ట్ కుర్మయ్య అధ్యక్షతన జరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించి మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ జర్నలిస్టులు రోడ్డుపైకి వచ్చారంటే చాలా బాధాకరమన్నారు. ఎప్పుడు ఊహించలే ఎవరు కూడా అనుకోలే పాత్రికేయులు వచ్చి రోడ్డుమీద ఇళ్లస్థలాల కోసం ధర్నా చేస్తారని నిరాహార దీక్ష కు కూర్చుంటారన్నారు. జర్నలిస్టులను ప్రభుత్వం పట్టించుకోకపోవడం అనేది చాలా బాధాకరమన్నారు. గతంలో కొల్లాపూర్ లో రెవెన్యూ డివిజన్ కావాలని ప్రజలు స్వచ్ఛందంగా షాపులు మూసుకుంటే ఆరోజు అధికారంలో ఉన్నటువంటి వ్యక్తులు షాపులను బలవంతంగా తెరిపించే ప్రయత్నం చేసి షాపు యజమానులను బెదిరించిన సంస్కృతి కలిగిన వారు. ఈ రోజు పాలకులుగా ఉన్నారనే విషయాన్ని గుర్తు చేశారు. జర్నలిస్టుల యొక్క స్థితిగతుల గురించి ఒక్కసారి ఆలోచన చేస్తే వారికి సమాజం పట్ల సమాజంలో జరుగుతున్నటువంటి అన్యాయాల పట్ల వెలికి తీసి ఈ ప్రాంతంలో ఉన్నటువంటి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకొని వస్తున్నారు. తాను గెలిచిన తర్వాత కొల్లాపూర్ చుట్టుపక్కల స్థలాలను ఐడెంటిఫై చేసి భవిష్యత్తులో ఎవరికైనా ఇబ్బంది ఉండకూడదని ఉద్దేశంతోనే 30 మంది జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని ఉద్దేశంతోనే ప్రభుత్వపరంగా కలెక్టర్ తో ప్రొసీడింగ్ తీసుకురావడం జరిగింది అని చెప్పి దాన్ని ఆ రోజు గుట్టలు ఉన్న భూమిని లెవెల్ చేయించే ప్రయత్నం చేయడం జరిగిందన్నారు.

ఆల్మోస్ట్ అంతా రెడీ అయిపోయింది రెడీ అయిపోయి మీకు ఇళ్ల స్థలాల పట్టాలు ఇప్పించే సమయానికి ఎన్నికల కోడ్ రావడం కొన్ని చిన్న చిన్న టెక్నికల్ కారణాలవల్ల ఆలస్యమైందన్నారు. జిల్లా కలెక్టర్ నుంచి జర్నలిస్టులకు ప్రొసీడింగ్స్ కూడా ఇప్పించడం జరిగిందనే విషయాన్ని కూడా ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఇప్పుడు 11 రోజులు అయింది నేను కూడా మొదట అనుకున్న దీక్ష శిబిరానికి వెళ్తామని అనుకున్నాను కానీ తాను దీక్ష శిబిరానికి వస్తే ఏమైనా జర్నలిస్టులకు అన్యాయం జరుగుతుందేమో అన్న భావనతో రాలేదన్నారు. ఈరోజు ఉన్నటువంటి కొంతమంది విలేకరుల వాళ్ళ స్థితిగతుల్లో ఇబ్బంది ఉన్న చాలామంది ఉత్సాహంగా మన సమాజంలో జరుగుతున్న అన్యాయాలను ప్రజల దృష్టికి తీసుకురావాలన్న ఉద్దేశంతో ప్రయత్నిస్తుంటే ప్రస్తుత పాలకులు బెదిరిస్తున్నారన్నారు. ఉన్న కొద్ది సమయాన్ని ఉపయోగించుకొని ఈ ప్రాంత అభివృద్ధిపై దృష్టి పెట్టి ప్రభుత్వం నుంచి ప్రతిపాదన చేసి నేషనల్ హైవే తీసుకొని రావడం జరిగింది అన్నారు.

ఇప్పుడు అధికారంలో ఉన్నవారు కనీసం బ్రిడ్జి స్టార్ట్ చెయ్య లేక పోతున్నారన్నారు . అభివృద్ధి చేయకుండా అక్రమ కేసులు పెట్టి బెదిరిస్తే ఎవరు భయపడరనే విషయాన్ని కూడా ఈ సందర్భంగా గుర్తు చేశారు.

కేసులు పెట్టి ప్రజలను కార్యకర్తలను ఇబ్బందికి గురి చేస్తే ఖచ్చితంగా తిరుగుబాటు చేసి మీకు ప్రజలు బుద్ధి చెప్తారని హెచ్చరించారు. సమాజంలో జరుగుతున్నటువంటి అన్యాలను మీరు భయపడకుండా ఇంకా గట్టిగా వార్తలు రావాలన్నారు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఔట్సోర్సింగ్ కింద ఉన్న శ్రీశైలం నిర్వాసితులను రెగ్యులర్ చేయించినట్లు తెలిపారు.

ఇక్కడ అహంకారానికి పరాకాష్ట చేరిందని అహంకారంతో అడ్డగోలుతనంతో దౌర్జన్యాలు చేస్తే కచ్చితంగా కాలం గట్టిగా సమాధానం చెపుతుందని ఆయన పేర్కొన్నారు.

ఇక్కడ దీక్షలు చేస్తున్న జర్నలిస్టులు ఎవరు కూడా భూస్వాములు కాదు ఎవరు కూడా ధనికులు కారు 90% మంది మధ్యతరగతి వ్యక్తులే వాళ్లకి మనమందరం కూడా ఖచ్చితంగా వారి న్యాయమైన డిమాండ్ పరిష్కారం కోసం అండగా ఉండాలన్నారు.

అనంతరం దీక్షా శిబిరం నుంచి బాబు జగ్జీవన్ రావు విగ్రహం వరకు జర్నలిస్టులు నినాదాలు చేస్తూ అర్ధనగ్న ప్రదర్శన చేశారు.

మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డి మాజీ ఎంపీపీ సోమేశ్వరమ్మ జడ్పిటిసి జంబులయ్య మండల అధ్యక్షులు రామచందర్ యాదవ్ పెంట్లవెల్లి బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పోతుల వెంకటేశ్వర్లు బీఆర్ఎస్ టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ కట్ట శ్రీనివాసులు చిన్నంబావి బీఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు ఈదన్న యాదవ్ మాజీ మండల అధ్యక్షులు సాయి కృష్ణ గౌడ్ లు మాట్లాడారు. అలాగే దీక్ష శిబిరానికి బిజెపి మండల అధ్యక్షులు కేతూరి నారాయణ, బజరంగదళ్ నాగర్ కర్నూల్ జిల్లా సంయోజిక్ పురేందర్, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు అగ్ర స్వామి మండల ఇన్చార్జి రాములు సిపిఎం మండల కార్యదర్శి శివవర్మ కెవిపిఎస్ నాయకులు రాము ఏబీవీపీ నాయకులు భరత్ యాదవ్ తదితరులు సంపూర్ణ మద్దతు ప్రకటించారు.

## ఈవీఎం గోదామును పరిశీలించిన జిల్లా ఎన్నికల అధికారి జి హెచ్ ఎం సి కమిషనర్ ఆర్ వి కర్ణన్.



**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధిజూలై5:**హైదరాబాద్ జిల్లా ఎన్నికల, జి హెచ్ ఎం సి కమీషనర్ శనివారం ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం, చూడి బజార్ లో ఉన్న ప్రధాన ఈవీఎం గోదామును పరిశీలించారు. ఈ సందర్భంగా, హైదరాబాద్ జిల్లా ఎన్నికల అధికారి భద్రతా నమోదు పుస్తకం, సీసీ కెమెరాల పని తీరు, నియంత్రణ పద్ధతులను పరిశీలించారు. భద్రతాప్రమాణాలను కట్టుదిట్టంగా అమలు చేయాలని ఆదేశించారు..కమిషనర్ వెంట ఏ సి ఎలక్షన్ మంగతాయారు, తదితరులు పాల్గొన్నారు.





**రాజేంద్రనగర్ ప్రజాబలం ప్రతినిధి** రాజేంద్రనగర్ నియోజకవర్గం నార్సింగి లో బాబాయ్ హెూటల్ ను ప్రారంభించిన తెలంగాణ ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి , ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్. పాల్గొన్న గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ మల్లేష్ యాదవ్, వెంకటేష్ యాదవ్, రామేశ్వర్ రెడ్డి, కొలను ప్రభాకర్ రెడ్డి తదితరులు

## బాలలపై జరుగుతున్న లైంగిక దాడులకు ఎలాంటి జాలి చూపకూడదు : ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి



**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి**సోషల్ మీడియాలో ద్వారా బాలలపై జరుగుతున్న లైంగిక దాడుల విషయంలో ఎలాంటి జాలి చూపకుండా దోషుల పట్ల కఠినంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు. అందుకు అవసరమైన చర్యలు తీసుకోవడానికి తెలంగాణ ప్రభుత్వం సిద్ధంగా ఉందని చెప్పారు.

డాక్టర్ మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి కేంద్రంలో "నిస్సహాయకులకు అండగా - లైంగిక దాడికి గురైన పిల్లల రక్షణ మరియు హక్కులు" అన్న అంశంపై రాష్ట్ర స్థాయి సదస్సులో సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ , తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సుజయ్ పాల్ తో కలిసి ముఖ్యమంత్రి పాల్గొన్నారు.

ఈ సదస్సులో ముఖ్యమంత్రి మాట్లాడుతూ... "పిల్లలపై జరుగుతున్న హేయమైన నేరాలను నియంత్రించడమే కాకుండా బాధితులకు చట్టపరంగా, నైతిక పరంగా మాత్రమే కాకుండా అన్ని రకాలుగా రక్షణ కల్పించాల్సిన అవసరం ఉంది.

బాలికలు, మహిళలకు రక్షణ కల్పించడంలో తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తుంది. వారి రక్షణ కోసం తెలంగాణలో భరోసా ప్రాజెక్టును చేపట్టాం. భరోసా ప్రాజెక్టు కింద ప్రస్తుతం 29 కేంద్రాలు పనిచేస్తున్నాయి.

ఈ కేంద్రాల ద్వారా బాధితులకు పోలీసు సహకారమే కాకుండా న్యాయపరమైన, వైద్యపరమైన సహాయం అందించడంతో పాటు సానుకూల వాతావరణంలో వారికి అవసరమైన కౌన్సెలింగ్ వంటి సేవలను అందిస్తున్నాయి.




హైదరాబాద్ కేంద్రంగా పనిచేస్తున్న భరోసా కేంద్రం ద్వారా చైల్డ్ ఫ్రెండ్లీ కోర్టులను ప్రారంభించిన మొదటి రాష్ట్రంగా తెలంగాణ ఉంది. ఈ కోర్టుల ద్వారా కేసులను సత్వరం పరిష్కరించడమే కాకుండా పిల్లలకు సంపూర్ణ రక్షణ, వారిలో విశ్వాసం కల్పించడం, భవిష్యత్తులో వారి అభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకోవాలన్న లక్ష్యంతో వీటిని ప్రారంభించాం.

పోక్సో చట్టం , జువెనైల్ చట్టాల ఆచరణలో ఎదురవుతున్న సమస్యలను అధిగమించాలి. ఆ చట్టాలు బాధితులకు ఎలాంటి వేదన కలిగించకుండా, వారి భవిష్యత్తుకు రక్షణగా సంపూర్ణ సహాయకారిగా ఉండాలి. న్యాయం కేవలం కోర్టుల్లోనే లభించాలనే కాకుండా, ఈ ప్రక్రియలో ప్రతి దశలోనూ వారికి అవసరమైన అండదండలు లభించాలి. పోలీస్ స్టేషన్, బాలల సంక్షేమ కేంద్రాలతో పాటు అన్ని దశల్లోనూ బాధితులకు న్యాయం దక్కాలి, రక్షణ కల్పించాలి.

న్యాయం దక్కడం అంటే కేవలం దోషులకు శిక్షలు విధించడం వరకే సరిపోదు. బాధితుల భవిష్యత్తుకు భరోసా కల్పించాలి. వారికి అవసరమైన రక్షణ, సమాజంలో తగిన గౌరవం కల్పించేలా చర్యలు ఉండాలి. వారి బాల్యాన్ని తిరిగి పొందేలా చర్యలు ఉండాలి.

అత్యంత హేయమైన ఇలాంటి నేరాలను నియంత్రించడంలో న్యాయమూర్తులు, పోలీసు అధికారులు, బాలల సంక్షేమ కమిటీలు, పౌర సమాజంలోని ఇతర భాగస్వామ్య సభ్యులందరం కలిసికట్టుగా ముందుకు సాగుదాం.

జరిగిన అన్యాయంపై తమ గొంతు వినిపించలేని వారికి అండగా నిలవాలన్న ఇతివృత్తంతో ఈ సదస్సును నిర్వహించడం ఎంతో అవసరం. అందుకు న్యాయ వ్యవస్థ సభ్యులు, పోలీసు అధికారులు, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులు, పౌర సమాజానికి అభినందనలు..." అని అన్నారు.

ఈ ప్రారంభ సదస్సులో యునిసెఫ్ ప్రతినిధి సింథియా మెకాఫ్రే , డీజీపీ జితేందర్ , తెలంగాణ రాష్ట్ర లీగల్ సర్వీసెస్ అథారిటీ అధికారులు, పోలీసు అధికారులు, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులతో పాటు పౌర సమాజంలోని భాగస్వామ్య పక్షాల ప్రతినిధులు హాజరయ్యారు.

# అమ్మో...వాళ్లిద్దరూ సామాన్యులు కాదే

# రాయచోటి ఉగ్రవాదుల లింక్...

కడప, జూలై 3, ఆంధ్రప్రదేశ్‌లోని రాయచోటిలో ఇద్దరు ఉగ్రవాదుల అరెస్టుతో తెలుగు రాష్ట్రాలు ఉలిక్కిపడ్డాయి. అబూబకర్ సిద్ధిఖీ, మహమ్మద్ అలీ అనే ఈ ఉగ్రవాదులు చాలాకాలంగా స్థానికుల్లో కలిసిపోయి. ఉగ్ర కార్యకలాపాలకు పాల్పడుతున్నారు. వీరి నుంచి పేలుడు పదార్థాలు, పలు కీలక పత్రాలు స్వాధీనం చేసుకున్నారు. ఈ టెర్రరిస్టులు పలు కీలక కేసులో వాంటెడ్‌గా ఉన్నారు. ఈ ఘటనపై పోలీసులు లోతుగా దర్యాప్తు చేస్తున్నారు. అయితే 30ఏళ్లుగా ఈ ఉగ్రవాదులు పోలీసుల కళ్లుగప్పి ఎలా తిరిగుతున్నారు? అనే ప్రశ్న ఉత్పన్నమవుతోంది. దిల్‌సుఖ్ నగర్ బాంబు పేలుళ్లు, లుంబినీ పార్కు, గోకుల్ చాట్ బాంబు పేలుడు ఘటనలు గుర్తొస్తే.. ఇప్పటికీ వణుకు పుడుతుంది. ఆ తర్వాత దక్షిణాదిలో ఉగ్రదాడుల ఘటనలు చాలా వరకు తగ్గిపోయాయని భావిస్తుండగా.. తెలుగు రాష్ట్రాలను ఉలిక్కిపాటుకు గురిచేసే వార్త ఒకటి వెలుగులోకి వచ్చింది. ఏపీలోని రాయచోటిలో ఇద్దరు ఉగ్రవాదులను అరెస్టు చేయడం అలజడి రేపింది. వీళ్లు చాలా ఏళ్లుగా స్థానికులుల్లో కలిసిపోయి చాప కింద నీరు లాగా ఉగ్ర కార్యకలాపాలకు పాల్పడుతున్నట్లు తెలియడం ఆందోళనకు గురిచేస్తోంది. పని మీద బయటకి వెళ్తున్నట్లు చెప్పి, దేశంలో ఎక్కడెక్కడో ఉగ్రవాద దాడులకు ప్రయత్నిస్తున్నారు. గుట్టుచప్పుడు కాకుండా బాంబులను తయారు చేస్తున్నారు. జమ్మూ కాశ్మీర్‌లోని హహల్గామ్‌లో ఉగ్రవాదులు జరిపిన మారణహోమం తర్వాత.. ఇంటెలిజెన్స్ వర్గాలు, యాంటీ టెర్రరిస్ట్ స్క్వాడ్ అప్రమత్తమై జరుపుతున్న తనిఖీల్లో భాగంగా రాయచోటిలో ఉగ్రవాదుల కదలికల గురించి వెలుగులోకి వచ్చింది. పహల్గామ్‌లో టెర్రరిస్టులు జరిపిన కాల్పుల్లో 26 మంది పర్యాటకులు మృతి చెందారు. పేర్లు అడిగి, మతం నిర్ధరించుకుని మరీ భార్యా, పిల్లల కళ్ల ముందే భర్తలను చంపేశారు. పెళ్లి ముచ్చట ఇంకా తీరకముందే.. భర్తను కోల్పోయి మృతదేహం వద్ద నవవధువు రోధించిన దృశ్యాలు ఇంకా కళ్ల ముందే కదలాడుతూనే ఉన్నాయి. ఉగ్రవాదులపై భారత ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటోంది. ఆపరేషన్ సిందూర్‌తో పాకిస్తాన్, పీఓకేలోని ఉగ్ర స్థావరాలపై మెరుపు దాడులు చేసింది. అంతేకాకుండా దేశంలో అంతర్గతంగా ఉగ్రకార్యకలాపాలపై కూడా కేంద్ర ప్రభుత్వం దృష్టి సారించింది. ఈ క్రమంలో ఉగ్ర లింకులు ఒక్కొక్కటిగా బయటపడుతున్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో ఇద్దరు టెర్రరిస్టులను అరెస్టు చేయడంతో దక్షిణ భారతం అంతా ఒక్కసారిగా ఉలిక్కిపాటుకు గురైంది. ఏకంగా ఆంధ్రప్రదేశ్ మంత్రి సొంత నియోజకవర్గంలో.. అన్నమయ్య జిల్లా రాయచోటి సమీపంలోని కొత్తపల్లిలో అబూబకర్ సిద్ధిఖీ (అలియాస్ అమానుల్లా), మహమ్మద్ అలీ (అలియాస్ మన్సూర్) అనే ఇద్దరు ఉగ్రవాదులను తమిళనాడు యాంటీ టెర్రరిస్ట్ స్క్వాడ్ అరెస్ట్ చేయడం సంచలనంగా మారింది. దక్షిణ భారతదేశంలో దశాబ్దాలుగా హై-ప్రొఫైల్ ఉగ్రవాద ఘటనల్లో నిందితులుగా ఉన్న వీరిద్దరిపై.. పెద్ద సంఖ్యలో కేసులు నమోదయ్యాయి. అయితే, మొత్తం కేసుల సంఖ్యపై స్పష్టమైన సమాచారం లేదు.

అబుబకర్ సిద్ధిక్, మహమ్మద్ అలీపై నమోదైన ప్రధాన కేసులు:

1995 నాగూర్ పోలీస్ స్టేషన్ హత్య, పేలుడు పదార్థాల కేసు: 1990ల మధ్యలో జరిగిన ఈ ఘటనలో అబుబకర్ సిద్ధిక్ ప్రమేయం ఉన్నట్లు తేలింది.

1995 చింతద్రిపేట బాంబు పేలుడు: చెన్నైలోని హిందూ మున్నాని కార్యాలయం వద్ద జరిగిన ఈ బాంబు దాడి కేసులో ఇతడు నిందితుడు.

1995 నాగూర్ పార్సెల్ బాంబు పేలుడు: టి. ముత్తుకృష్ణన్ హత్యకు దారితీసిన పార్సెల్ బాంబు కేసులో కూడా అబుబకర్ నిందితుడిగా ఉన్నాడు.

1999 కో-ఆర్డినేటెడ్ బాంబు పేలుళ్లు: కేరళలోని కొన్ని ప్రాంతాలు సహా తమిళనాడులోని చెన్నై, తిరుచ్చి, కోయంబత్తూర్ లాంటి ఏడు వేర్వేరు ప్రాంతాలలో జరిగిన ఈ వరుస బాంబు పేలుళ్ల కేసులలో అబుబకర్ సిద్ధిక్ కీలక నిందితుడు. అదే సమయంలో చెన్నై పోలీస్ కమిషనర్ కార్యాలయం (ఎగ్మూర్) వద్ద జరిగిన పేలుడు పేలుడులో అబుబకర్ సిద్ధిక్‌తో పాటు మహమ్మద్ అలీ నిందితుడిగా ఉన్నాడు.

2011 మధురై పైప్-బాంబు అమర్చే ప్రయత్నం: బీజేపీ సీనియర్ నాయకుడు ఎల్.కె. అద్వానీ రథయాత్రను లక్ష్యంగా చేసుకుని మధురైలో పైప్-బాంబు అమర్చే ప్రయత్నం కేసులో అబుబకర్ ప్రమేయం ఉంది.

2012 వేలూరులో డాక్టర్ అరవింద్ రెడ్డి హత్య కేసులో కూడా అబుబకర్ నిందితుడు.

2013 బెంగళూరు బీజేపీ కార్యాలయం బాంబు పేలుడు: ఈ కేసు చార్జిషీట్‌లో అబుబకర్ సిద్ధిక్ 19వ నిందితుడిగా పేర్కొన్నారు. ఈ బాంబు దాడి కేసులో మన్సూర్ కూడా నిందితుడిగా ఉన్నాడు.

దక్షిణాదిలో అతిపెద్ద ఉగ్రవాద సంస్థ

కర్నూలు రేంజ్ డీఐజీ కోయ ప్రవీణ్ వెల్లడించిన కీలక సమాచారం ప్రకారం, స్థానిక పోలీసుల సహాయంతో తమిళనాడు యాంటీ టెర్రరిస్ట్ స్క్వాడ్ పోలీసులు అదుపులోకి తీసుకున్న ఈ ఇద్దరు వ్యక్తులు 'అలూమా' అనే ఉగ్రవాద సంస్థకు చెందినవారు. 'అలూమా' అనేది దక్షిణ భారతదేశంలో అతిపెద్ద ఉగ్రవాద సంస్థ అని ప్రవీణ్ పేర్కొన్నారు. నిందితులు.. దేశంలోని మూడు ప్రధాన నగరాల్లో పేలుళ్లకు కుట్ర పన్నినట్లు పోలీసులు గుర్తించారు. అబూబకర్ సిద్ధిఖీ, మహమ్మద్ అలీల ఇళ్లలో సోదాలు చేసిన పోలీసులు ఉగ్రవాదానికి సంబంధించిన పుస్తకాలు, డాక్యుమెంట్లు స్వాధీనం చేసుకున్నారు. వారి ఇళ్లకు తాళాలు వేశారు. దర్యాప్తులో భాగంగా దాదాపు 50-60 ఐఈడీలు తయారు చేసేందుకు కావాల్సిన సామాగ్రిని స్వాధీనం చేసుకున్నట్లు డీఐజీ తెలిపారు. ఒక సూట్‌కేసు బాంబు కూడా స్వాధీనం చేసుకుని, రాయచోటి డీఎస్పీ ఆఫీస్ దగ్గర యాంటీ టెర్రర్ టీమ్-ఆక్టోపస్ డిఫ్యూజ్ చేసింది.

ఇక్కడి నుంచే అంతా నడిపిస్తున్నారా..?

నిందితుల నుంచి పేలుడు పదార్థాలతో పాటు ఫ్యూయల్ ఆయిల్ కలిపిన అమ్మోనియం నైట్రేట్, గన్ పౌడర్‌లు, 20కిలో సూట్ కేసులో ఖఇఔ-బేస్డ్ బాంబ్, పొటాసియం నైట్రేట్, పొటాసియం క్లోరైట్, పొటాసియం పర్మాంగనేట్, బాల్ బేరింగ్స్, నట్స్ బోల్ట్స్, క్లాక్ మెకానిజం, ప్రెషర్ స్విచ్‌లు, పుల్ స్విచ్‌లు, స్పీడ్ కంట్రోలర్స్, వాకీటాకీలు, రేడియో ఎక్విప్‌మెంట్, హ్యాకింగ్ సాఫ్ట్‌వేర్, మొబైల్ ఫోన్లు, డిజిటల్ స్టోరేజీ డివైజ్‌లు, కోడింగ్ బుక్స్, దేశంలోని మూడు ప్రధాన నగరాలు, రైల్వే నెట్‌వర్క్‌ల మ్యాప్‌లు, మత సంబంధమైన పుస్తకాలు, చెక్ బుక్స్‌లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. తమిళనాడుకు చెందిన అబూబకర్ సిద్ధిఖీ, మొహమ్మద్ అలీలు గత కొన్నేళ్లుగా రాయచోటిలో నివాసం ఉంటున్నారు. వీరిద్దరూ ఇక్కడే పెళ్లిళ్లు చేసుకుని స్థానికులుగా ఉండిపోయారు. చిన్న, చిన్న వ్యాపారాలు చేస్తూ జీవనం సాగిస్తున్నారు. అబుబకర్ రాయచోటిలోని కొత్తపల్లె ఉర్దూ స్కూల్ ఎదురుగా అమానుల్లా పేరుతో షాపు నిర్వహిస్తున్నాడు. మహబూబ్ బాషా వీధిలో మొహమ్మద్ అలీకి సొంత ఇల్లు ఉంది, చీరల వ్యాపారం నిర్వహిస్తున్నాడు. వీరు కొన్ని నెలలపాటు రాయచోటిలో ఉండకుండా వెళ్లిపోయి, వ్యాపారం కోసం బయటకు వెళ్లినట్లు స్థానికులతో చెప్పేవారని తెలుస్తోంది.

ఇన్నేళ్లు ఇలా తప్పించుకున్నారా?

నకిలీ గుర్తింపులు, స్థానిక సమాజంలో కలిసిపోవడం: ఈ నిందితులు దశాబ్దాలుగా నకిలీ పేర్లతో ఆంధ్రప్రదేశ్‌లో సామాన్యుల్లా జీవించారు. చిన్నపాటి వ్యాపారాలు చేసుకుంటూ, స్థానికంగా పెళ్లిళ్లు చేసుకొని ఎవరికీ అనుమానం రాకుండా మారువేషంలో ఉన్నారు.

రాష్ట్రాల మధ్య సంచారం: వీరు తమిళనాడుకు చెందినవారైనా.. ఆంధ్రప్రదేశ్‌లోతో పాటు వివిధ రాష్ట్రాల్లో దాక్కున్నారు. వివిధ రాష్ట్రాల మధ్య నిఘా సమన్వయం లేకపోవడాన్ని ఉపయోగించుకున్నారు. పరిమిత నిఘా సమాచారం: దశాబ్దాలుగా ఈ ఉగ్రవాదుల కచ్చితమైన ఆచూకీపై ఎలాంటి సమాచారం లేదు. డిజిటల్ అడుగుజాడలు లేకుండా, తక్కువ ప్రొఫైల్‌ను నిర్వహించారు. దీంతో పోలీసులకు చిక్కకుండా తప్పించుకున్నారు. క్రియాశీల మిలిటెంట్లపై దృష్టి: భద్రతా దళాలు ప్రధానంగా క్రియాశీల ఉగ్రవాద కణాలు, పెద్ద నెట్‌వర్క్‌ల ఛేదనపై దృష్టి సారించాయి. ఇది తక్కువ ప్రొఫైల్‌లో ఉన్నవారికి తప్పించుకోవడానికి అవకాశం ఇచ్చింది. మారుతున్న ఉగ్రవాద వ్యూహాలు: ఉగ్రవాదులు అండర్‌గ్రౌండ్‌కి వెళ్లి, ఎలక్ట్రానిక్ కమ్యూనికేషన్లకు దూరంగా ఉండటం వంటి కొత్త వ్యూహాలను అవలంబించడం నిఘాను కష్టతరం చేసింది. 1995 నుంచి దేశంలోని వివిధ నగరాల్లో జరిగిన ఉగ్ర బాంబు పేలుళ్లకు లింక్ ఉన్న ప్రధాన నిందితులని ఐబీ గుర్తించింది. దీంతో 20 ఏళ్లయినా చట్టం నుంచి తప్పించుకోలేరనడానికి ఇది నిదర్శనం అని డీఐజీ చెప్పారు.

ఈ కేసులో అబుబకర్ సిద్ధిఖీ భార్య షేక్ సైరాభాను, మహ్మద్ అలీ భార్య షేక్ షమీమ్‌లపై కూడా పోలీసులు కేసులు నమోదు చేశారు. వారిని కోర్టులో హాజరుపరచగా.. న్యాయస్థానం 14 రోజుల రిమాండ్ విధించింది. అనంతరం వారిని కడప సెంట్రల్ జైలుకు తరలించారు. ఈ కేసుకు సంబంధించి పోలీసులు అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నారు. ఈ అంశంపై లోతుగా దర్యాప్తు చేస్తున్న పోలీసులు.. రాయచోటిలో నిందితులకు సహకరిస్తున్న వారిపై కూడా విచారణ చేస్తున్నారు.

ఐసిస్, అలూమా సంస్థలు ఒకే విధమైన ఆలోచనలతో పనిచేస్తాయని పోలీసులు తెలిపారు. తాజాగా అరెస్టైన ఉగ్రవాదులు.. మరికొందరికి ఉగ్రవాద శిక్షణ ఇచ్చినట్లు సమాచారం. వీరిద్దరితో ఎవరెవరికి సంబంధాలు ఉన్నాయనే కోణంలో దర్యాప్తు చేస్తున్నారు.

ఉగ్రవాదుల కుటుంబ సభ్యులకు పేలుడు పదార్థాల గురించి తెలుసా? లేదా? అనే విషయంపై కూడా విచారణ జరుగుతోందని అధికారులు వెల్లడించారు. ఈ ఇద్దరి అరెస్ట్ తర్వాత స్థానికులు ఆందోళనలో ఉన్నారు. వారిని అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచిస్తున్నారు. ముందస్తు జాగ్రత్తగా రాయచోటి చుట్టూ 6 చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి, పోలీసులతో పికెటింగ్ ఏర్పాటు చేశారు. సమాజంలో ఒకరిగా కలిసిపోయి మేక వన్నె పులుల్లా ప్రజలకే చేటు చేస్తున్నారు కర్కశ టెర్రరిస్టులు. ఉగ్రవాదులకు మతం, జాతి ఏదీ లేదని.. నిర్దాక్షిణ్యంగా వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

అయితే ఇలాంటి ఘోర నేరాలకు పాల్పడినవారు దశాబ్దాల తరబడి చట్టం నుంచి తప్పించుకుని తిరుగుతుంటే.. ఇంటెలిజెన్స్ వ్యవస్థల పని తీరుపైనా ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి.

## మూడుకి త్వరలోనే జెట్ ఇంజన్ లా ఆర్థిక వ్యవస్థ ఎస్ అండ్ పి

ప్రపంచవ్యాప్తంగా యుద్ధ మేఘాలు కమ్ముకున్నా, ప్రతికూల పరిస్థితులు ఎదురైనా భారత్ మాత్రం జీడీపీలో దూసుకెళ్తోంది. అగ్రదేశాల జీడీపీ ఎలా ఉన్నా భారత ఆర్థిక వ్యవస్థ పరుగులు పెడుతోందని ప్రపంచ సంస్థలే చెబుతున్నాయి. ఇటీవలే జపాన్ ను అధిగమించి ప్రపంచంలోనే నాలుగవ ఆర్థిక వ్యవస్థగా ఇండియా అవతరించింది. 2030 నాటికి జర్మనీని సైతం అధిగమించి మూడో అతిపెద్ద ఎకానమీ దేశంగా భారత్ నిలుస్తుందని కేంద్ర మంత్రి హర్దీప్ సింగ్ పూరీ అన్నారు. ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ చార్టర్డ్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా 77వ ఫౌండేషన్ డే వేడుకల్లో ఆయన ప్రసంగించారు. గత 11 ఏళ్లలో మన దేశ జీడీపీ డబుల్ అయ్యిందని చెప్పారు. 2014లో దేశ జీడీపీ 2.1 ట్రిలియన్ డాలర్లుగా ఉంటే 2025లో అది 4.3ట్రిలియన్ డాలర్లకు చేరుకుందని తెలిపారు. ప్రపంచ వ్యాప్తంగా ప్రతికూల పరిస్థితులు నెలకొన్నప్పటికీ.. మోడీ చేపట్టిన సంస్కరణల వల్లే ఇది సాధ్యమైందన్నారు. పేదల అభ్యున్నతి కోసం మోడీ ఎన్నో పథకాలు తీసుకొచ్చినట్లు తెలిపారు. మోడీ స్కీమ్ లతో 27 కోట్ల మంది ప్రజలు పేదరికం నుంచి బయటపడ్డారని హర్దీప్ సింగ్ పూరీ అన్నారు. ప్రధాన మంత్రి అవాస్ యోజన కింద 4 కోట్ల మందికి ఇళ్లు మంజూరు చేసినట్లు చెప్పారు. అదేవిధంగా 15.4 కోట్ల మందికి నల్లా కనెక్షన్ల ద్వారా తాగు నీరు అందిస్తున్నామని తెలిపారు. ఆయుష్మాన్ భారత్ స్కిమ్ తో 70కోట్ల మందికి రూ.5లక్షల బీమా అందిస్తున్నామన్నారు. ఇవన్నీ దేశాభివృద్ధికి మోడీ ప్రభుత్వ నిబద్ధతకు అద్దం పడుతున్నాయని చెప్పారు. అంతేకాకుండా విదేశీ పెట్టుబడులను సాధించడంలో భారత్ సక్సెస్ అయ్యిందని పూరీ అన్నారు. ఇది గత దశాబ్దంతో పోలిస్తే 143శాతం పెరిగిందన్నారు. వార్షిక ఆదాయపు పన్ను రిటర్న్‌లు 2013-14 ఆర్థిక సంవత్సరంలో 3.6 కోట్లుగా ఉంటే.. 2024-25 ఆర్థిక ఏడాదిలో 8.5 కోట్లకు పెరిగాయని తెలిపారు. భవిష్యత్ ను దృష్టిలో ఉంచుకుని ఏఐ సాంకేతికతను వాడుకుంటూ చార్టెడ్ అకౌంటెంట్స్ ముందుకు సాగాలని సూచించారు. అభివృద్ధి చెందుతున్న ఆర్థిక ప్రపంచంలో అగ్రస్థానంలో నిలవాలంటే ఇది చాలా అవసరమని హర్దీప్ సింగ్ పూరీ నొక్కి చెప్పారు. 2030 నాటికి భారత్ మరింత బలమైన ఆర్థిక వ్యవస్థగా ఎదగనుంది. ఎస్ అండ్ పీ గ్లోబల్ మార్కెట్ ఇంటెలిజెన్స్ ఈ విషయాన్ని తెలిపింది. 2030 నాటికి 7.3 లక్షల కోట్ల డాలర్ల జీడీపీతో ప్రపంచంలోనే మూడో అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ ఎదగనుందని తెలిపింది. జపాన్‌ను వెనక్కి నెట్టి ఆసియాలో అదిపెద్ద రెండో ఆర్థిక వ్యవస్థగా భారత్ అవతరించనుందని ూడఖ గ్లోబల్ ఇండియా మ్యానుఫ్యాక్చరింగ్ తన తాజా పర్చేజింగ్ మేనేజర్స్ ఇండెక్స్ తన నివేదికలో తెలిపింది. ఇదిలా ఉంటే 2021, 2022లో వేగవంతమైన ఆర్థిక వృద్ధి తర్వాత, భారత ఆర్థిక వ్యవస్థ 2023 ఆర్థిక సంవత్సరంలో బలమైన వృద్ధిని చూపుతూనే ఉంది. ూడఖ గ్లోబల్ ఇండియా మ్యానుఫ్యాక్చరింగ్ అంచనా ప్రకారం 2024 ఆర్థిక సంవత్సరంలో జీడీపీ 6.2 నుంచి 6,3 శాతం పెరగనుందని చెబుతోంది. దీంతో భారత ఆర్థిక వ్యవస్థ అభివృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థగా అవతరించనుంది. ఆసియాలోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ వృద్ధి రేటు ఏప్రిల్-జూన్ త్రైమాసికంలో 7.8 శాతంగా ఉంది. ఈ లెక్కన ఆర్థిక వ్యవస్థ ఇలాగే వృద్ధిలో కొనసాగితే.. భారత్ రెండో స్థానంలోకి రావడం ఖాయంగా తెలుస్తోంది. దేశీయంగా డిమాండ్‌లో బలమైన వృద్ధి కనిపిస్తుండడం సానుకూల అంశమని ఎస్ అండ్ పీ చెబుతోంది. ఇదిలా ఉంటే ప్రస్తుతం ప్రపంచంలో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగల దేశంగా అమెరికా అగ్ర స్థానంలో ఉన్న విషయం తెలిసిందే. ఆ తర్వాత చైనా రెండో స్థానంలో ఉండగా, మూడో స్థానంలో జపాన్ ఉంది. అయితే ప్రస్తుతం భారత్‌లో కనిపిస్తున్న వృద్ధి ఇలాగే కొనసాగితే 2030 నాటికి భారతదేశ జీడీపీ జర్మనీని అధిగమిస్తుందని మార్కెట్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఇక 2039 నాటికి భారత్‌లో 110 కోట్ల మంది భారతీయులకు ఇంటర్‌నెట్ లభించనుందని, 5జీ నెట్‌వర్క్ అందుబాటులోకి రాకవడంతో దేశంలో ఇ-కామర్స్ గణనీయంగా 4జీ నుంచి 5జీ సాంకేతికతకు మారడంతో ఇ-కామర్స్ గణనీయంగా వృద్ధి చెందనుంది.. ఈ ఏడాది వృద్ధికి... బలమైన దేశీయ గిరాకీ, తయారీ, సేవల రంగాల నుంచి మద్దతు లభిస్తుందని పేర్కొంది. చైనాలో ప్రభుత్వ మౌలిక సదుపాయాల పెట్టుబడులు, ప్రైవేట్ పెట్టుబడుల కొరతను పాక్షికంగా భర్తీ చేస్తున్నాయని వివరించింది. అయితే స్థిరాస్తి రంగంలోని సవాళ్ల వల్ల ఆ దేశ ఆర్థిక వ్యవస్థలో ఎదురు గాలులు వీస్తున్నాయని ఐరాస నివేదిక స్పష్టం చేసింది. భారత్‌లో మాత్రం ప్రభుత్వ మౌలిక సదుపాయాల ప్రాజెక్టులు, బహుళజాతి కంపెనీల పెట్టుబడుల్లో గణనీయంగా వృద్ధి నమోదైందని గుర్తుచేసింది. ఆర్థిక కార్యకలాపాల తీరును తెలియజేసే.. మాన్యుఫ్యాక్చరింగ్ పర్చేజింగ్ మేనేజర్స్ ఇండెక్స్-ఖఓఎ2023 మూడో త్రైమాసికంలో ఒక్క భారత్ మినహా ప్రపంచంలోని అతిపెద్ద ఆర్థిక వ్యవస్థలన్నింటిలో క్షీణించిందని వెల్లడించింది. అభివృద్ధి చెందిన ఆర్థిక వ్యవస్థల కంటే అభివృద్ధి చెందుతున్న దేశాల్లోనే పెట్టుబడులు బలంగా ఉన్నాయని పేర్కొంది. భారత్‌లో 2023లో పెట్టుబడుల సెంటిమెంట్. బలంగానే ఉందని తెలిపింది. అభివృద్ధి చెందిన ఆర్థిక వ్యవస్థలు తమ సరఫరా గొలుసులను మారుస్తుండడంవల్ల అనేక దేశాలు భారత్‌ను ప్రత్యామ్నాయ తయారీ కేంద్రంగా చూస్తున్నాయని ఐరాస నివేదిక విశదీకరించింది. ఇది భారత్‌కు కలిసొస్తోందని విశ్లేషించింది. 2023లో ప్రకృతి విపత్తులు దక్షిణాసియా ప్రాంతాన్ని ప్రభావితం చేశాయన్న ఐరాస నివేదిక జులై, ఆగస్టులో భారత్, నేపాల్., బంగ్లాదేశ్‌లో చాలాప్రాంతాలు అనావృష్టిని ఎదుర్కొన్నాయని తెలిపింది. భారత్‌లో ఆగస్టు నెలలో గత నాలుగు దశాబ్దాల్లోనే అత్యంత తక్కువ వర్షపాతం నమోదైందని, ఈ కారణంగా ప్రధాన పంటల ఉత్పత్తిపై ప్రతికూల ప్రభావం పడిందని గుర్తుచేసింది. ఈ పరిణామాలు వృద్ధిరేటుపై కొంత ప్రభావం చూపాయని తెలిపింది. ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో కొనసాగుతున్న అనిశ్చితి నేపథ్యంలో జీడీపీ? వృద్ధి 2023లో 2.7 శాతం నుంచి 2024లో 2.4 శాతానికి తగ్గుతుందని అంచనా వేసింది. ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు 2023లో మాంద్యం ముప్పు తప్పినప్పటికీ దీర్ఘకాలం తక్కువ వృద్ధిరేటుతో సరిపెట్టుకోవాల్సి రావచ్చని అంచనా వేసింది

# నేషనల్ మెడికల్ కమిషన్‌లో ఇంటి దొంగలు..

న్యూఢిల్లీ, జూలై 5, దేశవ్యాప్తంగా అనేక మెడికల్ కాలేజీలను తనిఖీ చేయాల్సిన నేషనల్ మెడికల్ కమిషన్‌లో భారీ స్కాం బయటపడింది. ఒకరు కాదు ఇద్దరు కాదు ఏకంగా దేశవ్యాప్తంగా 36 మంది వైద్యులు, పలు మెడికల్ కాలేజీలపై సీబీఐ కేసు నమోదు చేసింది. వీరిలో తెలుగు రాష్ట్రాలకు సంబంధించిన పలువురు వైద్యులు సైతం ఉండటం విశేషం. అసలేంటి మెడికల్ స్కాం దీన్ని ఫ్రాడ్ చేశారు.? మెడికల్ కాలేజీలను అనునిత్యం తనిఖీ చేయాల్సిన అధికారుల ప్రైవేట్ మెడికల్ కాలేజీ యాజమాన్యాలతో కుమ్మక్కయి వారికి ముందస్తు సమాచారం చేరవేస్తూ తనిఖీ జరిగిన సమయంలో ఎలాంటి అవకతవకలు లేవు అని నిరూపించేలా ముందస్తు సమాచారాన్ని లీక్ చేస్తున్నాయి. నేషనల్ మెడికల్ కమిషన్ లోని ఇన్స్పెక్షన్ సభ్యులుగా ఉన్న పలువురితో కలిసి కేంద్ర ప్రభుత్వ హెల్త్ అండ్ వెల్ఫేర్ శాఖలోని పలువురు అధికారులు కలిసి ఈ అక్రమాలకు పాల్పడ్డారు..సాధారణంగా మెడికల్ కాలేజీలో వ్యవహారంలో కేంద్ర ప్రభుత్వం చాలా సీరియస్ గా ఉంటుంది. మెడికల్ కాలేజీలలో పరికరాలు, వసతులు మెడికల్ కాలేజీల అనుమతులు, రెన్యువల్ చేసుకునే విధానాలపై పటిష్టమైన నిబంధనలు కేంద్ర ప్రభుత్వం విధించింది. వీటి మొత్తాన్ని మినిస్ట్రీ ఆఫ్ హెల్త్ అండ్ వెల్ఫేర్ లో పనిచేసే పలువురు అధికారులు పరిస్థితి మొత్తాన్ని తమ ఆధీనంలోకి తీసుకున్నారు. వీరితోపాటు నేషనల్ మెడికల్ కమిషన్ లో పనిచేసే ఇన్స్పెక్షన్ బృందంలోని సభ్యులు మెడికల్ కాలేజీలకు వెళ్లే ముందే ఏ కాలేజీ కి వెళ్తున్నామో వారికి ముందస్తు సమాచారం ఇచ్చి వారి నుండి పెద్ద మొత్తంలో ముడుపులు వసూలు చేస్తున్నారు. ఒకటి కాదు రెండు కాదు ఏకంగా లక్షలు కోట్ల రూపాయలను ఈ తరహాలో అక్రమంగా సంపాదిస్తున్నారు. ఈ భాగోతం కేవలం ఒక రాష్ట్రానికి పరిమితం కాలేదు. దేశవ్యాప్తంగా అనేక మెట్రో నగరంలో ఉన్న మెడికల్ కాలేజీలలో ముఖ్యంగా ప్రైవేట్ మెడికల్ కాలేజీలలో ఈ వ్యవహారం నడుస్తుంది. మెడికల్ కాలేజీలలో తనిఖీకి వెళ్లే ముందే ఆయా కళాశాలలకు ఎంఎంసీలోని కీలక సభ్యుల నుంచి సమాచారం వెళ్ళటంతో మెడికల్ కాలేజ్ యాజమాన్యాలు తగిన జాగ్రత్తలు తీసుకొని తనిఖీ సమయంలో వచ్చిన అధికారులకు లక్షల రూపాయలు అప్పజెబుతున్నారు. బెంగళూరు ఇండోర్లీ ఢిల్లీ ఉదయపూర్ ఏపీ తెలంగాణ ప్రాంతంలో ఉన్న మెడికల్ కాలేజీ ల యాజమాన్యాలను కాలేజీల డైరెక్టర్లను సిబిఐ నిందితుల జాబితాలో చేర్చింది. ముందస్తు సమాచారాన్ని ప్రైవేటు కాలేజ్ యాజమాన్యాలకు చేర్చినందుకు కేంద్ర ప్రభుత్వంలో పనిచేసే అధికారులకు హవాలా మార్గంలో చెల్లింపులు వెళుతున్నట్టు సిబిఐ దర్యాప్తులో బయటపడింది. చతిస్గడ్ లోని రావత్ పురా సర్కార్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ చైర్మన్ రవిశంకర్ జి, అదే కాలేజీలో డైరెక్టర్ గా ఉన్న అతుల్ కుమార్ తివారి, రాజస్థాన్ గీతాంజలి యూనివర్సిటీ రిజిస్టర్ మయూర్, ముంబై టాటా ఇన్స్టిట్యూట్ ఆఫ్ సోషల్ స్టడీస్ ఛాన్సలర్ డిపి సింగ్ , వైజాగ్ గాయత్రి మెడికల్ కాలేజ్ డైరెక్టర్ వెంకట్, ఫాదర్ కొలంబో మెడికల్ సైన్సెస్ వరంగల్ కాలేజ్ డైరెక్టర్ జోసెఫ్ పై కేస్ నమోదు చేశారు సిబిఐ అధికారులు. దీనితోపాటు నేషనల్ మెడికల్ కమిషన్ సభ్యులు డాక్టర్ మంజప్ప, డాక్టర్ చరిత, డాక్టర్ రజిని రెడ్డి, డాక్టర్ అశోక్ లను సిబిఐ నిందితులుగా చేర్చింది. ఇక మరోవైపు నేషనల్ హెల్త్ అథారిటీ జాయింట్ డైరెక్టర్‌తో పాటు హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ అధికారులు మొత్తం ఎనిమిది మంది ను సైతం సీబీఐ నిందితుల జాబితాలో చేర్చింది. ఈ విధంగా మొత్తం 36 మందిపై సీబీఐ ఎఫ్ఐఆర్ నమోదు చేసింది. ఇక దక్షిణ రాష్ట్రాలకు సంబంధించి హర్యానాకు చెందిన డాక్టర్ వీరేంద్ర కుమార్ కీలకపాత్ర పోషించారు. ఏపీ, తెలంగాణతో పాటు బెంగళూరులో ఉన్న మెడికల్ కాలేజీలలో కావాల్సిన అనుమతులు ఇక్కడ తనిఖీల సందర్భంలో ముందస్తు సమాచారాన్ని కదిరి అనంతపురంకు చెందిన డాక్టర్ హరీ ప్రసాద్ ద్వారా ఏపీ తెలంగాణ్ లో ఉన్న పలు ప్రైవేట్ మెడికల్ కాలేజ్ లకు ముందస్తు తనిఖీ సమాచారం చెప్పిన వీరేంద్ర కుమార్..వీటితో పాటు వైజాగ్ లోని గాయత్రి మెడికల్ కాలేజీ, వరంగల్ లో నీ ఫాదర్ కొలంబో ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ కాలేజ్ లకు కావలసిన పనులు మొత్తం హరి ప్రసాద్ తో పాటు డాక్టర్ అంకం రామ్ బాబు, డాక్టర్ కృష్ణ కిషోర్ సరి చేసేవారు. ప్రైవేట్ కాలేజ్ యాజమాన్యాలు ఇచ్చే డబ్బు మొత్తాన్ని దక్షిణ రాష్ట్రాల నుండి డాక్టర్ హరిప్రసాద్ కలెక్ట్ చేసేవారు. డాక్టర్ హరిప్రసాద్ నుండి డాక్టర్ వీరేంద్ర కుమార్ కి హవాలా రూపంలో ఈ డబ్బు చేరేది. వరంగల్ కొలంబో కాలేజ్ కు చెందిన ఫాదర్ జోసెఫ్ 2 దఫాలుగా 66 లక్షల రూపాయలను చెల్లించాడు. కొద్దిరోజులు కూర్చుని అనంతపురం జిల్లా కదిరిలో డాక్టర్ హరిప్రసాద్ ఇంటిపై సీబీఐ అధికారులు తనిఖీలు చేశారు. కీలక డాక్యుమెంట్ లతోపాటు పలు సామాగ్రిని సీబీఐ స్వాధీనం చేసుకుంది. అధికారులు తనిఖీలకు వచ్చిన సందర్భంలో టెంపరరీగా ఫ్యాకల్టీని అద్దెకు తీసుకొచ్చి, ఇక్కడ ఎలాంటి అక్రమాలు జరగడలేదని ఇన్స్పెక్షన్ రిపోర్టు రాయించుకునేవారు. రిపోర్టు రాసినందుకు సభ్యులకు లక్షల రూపాయల కొద్దీ ముడుపులు చెల్లించేవారు. ఇక హెడ్ ఆఫీస్ లోను పలువురు సభ్యుల తీరు ఆశ్చర్యానికి గురిచేసింది. ఇన్స్పెక్షన్ జరగబోయే కాలేజీ లకు సంబంధించి రిపోర్టులను ఫోటోలు తీసి మరి ఆ ప్రైవేట్ కాలేజీల యాజమాన్యాలకు పంపించి డబ్బులు దండుకున్నారు. ఈ మొత్తం వ్యవహారంపై అనేక చోట్ల సీబీఐ తనిఖీలు నిర్వహించింది. త్వరలోనే ఈ స్కాంలో అరెస్ట్ ల పర్వం కొనసాగనుంది

## రన్యారావు ఆస్తులు జప్తు

బెంగళూరు, జూలై 5, (న్యూస్ పల్స్) కన్నడ నటి రన్యా రావు గోల్డ్ స్మగ్లింగ్ కేసులో బిగ్ అప్డేట్ వచ్చింది. బంగారం అక్రమ రవాణా, మనీలాండరింగ్ కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ తాత్కాలికంగా ఆమెకు సంబంధించిన రూ.34.12 కోట్ల విలువైన స్థిరాస్తులను జప్తు చేసింది. మనీలాండరింగ్ నిరోధక చట్టం 2002 కింద ఈ చర్య తీసుకుంది. స్వాధీనం చేసుకున్న ఆస్తులు బెంగళూరు, తుమకూరు జిల్లాల్లో ఉన్నాయి, వాటిలో విలాసవంతమైన ఇల్లు, ప్లాట్, పారిశ్రామిక భూమి, వ్యవసాయ భూమి ఉన్నాయి. సీబీఐ ఎఫ్ఐఆర్ ఆధారంగా ఈడీ దర్యాప్తు ప్రారంభించింది. ఈ కేసులో ముంబై విమానాశ్రయంలో ఇద్దరు విదేశీయులు (ఒక ఒమన్, ఒక యుఎఇ నివాసి) రూ.18.92 కోట్ల విలువైన 21.28 కిలోల బంగారంతో పట్టుబడ్డారు. దీనికి కొన్ని రోజుల ముందు మార్చి 3న బెంగళూరులోని కెంపెగౌడ అంతర్జాతీయ విమానాశ్రయంలో 14.213 కిలోల బంగారంతో రన్యా రావును అరెస్టు చేశారు. దీని విలువ రూ.12.56 కోట్లు. రూ.2.67కోట్ల నగదు, రూ.2.06 కోట్ల విలువైన బంగారం, వెండి ఆభరణాలు కూడా అతని ఇంటి నుండి స్వాధీనం చేసుకున్నారు.

# మోడీ ది గ్రేట్....

# 25 దేశాల అవార్డులు..

న్యూఢిల్లీ, జూలై 5, (న్యూస్ పల్స్) ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ట్రినిడాడ్-టొబాగో అత్యున్నత పౌర పురస్కారం 'ది ఆర్డర్ ఆఫ్ ది రిపబ్లిక్ ఆఫ్ ట్రినిడాడ్-టొబాగో' లభించింది. ఈ గౌరవాన్ని ఆ దేశ అధ్యక్షురాలు క్రిస్టీన్ కంగలూ ఆయనకు ప్రదానం చేశారు. ఇది ఒక విదేశీ దేశం ప్రధానమంత్రి మోడీకి ఇచ్చిన 25వ అంతర్జాతీయ గౌరవం. గతంలో, రష్యా, సౌదీ అరేబియా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, ఫ్రాన్స్ సహా అనేక దేశాల నుండి ఆయన అత్యున్నత గౌరవాలను కూడా అందుకున్నారు. ఇప్పటి వరకు విదేశాల అత్యున్నత పురస్కారాలు పొందిన ప్రధానిగా నరేంద్ర మోదీ రికార్డు సృష్టించారు. ఈ గౌరవంతో, ప్రధానమంత్రి మోదీ రిపబ్లిక్ ఆఫ్ ట్రినిడాడ్-టొబాగో చరిత్రలో ఈ అత్యున్నత పురస్కారాన్ని అందుకున్న తొలి విదేశీ నాయకుడిగా నిలిచారు. ఈ గౌరవాన్ని భారత్-ట్రినిడాడ్ మధ్య బలమైన ద్వైపాక్షిక సంబంధాలు, ప్రపంచ వేదికలలో భారతదేశం చురుకైన పాత్ర, ప్రధానమంత్రి మోదీ నాయకత్వానికి గుర్తింపుగా భావిస్తున్నారు. అత్యున్నత జాతీయ పురస్కారం 'ది ఆర్డర్ ఆఫ్ ది రిపబ్లిక్ ఆఫ్ ట్రినిడాడ్ అండ్ టొబాగో'ను అందుకున్నందుకు మీకు, మీ ప్రభుత్వానికి, మీ ప్రజలకు నా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని' ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అన్నారు. 140 కోట్ల మంది భారతీయుల తరపున ఈ గౌరవాన్ని నేను ఉమ్మడి గర్వంగా అంగీకరిస్తున్నాను. ఈ గౌరవం మొదటిసారిగా ఒక విదేశీ నాయకుడికి ఇవ్వడటం మన ప్రత్యేక సంబంధాల బలాన్ని ప్రతిబింబిస్తుంది. ఈ సంబంధం మన ఉమ్మడి చరిత్ర, సాంస్కృతిక వారసత్వంపై ఆధారపడి ఉంటుందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. 180 సంవత్సరాల క్రితం భారతదేశం నుండి ఇక్కడికి వచ్చిన ప్రజలు మన స్నేహానికి పునాది వేశారని ప్రధాని మోదీ అన్నారు. వారి చేతులు ఖాళీగా ఉన్నప్పటికీ, వారి మనస్సులు భారతీయ నాగరికత, సంస్కృతి, వైవిధ్యంతో సమృద్ధిగా ఉన్నాయి. వారు నాటిన పరస్పర సామరస్యం, సద్భావన విత్తనాలు నేడు ట్రినిడాడ్ సాకారం అవుతున్నాయి. మన ఉమ్మడి సంప్రదాయం, సంస్కృతి, ఆచారాలను ఇప్పటికీ భారతీయ సమాజం పరిరక్షించడం చాలా గర్వకారణం అని ప్రధాని మోదీ కొనియాడారు. అధ్యక్షుడు కనగలును ఉద్దేశించి ప్రధాని మాట్లాడుతూ, మీ పూర్వీకులు తమిళనాడుకు చెందినవారని, ఇది తిరువళ్ళువర్ జీ పుట్టిన ప్రదేశం అని అన్నారు. బలమైన దేశాలకు 6 విషయాలు ఉండాలని తిరువళ్ళువర్ జీ అన్నారని ప్రధాని మోదీ గుర్తు చేశారు. ధైర్యవంతులైన సైన్యం, దేశభక్తిగల పౌరులు, వనరులు, మంచి ప్రజా ప్రతినిధులు, బలమైన రక్షణ, ఎల్లప్పుడూ మనతో పాటు నిలిచే స్నేహపూర్వక దేశాలు. ట్రినిడాడ్-టొబాగో భారతదేశానికి చాలా స్నేహపూర్వక దేశం అని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. ప్రధాని మోదీ, ట్రినిడాడ్ అధ్యక్షురాలు క్రిస్టీన్, ప్రధాని కమలాతో ద్వైపాక్షిక సంబంధాల బలోపేతంపై చర్చలు జరిపారు. ట్రినిడాడ్ పార్లమెంట్ ఉభయ సభలను ఉద్దేశించి ప్రసంగించారు. 1999 తర్వాత భారత ప్రధాని ట్రినిడాడ్ అండ్ టొబాగో దేశంలో పర్యటించడం ఇదే తొలిసారి.

## చెరువు కట్టపై నుంచి పడి ఏనుగు మృతి



చిత్తూరు పుంగనూరు పులిచెర్ల(మం) పెద్దఒడ్డు సమీపంలో చెరువు కట్టపై నుంచి జారి పడి ఏనుగు మృతి చెందింది. గత కొద్దిరోజులుగా పులిచెర్ల కొండ ప్రాంతంలో ఏనుగుల గుంపు సంచరిస్తోంది. శుక్రవారం అర్ధరాత్రి కల్లూరు సమీపంలోకి ఏనుగుల గుంపు వచ్చింది. ఏనుగు మృతి సమాచారం తెలియగానే అటవీ శాఖ అధికారులు ఘటన స్థలానికి చేరుకున్నారు. పులిచెర్ల(మం)పాత పేట అటవీ ప్రాంతంలో ఏనుగుల గుంపు సంచరిస్తున్నట్లు సమాచారం. ఏనుగుల గుంపు మామిడి,అరటి,టమోటా తోటలను తొక్కి నాశనం చేస్తున్నాయి. ఏనుగుల దాడిలో తమ పంటలు తీవ్రంగా నష్టపోతున్నాయని రైతులు రోధిస్తున్నారు. పొలాలకు వెళ్లేందుకు భయపడుతున్నారు. అటవీశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## మొహరం ఉత్సవాల్లో హత్య



ఒంగోలు ప్రకాశంజిల్లా పెద్దదోర్నాల మండలం నల్లకుంట్ల గ్రామంలోని మొహరం పండుగ ఉత్సవాల్లో హత్య జరిగింది. మూడు సంవత్సరాల క్రితం నల్లకుంట్ల గ్రామ సర్పంచి ముద్దు రవణమ్మ భర్త ముద్దు వెంకటేశ్వర్లును భైరవబోయిన వెంకటేశ్వర్లు హత్య చేసాడు.

ఆ హత్య కేసులో ప్రధాన నిందితుడైన భైరబోయిన వెంకటేశ్వర్లు శుక్రవారం రాత్రి మొహరం పండుగ గ్రామ ఉత్సవం జరుగుతుండగా వచ్చాడు. కాపు కాచిన సర్పంచి ముద్దు రమణమ్మ అనుచరులు భైరవబోయిన వెంకటేశ్వర్లుపై వేట కొడవళ్లతో దాడి చేసి నరికి చంపారు.

## రచ్చకెక్కుతున్న ఇంటి పోరు

హైదరాబాద్, జూలై 5, బీఆర్ఎస్ లో కల్వకుంట్ల కవిత తుపాను కొనసాగుతూనే ఉంది. నిత్యం ఏదో ఒక కాంట్రవర్సీ కామెంట్స్ చేస్తూ ఆమె అయితే వార్తల్లో ఉంటున్నారు కానీ పార్టీ మాత్రం బద్నాం అవుతుంది. కల్వకుంట్ల కవిత అసంతృప్తి ఇప్పట్లో చల్లారేటట్లు కనిపించడం లేదు. సొంత సోదరుడు కేటీఆర్ ను ఆమె లక్ష్యంగా చేసుకుని చేస్తున్న కామెంట్స్ పార్టీ క్యాడర్ ను కూడా కొంత ఆవేదనకు గురి చేస్తున్నాయి. కల్వకుంట్ల ఇంట్లో ఈ విభేదాలు ఎవరూ ఊహించనవి. కేటీఆర్, కవిత, హరీశ్ రావు అందరూ కలసి కేసీఆర్ కు అండగా ఉంటారని అనుకున్నారు. కానీ ఇప్పుడు కవిత చేస్తున్న కామెంట్స్ తో పాటు కేటీఆర్ మొండిపట్టు పట్టడం వంటివి చూస్తుంటే రాను రాను ఈ వివాదం మరింత ముదురుతుందని, సద్దుమణిగే అవకాశాలు లేవన్నది స్పష్టంగా తెలుస్తుంది. కల్వకుంట్ల కవిత తన ఫోన తో పాటు తనఇంట్లో వారి ఫోన్లు కూడా గత ప్రభుత్వంలో ట్యాప్ అయినట్లు అనుమానం వ్యక్తం చేయడంతో అధికార కాంగ్రెస్ పార్టీ చేస్తున్న వాదనకు ఊతమిచ్చినట్లయింది. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేరు నేరుగా ప్రస్తావించకపోయినప్పటికీ ఆయనతో పాటు మరికొందరు కుటుంబ సభ్యులను కూడా టార్గెట్ చేసినట్లు కనపడుతుంది. కేసీఆర్ పక్కనే కోటరీలాగా మారి ఆయనను తప్పుదోవ పట్టిస్తున్నారని కవిత పదే పదే ఆరోపిస్తున్నారు. సంతోష్ రావు గురించి కవిత ఈ వ్యాఖ్యలు చేశారని అంటున్నారు. ఇక కవిత చేసిన వ్యాఖ్య కూడా పార్టీలోనే కలకలం రేపేదిగా ఉంది. ఎప్పటికైనా తాను ముఖ్యమంత్రిని అవుతానని ఆయన అన్నమాట ఇప్పుడు గులాబీ పార్టీలో గుబులుపుట్టిస్తున్నాయి... కల్వకుంట్ల కవిత అసలు టార్గెట్ ముఖ్యమంత్రి అన్నట్లుగానే మాట్లాడటంతో ఇంక వివాదం మరింత పీక్స్ కు చేరుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇంటిపోరు కారు పార్టీలో ఇబ్బందిగా మారిందని సోషల్ మీడియాలో గులాబీ పార్టీకి చెందిన కార్యకర్తలే కామెంట్స్ చేస్తున్నారు. ఈ వివాదాలకు ఫుల్ స్టాప్ పెట్టి పార్టీని అధికారంలోకి తెచ్చే ప్రయత్నం చేయాలని, ఇలాగే కుటుంబంలో వివాదాలు కొనసాగితే కాంగ్రెస్ కు మరోసారి అవకాశం చేజేతులా ఇచ్చినట్లవుతుందన్న వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి. ఇటు కవిత అటు కేటీఆర్ ఇద్దరూ ఎవరు చెప్పినా వినే పరిస్థితుల్లో లేకపోవడంతో ఇప్పుడప్పుడే ఈ వివాదానికి ఫుల్ స్టాప్ పడే అవకాశం కనిపించడం లేదని స్పష్టంగా తెలిసింది.

### నేడు అంతర్జాతీయ ముద్దు దినోత్సవం

అంతర్జాతీయ ముద్దు దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం జూలై 6న ప్రపంచ వ్యాప్తంగా జరుపుకుంటారు. పంతొమ్మిదవ శతాబ్దంలో, ముద్దు రోజు గ్రేట్ బ్రిటన్లో కనుగొనబడింది, కానీ రెండు దశాబ్దాల క్రితం ఈ సెలవుదినం ఐక్యరాజ్యసమితి ఆమోదించింది. ఈ రోజున, భూమిలోని ప్రతి నివాసి ముద్దులో అన్ని వెచ్చని భావాలను వ్యక్తపరచగలడు. ముద్దు అనేది ఒక ఆనందకరమైన అనుభవమని, సాన్నిహిత్యాన్ని వ్యక్తీకరణ చేస్తుందని తెలియజేయడంకోసం ఈ దినోత్సవం నిర్వహించబడుతుంది. ప్రేమికుల దినోత్సవం మాదిరిగా ఈ దినోత్సవం అంతగా ప్రాచుర్యం పొందలేదు. ముద్దు అనేది మానవ ఎమోషన్. ఎదుటివారిపై తమను ఉన్న ప్రేమను వ్యక్తం చేయటానికి ముద్దు పెడుతుంటారు. భార్యాభర్తలు, ప్రేమికులు, స్నేహితుల మధ్య అనోత్యను పెంచేందుకు ముద్దు ఒక అద్భుతమైన సాధనం. యునైటెడ్ కింగ్‌డమ్‌లో మొదలైన ఈ దినోత్సవం 2000లో ప్రపంచవ్యాప్తంగా ప్రాచుర్యంలోకి వచ్చింది. ప్రేమికుల దినోత్సవ వారంలో ఫిబ్రవరి 13న కూడా ఈ ముద్దు దినం జరుపుకుంటారు.

# పొంగులేటీ ఒంటెద్దు పోకడలేనా

హైదరాబాద్ జూలై 5, తెలంగాణ కాంగ్రెస్ లో తెలిసి చేస్తారో.. తెలియక చేస్తారో కానీ చిన్న వివాదాలే పెద్ద వివాదాలుగా మారుతున్నాయి. తాజాగా తెలంగాణ కాంగ్రెస్ ముఖ్య నేతలు మీనాక్షి నటరాజన్‌ను విమర్శించారంటూ ఆరోపణలు వస్తున్నాయి. ఏఐసీసీ జాతీయ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే రాష్ట్ర పర్యటన సందర్భంగా మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రె పత్రికలకు ప్రకటనలు ఇచ్చారు. అన్ని ప్రముఖ దినపత్రికలకు ప్రకటనలు ఇచ్చినప్పటికీ అందులో ఎక్కడా రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇంఛార్జి మీనాక్షి నటరాజన్ ఫోటో కనిపించలేదు. మరో మంత్రి వివేక తన సొంత వెలుగు పత్రికలో ఇచ్చిన ప్రకటనలో మాత్రం మీనాక్షి నటరాజన్ ఫోటో ఉంది. మంత్రి పొంగులేటి వర్సెస్ ఏఐసీసీ ఇంచార్జి మీనాక్షి నటరాజన్ అన్నట్లుగా రాజకీయాలు నడుస్తున్నాయని కాంగ్రెస్ వర్గాలు అంటున్నాయి. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లిఖార్జున్ ఖర్గే సాక్షిగా మీనాక్షికి అవమానం జరిగిందని ఫిర్యాదులు చేస్తున్నారు. పొంగులేటి తీరుతో కాంగ్రెస్ లో అసంతృప్తి రేగుతున్నట్లుగా చెబుతున్నారు. ఇటీవలే మీనాక్షి, మంత్రి పొంగులేటికి క్లాస్ పీకినట్లు ప్రచారం జరుగుతోంది. పొంగులేటిని కట్టడి చేస్తుందన్న అక్కసుతోనే మీనాక్షి నటరాజన్ ను అవమానించారని కాంగ్రెస్ నేతల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఏఐసీసీ రాష్ట్ర వ్యవహారాల ఇంఛార్జినే అవమానిస్తారా అంటూ మంత్రి పొంగులేటిపై సీనియర్ల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఖర్గే దృష్టికి పంచాయతీని తీసుకెళ్లారని అంటున్నారు. మంత్రి పొగంగులేటి శ్రీనివాసరెడ్డి ఇచ్చిన ప్రకటనలు పార్టీ తరపునే ఇచ్చారు. ప్రభుత్వం తరపున ఇచ్చినవి కావు. ప్రభుత్వంలో ఆమెకు ఎలాంటి పదవి లేదు కాబట్టి ఇవ్వలేదని సమర్థించుకోవడానికి కూడా లేదు. పార్టీ తరపున ప్రకటనలు ఇచ్చి.. రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జ్‌ను మర్చిపోవడం అసాధారణం అని.. ఇది యాదృచ్ఛికంగా జరిగింది కాదని కాంగ్రెస్ వర్గాలు నమ్ముతున్నాయి. పొంగులేటి శ్రీనివాసరెడ్డిపై ఇతర కాంగ్రెస్ నేతలు, ఎమ్మెల్యేలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలో ఆయన ప్రభావాన్ని తగ్గించేందుకు కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జ్ కొన్ని కీలక నిర్ణయాలు తీసుకున్నారని ఈ క్రమంలోనే పొంగులేటిపై అసహనం వ్యక్తం చేశారని అంటున్నారు. అయితే పొంగులేటి వర్గీయులు మాత్రం ప్రకటన ఇవ్వడం వరకు పొంగులేటి చూసుకుంటారు కానీ.. అందులో ఎవరెవరి ఫోటోలు ఉండాలి.. డిజైన్ ఎలా ఉండాలన్నది మొత్తం కాంగ్రెస్ పార్టీ పబ్లిసిటీ సెల్ చూసుకుంటుందని.. పొంగులేటి స్పాన్సర్ చేసినంత మాత్రాన్.. అధి పొంగులేటి ఇచ్చినట్లుగా ఎందుకు అనుకుంటారని ప్రశ్నిస్తున్నారు. కేవలం మంత్రిని టార్గెట్ చేయడానికి కొన్ని వర్గాలు ఇలా ప్రచారం చేస్తున్నాయని అంటున్నారు. ఈ అంశాన్ని ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ ఎలా తీసుకుంటారన్నది ఇప్పుడు కీలకంగా మారింది. అదే సమయంలో మీనాక్షి నటరాజన్ సింప్లిసిటీని కొంత మంది గుర్తు చేస్తున్నారు. ఫ్లెక్సీలు కట్టడం అన్నా, భారీగా పేపర్లలో ప్రకటనలు ఇచ్చి చూపించే విధేయత అన్నా ఆమెకు ఇష్టం ఉండదని.. ఆ విషయం తెలిసే.. ఇలా ప్రకటనలు ఇచ్చారని అంటున్నారు.

# సిగాచీలో గల్లంతైన వారి సంగతేంటీ

హైదరాబాద్ జూలై 5,హైదరాబాద్ శివారులోని పాశమైలారం లో జరిగిన సిగాచి పరిశ్రమ ప్రమాదంలో గల్లంతయిన వారి ఆచూకీపై స్పష్టత లేదు. వారు కాలి బూడిత అయిపోయి ఉంటారన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. చివరి నిమిషం వరకి మీ వాళ్ళ ఆచూకీ కోసం ప్రయత్నిస్తామని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. ప్రభుత్వం తరపున మీకు అన్ని సహాయ సహకారాలు అందిస్తామని చెబుతున్నారు. కానీ గల్లంతయిన వారి పేర్లు అధికారికంగా ప్రకటించడానికి నిరాకరిస్తున్నారు. సిగాచీ కంపెనీ ప్రమాదంలో గల్లంతైన కార్మికుల విషయంలో సందిగ్ధత ఆ కుటుంబాలను వేదనకు గురి చేస్తోంది.

9 మంది కార్మికులు గల్లంతయినట్టుగా యాజమాన్యం, జిల్లా కలెక్టర్ ప్రకటించారు. ఐదు రోజులు గడుస్తున్నా మృతదేహాలు లభించకపోవడంతో పూర్తిగా దగ్ధమైపోయి ఉంటారని అనుమానం వ్యక్తం చేస్తున్నారు. శిథిలాల తొలగింపు ప్రక్రియ పూర్తి కావొస్తోంది. గల్లంతైన వారి సంఖ్య ఎక్కువగా ఉంటుందని సిఎస్ నేతృత్వంలోని కమిటీ గుర్తించినట్ చెబుతున్నారు. బాధిత కుటుంబాలతో సమావేశమైన సిఎస్ రామకృష్ణారావు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా తమ పరిస్థితి ఏంటని గలంతైన కార్మికుల కుటుంబ సభ్యులు నిలదీసినట్లుగా తెలు?సతోంది. చాలామంది కాలిపోయినట్టుగా గుర్తించాం, ఖచ్చితంగా అందరికీ న్యాయం చేస్తామంటూ హామీనిచ్చారు. సమావేశం నుంచి బయటకు వస్తున్న కలెక్టర్ కాళ్లపై పడ్డ బాధిత కుటుంబాలు.. కనీసం వారి వివరాలు అయినా ప్రకటించాలని కోరుతున్నారు. అయితే గల్లంతైన కార్మికులకు నష్టపరిహారంపై ఎలాంటి క్లారిటీ ని అధికారులు ఇవ్వలేదు. మృతదేహాలు లభ్యం కాకపోతే నష్ట పరిహారం ఇచ్చే అవకాశం లేనట్లేనని చెబుతున్నారు. లాకర్ రూంలో లభించిన సెల్ ఫోన్లు కాంట్రాక్టు కార్మికులవేనన్న అనుమానం వ్యక్తమవుతోంది. వారంతాత ?ప్పుడు కనిపించడం లేదు. కాంట్రాక్టు కార్మికులపై ఎలాంటి ప్రకటనా చేయని యాజమాన్యం తీరుపై ఆగ్రహం వ్యక్తం అవుతోంది. గల్లంతైన కార్మికుల విషయంలో ప్రభుత్వం గట్టి నిర్ణయం తీసుకోవాలన్న విజ్ఞప్తులు వినిపిస్తున్నాయి. సిగాచి పరిశ్రమలో మృతి చెందిన వారికి కోటి పరిహారాన్ని కంపెనీ ప్రకటించింది. ఇవి అందాలంటే.. ఆయా కుటుంబాలకు ఖచ్చితంగా ప్రమాదంలో చనిపోయారన్న డెత్ సర్టిఫికెట్ ఉండాలి. కానీ పూర్తి స్థాయిలో కాలిపోయి.. ఆనవాళ్లు కూడా లభించని వారి కుటుంబాలకు అటు మనుషులు.. ఇటు పరిహారం కూడా లభించే అవకాశం లేకపోవడం ఇబ్బందికరంగా మారింది. వారంతా ఆవేదనకు గురవుతున్నారు. వీరి సమస్యకు పరిష్కారం చూపాలని పలువురు కోరుతున్నారు. సిగాచి పరిశ్రమ ప్రమాదంపై రాష్ట్ర ప్రభుత్వం నిపుణుల కమిటీ ఏర్పాటు చేసింది. చైర్మన్ గా డాక్టర్ బి. వెంకటేశ్వరరావు ఉంటారు. డా.టి. ప్రతాప్ కుమార్, డా. సూర్య నారాయణ, డా.సంతోష్ గుగే సభ్యులుగా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. దుర్ఘటనపై విచారణ చేసి బాధితులతో మాట్లాడి నెల రోజుల్లో నివేదిక సమర్పించాలని ఈ కమిటీని ప్రభుత్వం ఆదేశించింది. ఇప్పటికే ఈ కమిటీ ప్రమాద స్థలాన్ని పరిశఈలించింది. సిగాచి పరిశ్రమలో ప్రమాదంపై దర్యాప్తునకు నియమించిన కమిటీకి ఛైర్మన్‌గా ఉన్న డాక్టర్ బి. వెంకటేశ్వరరావు ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీ (ఐఐసీటీ) ఎమెరిటస్ శాస్త్రవేత్తగా ఉన్నారు. సభ్యుడిగా ఉన్న టి. ప్రతాప్ కుమార్ ఐఐసీటీ చీఫ్ సైంటిస్ట్, సూర్యనారాయణ మాత్రం చెన్నైలోని సెంట్రల్ లెదర్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్‌లో శాస్త్రవేత్తగా పని చేసి రిటైర్ అయ్యారు. సంతోష్ గుగే పుణేలోని నేషనల్ కెమికల్ ల్యాబొరేటరీ భద్రతా అధికారి ఉన్నారు.

# తెలంగాణలో 13 పార్టీలకు నోటీసులు

హైదరాబాద్, జూలై 5, తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం కీలక నిర్ణయం తీసుకుంది. గత ఆరు సంవత్సరాలుగా ఎటువంటి ఎన్నికల్లోనూ పోటీ చేయని రాజకీయ పార్టీలకు తమ గుర్తింపును కోల్పోయే ప్రమాదం పొంచి ఉంది. ఈ మేరకు రాష్ట్రంలోని 13 రాజకీయ పార్టీలకు శుక్రవారం షోకాజ్ నోటీసులు జారీ అయ్యాయి. తమ పార్టీల పేరును రిజిస్టర్డ్ జాబితా నుంచి ఎందుకు తొలగించకూడదో వివరణ ఇవ్వాలని ఈ నోటీసుల్లో ఈసీ పేర్కొంది. ఈ చర్యలు తీసుకునేందుకు గాను ఆయా జిల్లాల ఎన్నికల అధికారులు, కలెక్టర్లకు రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాలు జారీ చేసింది. పార్టీల పేరుతో దినపత్రికల్లో ప్రకటనలు, సోషల్ మీడియాల్లో ప్రచారం చేయడంతో పాటు.. ఆయా పార్టీలను జాబితా నుంచి తొలగించాలా వద్దా అనే దానిపై స్పష్టమైన సిఫార్సులతో కూడిన ప్రతిపాదనలను ఈ నెల 10వ తేదీలోపు సమర్పించాలని జిల్లా అధికారులను ఆదేశించారు. జిల్లా అధికారుల నుంచి అందే నివేదికను కేంద్ర ఎన్నికల కమిషన్‌కు పంపనున్నట్లు రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి సుదర్శన్ రెడ్డి వెల్లడించారు. ఈ నిర్ణయం ద్వారా రాజకీయ పార్టీల వ్యవస్థలో జవాబుదారీతనం పెంచాలని ఎన్నికల సంఘం భావిస్తోంది. గతంలో కూడా కేంద్ర ఎన్నికల సంఘం ఇలాంటి చర్యలు తీసుకుంది. నోటీసులు అందుకున్న పార్టీల్లో హన్మకొండ జిల్లాకు చెందిన తెలంగాణ కార్మిక రైతు రాజ్యం పార్టీ, హైదరాబాద్‌కు చెందిన ఇండియన్ మైనారిటీస్ పొలిటికల్ పార్టీ, జాగో పార్టీ, నేషనల్ పీపుల్స్ కాంగ్రెస్, తెలంగాణ లోక్ సత్తా పార్టీ, తెలంగాణ మైనారిటీస్ ఓబీసీ రాజ్యం, యువ పార్టీ ఉన్నాయి. అలాగే మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాకు చెందిన బహుజన్ సమాజ్ పార్టీ (అంబేద్కర్-పూలే), తెలంగాణ స్టూడెంట్స్ యునైటెడ్ ఫర్ నేషన్ పార్టీ కూడా ఈ జాబితాలో ఉన్నాయి. రంగారెడ్డి జిల్లాకు చెందిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమైక్య సమితి పార్టీ, జాతీయ మహిళా పార్టీ, యువ తెలంగాణ పార్టీ, చివరగా వరంగల్‌కు చెందిన తెలంగాణ ప్రజా సమితి (కిషోర్, రావు, కిషన్) కూడా నోటీసులు అందుకున్నాయి. ఈ పరిణామం రాష్ట్ర రాజకీయాల్లో చిన్న పార్టీల భవిష్యత్తుపై ప్రభావం చూపే అవకాశం ఉంది.

# మారిన ఆర్టీఏ కార్యాలయాలు

హైదరాబాద్, జూలై 5, తెలంగాణలోని ఓ ఆర్టీఏ ఆఫీసులో ఓ వ్యక్తికి ఊహించని అనుభవం ఎదురైంది. దాన్ని చూసి ఆయన ఎన్నాళ్ల కెన్నాళ్లకు అంటూ జరిగిన వ్యవహారాన్ని సోషల్‌మీడియా వేదికగా రాసుకొచ్చారు. ఏ ప్రభుత్వ ఆఫీసుకి వెళ్లినా ఏజెంట్లు కచ్చితంగా కనిపిస్తారు. ఒకవేళ ఏజెంట్లు లేకపోతే ఆ పని కాదు. అనే భావన వ్యక్తుల మనసులోకి బలంగా నాటుకుపోయింది. కామన్‌మేన్ లేనిపోని విధంగా కొర్రీలు పెడతారు. అదే ఏజెంట్లు వెళ్తే క్షణాల్లో చేసి పెడతారు. ఆ విధంగా తయారయ్యారు అధికారులు. తాజాగా హైదరాబాద్‌లోని ఓ వ్యక్తి వెహికిల్ రిజిస్ట్రేషన్ కోసం చాలాకాలం తర్వాత ఆర్టీఏ ఆఫీసుకు వెళ్లారు. అక్కడ పరిస్థితి చూసి షాకయ్యారు. ఇంతకీ తాను వచ్చింది ఆర్టీఓ ఆఫీసు.. లేక ఏదైనా ప్రైవేటు కంపెనీ అన్న డౌట్ వచ్చింది. ఎందుకంటే అక్కడ పరిస్థితి చాలా తేడాగా కనిపించింది. ఒకప్పుడు ఆర్టీఓ ఆఫీసుకు వెళ్లగానే ఈగలు మూసినట్టు మూగేవారు ఏజెంట్లు. ప్రస్తుతం ఒక్క ఏజెంట్ కూడా కనిపించలేదు. వెయ్యి.. రెండు వేలు అవుతుందని చెప్పే దళారీలు కనిపించేవారు. ఏజెంట్లకు బదులు ఆర్టీఏ సిబ్బంది ఎటు వెళ్లాలో.. ఏం చేయాలో క్లియర్‌గా చెప్పడం ఆయనకు కనిపించింది. వాహనాల రిజిస్ట్రేషన్‌కు ఏయే డాక్యుమెంట్లు కావాలో ఓపిగ్గా చెప్పారట అధికారులు. అది చూసి ఆయనకు చాలాసంతోషం అనిపించింది. ఆఫీసులో పని ముగిశాక వెహికిల్ దగ్గరకు వచ్చి అన్నీ చెక్ చేసి మీ పనైపోయింది. ఇక మీరు వెళ్లిపోవచ్చు అని చెప్పడం ఆయనకు చాలా ముచ్చటేసింది. ప్రజలు చెల్లించే పన్నులతో జీతాలు తీసుకుని సేవ చేయాల్సిన ప్రభుత్వ ఉద్యోగులు లంచాల రూపంలో వారిని వేధించే పరిస్థితిపై బాధ వేసేది. ఇదంతా ఒకప్పటి మాట. తాజాగా ప్రస్తుతం ఆ పరిస్థితిలో మార్పు చూసి ఎప్పటికీ ఇలాగే ఉండిపోతే బాగుండు అనిపించిందని సోషల్ మీడియా వేదికగా రాసుకొచ్చారు. అక్కడకు వచ్చిన వారిలో చాలామందికి ఇంకా అవగాహన లేదని రాసుకొచ్చారు. వాళ్లు తెలిసిన వాళ్లను పట్టుకుని వచ్చిన సందర్భాలు కనిపించాయి తెలిపారు. తెలిసిన ఏజెంట్ ఎవరైనా దొరుకుతారా అంటూ ఫోన్‌లో ఆరా తీస్తున్న సన్నివేశాలు కనిపించాయని రాసుకొచ్చారాయన. కొందరు ఏజెంట్లు ఆర్టీఏ ఆఫీసు లోపలికి రాకుండా ప్రహరీ బయటే ఫోన్ ద్వారా గైడ్ చేస్తోన్న పరిస్థితి గమనించానని ప్రస్తావించారు. మారిన పరిస్థితిపై ప్రజల్లో ఇంకా అవగాహన రావాల్సి ఉందనిపించిందని మనసులోని మాట బయటపెట్టారు. ఈ మార్పు వెనుక అసలు కారణం బయటపెట్టారాయన. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాతి నుంచే ఈ పరిస్థితులు మారినట్లు ఆయన చెప్పుకొచ్చారు. . ఈ మధ్యకాలంలో ఆర్టీఏ ఆఫీసులపై ఏసీబీ దాడులు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో అక్కడ పని చేసే సిబ్బంది ఒళ్లు దగ్గర పెట్టుకుని పని చేస్తున్నట్లు పేర్కొన్నారు. వెహికిల్ చెక్ చేసిన తర్వాత వినియోగదారుల నుంచి ఏమీ తీసుకోవడానికి వాళ్లు సిద్ధంగా లేరని పేర్కొన్నారు. వినియోగదారుల పని తర్వాత మన వైపే చూడకుండా అధికారులు వెళ్లి పోతున్నారు.

# బెల్లంపల్లి రోడ్లకు మహర్ధశ

అదిలాబాద్, జూలై 5, నగరబాటతో నిర్మించిన రోడ్ల తర్వాత ఎంతో కాలానికి గానీ బెల్లంపల్లి మున్సిపల్ రహదారులకు మహర్ధశ వచ్చింది. గత వైఎస్సార్ ప్రభుత్వ హాయంలో బెల్లంపల్లిలో నగరబాట పథకంలో భాగంగా విశాలమైన రోడ్లకి అంకురార్పణ జరిగింది. 2004 సంవత్సరానికి ముందు నిర్మితమైన రోడ్ల తర్వాత ఇప్ప టి వరకు రహదారులు ప్రగతికి నోచుకోలేదు.బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో అప్పటి బెల్లంపల్లి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య హాయంలో రహదారుల దుస్థితి యధాతధంగానే ఉండిపోయింది. ఈ నేపద్యంలో మరోసారి కాంగ్రెస్ సాయంలోనే పురపాలక రోడ్లకు అదృష్టం వరించింది. రూ. 10. 10 కోట్లతో నిర్మించ తలపెట్టిన రహదారుల నిర్మాణ పనులకు బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ ఇటీవలనే శంకుస్థాపన చేసిన విషయం తెలిసిందే.బెల్లంపల్లి మున్సిపాలిటీలో రోజురోజుకు జనాభా ఘన నియంగా పెరుగుతోంది. అందుకు తగినట్టుగా ప్రజలకు రవాణా సౌకర్యం, ట్రాఫిక్ సమస్యలకి పరిష్కారం ఒక్కటే రహదారుల అభివృద్ధి చెంద డం. ఇప్పటికే దశాబ్దాల క్రితం నుంచి బెల్లంపల్లిలో రహదారులు అభివృద్ధి ఎక్కడ వేసి న గొంగళి అక్కడనే చందంగా ఉండిపోయింది. గతంతో పోలిస్తే పట్టణీకరణ మెరుగయింది.రహదారులు కూడా మునుపటి కంటే ప్రజలకు ఓ మేరకు సౌకర్యంగానే ఉన్నాయి. ప్రస్తుత ప్రజల అవసరాలకు తగినట్టుగా, పట్టణీకరణకు అనుగుణంగా రహదారులు మరింతగా అభివృద్ధి చెందడం అవసరం. పాత ఇరుకు రోడ్ల వల్ల వాహనాల రద్దీ బాగా పెరిగిపోయింది. ట్రాఫిక్ సమస్యల వల్ల ప్రజలు నిత్యం అసౌకర్యానికి గురవుతున్నారు.ఈ ప్రజల, పట్టణ ప్రజల తక్షణ సదుపాయాలతోపాటు భవిష్యత్తును దృష్టి లో పెట్టుకొని 4 ప్రధాన రోడ్ల వెడల్పు, కొత్త రోడ్ల నిర్మాణానికి అధికారులు శ్రీకారం చుడుతున్నారు.ఈ రోడ్ల లో 2 సీసీ రోడ్లు,2 బీ టీ రోడ్లు గా అభివృద్ధి ప్రణాళిక యాక్షన్ ప్లాన్ తయారయ్యిం ది. ఈ క్రమంలోనే టీ యూ ఎఫ్ ఐ డీ సీ నిధులు రూ. 10.10 కోట్లు నిధులు పట్టణ రోడ్ల అభివృద్ధి కోసం మంజూరు చేస్తూ ప్రభుత్వం జీవో జారీ చేసింది.నిర్దేశించిన నిర్మాణ ప్రతిపాదనల మేరకు పట్టణంలో సింగరేణి ఏరియా ఆసుపత్రి నుంచి కాంటా చౌరస్తా వరకు రోడ్డు వెడల్పు చేయడం తో పాటు 2 కిలోమీటర్ల మేర బీటీ రోడ్డు నిర్మించనున్నారు. ప్రస్తుతం ఉన్నదాదాపు 40 ఫీట్ల రోడ్డును 66 ఫీట్లు పెంచుతున్నారు. ఈ మేరకు మార్కింగ్ పనులు కూడా జరిగాయి. రూ 6.70 కోట్లతో బీటీ రోడ్డు, రూ. 2 కోట్లతో పాత జీఎం ఆఫీస్ మహాత్మగాంధీ చౌరస్తా నుంచి పోచమ్మ గుడి వరకు కిలోమీటర్ బీటీ రోడ్డు నిర్మాణం జరుగనుంది.ఈ మేరకు రోడ్డు వెడల్పు పనులు కూడా జరిగాయి. ప్రస్తుతం 15 ఫీట్లు ఉన్న ఈ రోడ్డును 30 ఫీట్ల వరకు వెడల్పు చేస్తున్నారు. కాంటా చౌరస్థా నుంచి కూరగాయల మార్కెట్, బెల్లంపల్లి బస్తి మీదుగా కిలో మీటరు పోచమ్మ దేవాలయం ప్రధాన రహదారి వరకు ప్రస్తుతం ఉన్న రోడ్డు 15 ఫీట్ల నుంచి 30 ఫీట్లు వెడల్పు చేసి కిలో మీటర్ సీసీ రోడ్డును రూ. 80 లక్షలతో నిర్మించనున్నారు. రోడ్డు పనులు కూడా కొలిక్కి వచ్చాయి. అదే విధంగా పాత బస్టాండ్ నుంచి శిశు మందిర్ స్కూల్ మీదుగా షంషీర్ నగర్ వరకు 700 మీటర్ల సీసీ రోడ్డును రూ. 60 లక్షల తో నిర్మాణం జరగనుంది. ప్రస్తుతం ఉన్న 15 ఫీట్లు ఉన్న రోడ్డును 30 ఫిట్ల వరకు వెడల్పు చేసి రోడ్డు నిర్మించనున్నారు. పట్టణంలో నూతనంగా చేపట్టనున్న విశాలమైన రహదాల నిర్మాణానికి ప్రజలు, వ్యాపారులు, ప్రజా ప్రతినిధులు సహకరించాలి. మున్సిపాలిటీ అభివృద్ధి ప్రతి ఒక్కరి భాగస్వామ్యం అవసరం. ఇరుకు రోడ్లు విశాలంగా అభివృద్ధి చెందితే బెల్లంపల్లి పట్టణ ప్రజల రవాణా కష్టాలు తొలగిపోతాయి.రోడ్డుకు అడ్డంగా ఉన్న సింగరేణి విద్యుత్ స్తంభా లు, ప్రహరీలు, ప్రభుత్వ విద్యుత్ స్తంభా లు, పెరిగిన చెట్ల విషయంపై ఆయా శాఖలకు ఇప్పటికే లేఖ లు రాశాం. శంకుస్థాపన జరిగిన రహదాల నిర్మాణ పను లు శీఘ్రగతిన చేపడతాయని కమిషనర్ తెలిపారు

# అనకాపల్లి జిల్లా కార్యాచరణ సమావేశం
## పాల్గొన్న మంత్రి కొల్లు రవీంద్ర

అనకాపల్లి పేదరికం లేని రాష్ట్రాన్ని సాకారం చేయడమే విజన్ 2047- పి4 కార్యక్రమం ప్రధాన లక్ష్యం అని మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. అనకాపల్లి కలక్టరేట్ సమావేశ మందిరంలో స్వర్ణంధ్ర 2047 కార్యక్రమం లో భాగంగా జిల్లా దార్శనికత కార్యాచరణ ప్రణాళిక పై జిల్లా స్థాయి కమిటీ సమావేశన్ని ప్రముఖ పారిశ్రామిక వేత్తలు, సీ ఎస్ ఆర్ ప్రతినిధులతో జిల్లా ఇంచార్జి మంత్రి రాష్ట్ర ఎక్సయిజ్ మారియు భూగర్భ గనుల శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి అనకాపల్లి లోకసభ సభ్యులు డాక్టర్ సీ ఎం రమేష్, జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ , యల మంచిలి, మాడుగుల శాసనసభ్యులు బండారు సత్యనారాయణ మూర్తి, సుందరాపు విజయ్ కుమార్, జిల్లా అధికారులు హాజరయ్యారు. ముందుగా జిల్లా ప్రణాళికాధికారి జి .రామారావు ప్రభుత్వ ప్రవేటు ప్రజల భాగస్వామ్యం (పి 4) పై పవర్ పాయింట్ ప్రెసెంటేషన్ ద్వారా ఇంచార్జ్ మంత్రి, కలక్టర్, ఎం పి, శాసనసభ్యులకు వివరించారు. ఈ సందర్బంగా ఇంచార్జి మంత్రి మాట్లాడుతూ - స్వర్ణాంధ్ర విజన్ 2047 కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గం, మండల స్థాయిలో విజన్ డాక్యుమెంట్స్ తయారు చేసుకోవాలని సూచించారు. జిల్లా, నియోజకవర్గాల వారీగా బంగారు కుటుంబాలను, మార్గదర్శులను గుర్తించాలని ముఖ్యమంత్రి సూచించారు. రాష్ట్ర ఆదాయం, కుటుంబ ఆదాయాల ఆధారంగా అభివృద్ధి ప్రణాళికలపై చర్చించుకున్నామన్నారు. ప్రత్యేకంగా వ్యవసాయం, సర్వీసు, ఇండస్ట్రీ రంగాల వారిగా అభివృద్ధి ప్రణాళికలు సిద్ధం చేసుకుంటున్నామన్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులను సమన్వయం చేసుకుంటూ ముందుకు వెళ్లాల్సిందిగా సీఎం చంద్రబాబు సూచించారని ఆయన పేర్కొన్నారు.

విశాఖ జిల్లా తలసరి ఆదాయ. రూ.4లక్షలుగా ఉంటే.. అనకాపల్లి తలసరి ఆదాయం కేవలం రూ.2లక్షలకు పరిమితం కావడం బాధాకరమని, ఇంత వ్యత్యాసం ఉండటం పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపి, ప్రణాళికలు సిద్ధం చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. పి 4 కార్యక్రమం ద్వారా పేదరికంలో ఉండే వారికి ప్రభుత్వం, ప్రైవేట్ భాగస్వామ్యంతో సమాజంలో ఆర్థిక అసమానతలు తగ్గించేందుకు చర్యలు తీసుకోబోతున్నామన్నారు. అనకాపల్లి జిల్లాలో 64,518 మంది బంగారు కుటుంబాలను గుర్తించగా, లక్ష మందికి పైగా కుటుంబ సభ్యులు ఉన్నారన్నారు. ప్రభుత్వ పథకాలతో పాటుగా ప్రైవేట్ వ్యక్తుల ప్రోత్సాహం ద్వారా ఆర్థికంగా ఎదిగేందుకు తోడ్పాటు అందించాల్సిన అవసరం ఉందన్నారు. విద్య, ఉద్యోగం, ఉపాధి రంగాల్లో తోడ్పాటు అందించడం ద్వారా మాత్రమే పేదరిక నిర్మూలన సాధ్యం అవుతుందన్నారు. అనకాపల్లి జిల్లాలో ఇప్పటి వరకు 2104 బంగారు కుటుంబాలు గుర్తించి 1700 కుటుంబాలను దత్తత తీసుకోవడం జరిగిందని తెలిపారు. చదువుతో పాటుగా ఆర్థిక తోడ్పాటు అందించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. ప్రపంచంలో ఎవరూ తీసుకొని వినూత్న కార్యక్రమం మన రాష్ట్రంలో రూపొందించామన్నారు. గతంలో జన్మ భూమి కార్యక్రమం ద్వారా గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాల కోసం దేశ విదేశాల నుండి వచ్చారని, ఇప్పుడు కూడా అదే స్ఫూర్తితో ఎన్నారై లను గుర్తించి పేదరికం పట్ల పోరాటం చేయాల్సిన అవసరం ఉందన్నారు. శాసనసభ్యుల ఆధ్వర్యంలో నియోజకవర్గాల వారీగా విజన్ డాక్యుమెంట్ సిద్ధం చేయాలని అధికారులను ఇంచార్జ్ మంత్రి ఆదేశించారు.

# పుస్తకాలతో రా'బడి'

నల్గొండ, జూలై 5, విద్యార్థులకు మంచి భవిష్యత్తును అందించాలన్న ఆకాంక్షతో వారి తల్లిదండ్రులు చదువు కోసం ఎంత ఖర్చు పెట్టడానికైనా వెనుకాడడం లేదు. ఈ నిర్ణయమే ప్రైవేటు పాఠశాలల రావడానికి రాజమార్గంగా మారింది. విద్యార్థుల తల్లిదండ్రులు ఓ వైపు ఫీజులు భారం మోస్తుండగా మరో వైపు వారిపై పుస్తకాల కొనుగోలు పేరుతో ఖర్చుల దరువు వాయిస్తున్నారు.తప్పనిసరిగా తమ పాఠశాలల్లోనే పుస్తకాలను కొనుగోలు చేయాలనే నిబంధన పెడుతుండడంతో తల్లిదండ్రులు చేసేదేమీ లేక అడిగినంత డబ్బులు చెల్లించి కొనాల్సిన పరిస్థితిలు ఏర్పడుతున్నాయి. ప్రైవేటు పాఠశాలల్లో పాఠ్యపుస్త కాలు, నోటు పుస్తకాలు, యూనిఫామ్స్ విక్రయించరాదని ప్రభుత్వ నిబంధనలు ఉన్న విద్యాశాఖ అధికారుల మామూళ్ల మత్తు కారణంగా వాటిని పట్టించుకునే నాథుడే లేకుండా పోయారు. దీంతో జిల్లాలో ప్రైవేట్ బడిలో పుస్తకాలు అమ్మకాల దందాను యథేచ్ఛగా కొనసాగుతుంది. ఇది చాలాదన్నట్టు యూనిఫాం, మెటీరియల్, షూస్, టై, బెల్ట్ దందా వేరే. దీంతో తల్లిదండ్రులకు పిల్లల చదువు పెను భారంగా మారింది. అంగడి సరుకుగా పాఠశాల విద్య : జిల్లాలోని పట్టణాలు, పలు గ్రామాలలో సేవ పేరుతో ప్రైవేటు పాఠశాలను స్థాపించి ఫీజుల పేరుతో లక్షల్లో డబ్బులు వసూలు చేస్తూ, విద్యను అంగడి సరుకుగా అమ్ముతున్నారు.దీనికి తోడు యాజమాన్యాలు పుస్తకాల దందా కొనసాగిస్తున్నాయి. ఖచ్చితంగా తాము సూచించిన చోటే పుస్తకాలు, నోటుబుక్స్ తీసుకోవాలని తల్లిదండ్రులపై ఒత్తిడి తెస్తున్నారు. మా వద్దే పుస్తకాలు కొనాలంటూ హుకుం జారి : ప్రతి ప్రైవేటు పాఠశాలలో పుస్తకాల అమ్మకం కోసం ఒక ప్రత్యేక గదిని ఏర్పాటు చేసి దానిలో పుస్తకాలను ఉంచి ఒక ఉపాధ్యాయున్నీ కేటాయించి యదేచ్ఛగా అమ్మకాలు కొనసాగిస్తున్నారు.మావద్ద పుస్తకాలు కొనాలని వేరే చోట తీసుకుంటే మాత్రం బాగుండదు అని తల్లిదండ్రులకు హుకుం జారీ చేసినట్లు తెలుస్తోంది. ఒక్కో పాఠశాల విద్యార్థుల నుండి పుస్తకాల పేరిట లక్షల రూపాయలు వసూలు చేస్తున్నట్టు తెలుస్తుంది. రూ. 3టి 5 వేల వరకు వసూళ్లు: ఎల్ కే జీ నుండి ఐదో తరగతి వరకు ప్రైవేటు పాఠశాలలు తమకు ఇష్టం వచ్చిన కంపెనీలకు చెందిన పుస్తకాలను ఎంపిక చేసుకొని వాటిని పాఠశాలలో అమ్ముతున్నట్లు విశ్వసనీయ సమాచారం.అయితే ఈ పుస్తకాలు ఆ పాఠశాలలో తప్ప మరి ఏ ఇతర పుస్తకాల దుకాణాలలో లభ్యం కానందున ఖచ్చితంగా వారు చెప్పిన రేట్ కి అదే పాఠశాలలో లేదా వారు ఏర్పాటు చేసిన దుకాణాలలో మాత్రమే కొనాల్సివస్తుంది. దీంతో ఆ పాఠశాలలో కేవలం పుస్తకాల పేరిట ఒక్కో విద్యార్థి నుంచి తరగతిని బట్టి 3టి5 వేల వరకు వసూలు చేస్తున్నట్లు తల్లిదండ్రుల ద్వారా తెలుస్తుంది.6 నుండి 10వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులకు కాంపిటీటివ్ ఎగ్జామ్స్ మెటీరియల్, నోటు పుస్తకాల పేరిట ఇదే దోపిడీ కొనసాగుతుంది. పుస్తకాలపై పాఠశాలల పేర్లు: జిల్లాలోని పలు పట్టణాలలో గల కార్పొరేట్, ఇతర పాఠశాలలు పాఠ్యపుస్తకాలు, ఇతర కాంపిటీటివ్ బుక్స్, నోటు పుస్తకాల మీద తమ పాఠశాల పేరును అచ్చు వేయించి వాటిని ఆయా పాఠశాలలో విద్యార్థులు వాడాలని ఆదేశిస్తున్నారు.దీంతో విద్యార్థుల తల్లిదండ్రులు నోటు పుస్తకాలను సైతం ఎక్కువ రేటు చెల్లించి అక్కడే కొనుగోలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. పెరుగుతున్న అదనపు భారం: పుస్తకాలతో పాటుగా షూస్, టై బెల్ట్ పేరున మరో రకమైన దందా నడుస్తుంది. ఆన్లైన్ యాప్స్, ఎగ్జామ్ ఫీజు పేరిట తల్లిదండ్రుల నుండి ప్రైవేట్ పాఠశాల యాజమాన్యాలు అందిన కాడికి డబ్బులు దండుకుంటున్నాయి. దీంతో వారిపై అదరపు ఆర్థిక భారం పడుతుంది.మొత్తానికి సేవ పేరిట ఏర్పాటు చేసిన ప్రైవేటు పాఠశాలలు నిలువు దోపిడీకి నిలువుటద్దాలుగా మారిపోయాయనడంలో ఎటువంటి సందేహం లేదని మేధావులు, విద్యార్థుల తల్లిదండ్రులు అంటున్నారు. విద్యాశాఖ అధికారులు మామూళ్ల మత్తులో మునిగిపోవడం వలననే ప్రైవేటు పాఠశాలల్లో పుస్తకాల దందా కొనసాగుతుందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

# సింహాచలంలో భక్తుల రద్దీ

విశాఖపట్నం విశాఖ సింహాచలం భక్త జనంతో కోలాహాలంగా మారింది. దక్షిణ భారత దేశంలో ప్రముఖ పుణ్యక్షే త్రంగా విరాజిల్లుతున్న సింహచలం శ్రీవరహా లక్ష్మీనృసింహ స్వామి ఆలయంలో భక్తుల కోలాహాలం నెలకొంది.సింహగిరి భక్తులతో శోభాయమానంగా నిలిచింది. భక్తుల హరి నామస్మరణతో సింహగిరి పులకరించింది. సింహాద్రినాధుడు జన్మనక్షత్రం స్వాతి పురస్కరించుకుని ప్రత్య క్షంగా పరోక్షంగా జంటలు స్వామి వారి స్వాతి హోమాన్ని వీక్షించా రు.ఆలయ అర్చకులు తెల్లవా రుజామునే సింహగిరిపై ప్రభాత ఆరాధానలు పూర్తిచేశారు. తదుపరి సుదర్శన స్వామిని ఆలయ మండపంలో ఆశీనులను చేసి ఒకవైపు సర్వాభరణాలతో గోవిందరాజు స్వామి,మరోవైపు శ్రీ సుదర్శన చక్ర పెరుమాళ్ ను వేద మంత్రాలతో మృధు మధుర మంగళ వాయిద్యాలు నడుమ శాస్త్రోక్తముగా ఆలయ స్థానాచార్య లు టి పి రాజగోపాల్ ఆధ్వర్యంలో ప్రధాన అర్చకులు శ్రీనివాసాచార్య లు పర్యవేక్షణలో ఆలయ అర్చక స్వాములు కలశారాధన, మండ పం, బింభారాధనలు పూర్తి చేశారు. దేవాదాయ శాఖ కమిషనర్ రామచంద్ర మోహన్ స్వామి వారి స్వాతి హోమం లో పాల్గొని స్వామిని సేవించారు. అనంతరం భక్తులచే నృసింహ స్వామి అష్టోత్తర శతనామావళి పూజ చేయించారు. సింహాద్రినాధుడునకు భక్తులు పూజలు గావించారు. ఇక అగ్ని ప్రతిష్టాపన, పంచ శుక్తాలు, నృసింహ సుదర్శన మూలమంత్రాలు అవహనం గావించారు. మహా పూర్ణాహుతి పూర్తి చేసి కలశతో ఆలయ ప్రదక్షిణ గావించారు. అందులో పవిత్ర జలాలను భక్తులకు ప్రోక్షణ గావించారు. భక్తులకు వేదపండితుల ఆశీర్వాదం అందజేసి యజ్ఞప్రసాద వితరణ అనంతరం భక్తులంతా సింహాద్రినాధుడు ను దర్శించుకుని సేవించుకున్నారు.

# ఇంత అధ్వాన్నంగా రోడ్డుంటే ఏం చేస్తున్నారు?

**బావూపేట రహదారిపై మోకాళ్ల లోతు నీటి నిల్వ**
**కరీంనగర్ సిరిసిల్ల వెళ్లే ప్రయాణీకుల తీవ్ర అవస్థలు**
**అటుగా వెళుతున్న కేంద్ర మంత్రి బండి సంజయ్ రోడ్డు దుస్థితిపై ఆరా**
**గత కొద్దిరోజులుగా ఇదే పరిస్థితి నెలకొందని వాపోయిన స్థానికులు, వాహనదారులు**
**వరుస ప్రమాదాలు జరుగుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని ఆవేదన**
**వెంటనే జిల్లా కలెక్టర్, ఆర్ అండ్ బి అధికారులకు ఫోన్ చేసి కేంద్ర మంత్రి**
**తక్షణమే రహదారిని బాగుచేయాలని ఆదేశం**



కరీంనగర్ అధికారిక కార్యక్రమాల్లో భాగంగా కరీంనగర్ నుండి సిరిసిల్ల జిల్లాకు వెళుతున్న కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ మార్గమధ్యలో బావూపేట రహదారిపై మోకాళ్ల లోతు నీళ్లుండటాన్ని చూసి బండి దిగారు. ఆ నీటిలో ప్రయాణం చేస్తూ అనేక ఇబ్బందులు పడుతున్న వాహనదారులను, ప్రయాణీకులను చూశారు. కేంద్ర మంత్రి ఆగడంతో స్థానికులు ఆయన వద్దకు రావడంతో ఈ నీళ్లు ఎప్పటి నుండి ఉన్నాయి? అధికారుల దృష్టికి తీసుకురాలేదా? అని అడిగారు. గత 15 రోజులుగా రహదారిపై మోకాళ్ల లోతు నీళ్లు నిల్వ ఉన్నాయని, అధికారుల దృష్టికి తీసుకుపోయినా ఫలితం లేదని స్థానికులు వాపోయారు. ఈ నీటిలో ప్రయాణం చేయడంవల్ల భారీగా ట్రాఫిక్ జాం అవుతోందని, వరుస ప్రమాదాలు జరుగుతున్నాయని వివరించారు. నిన్ననే మూడు ఆటోలు బోల్తా పడ్డాయని, అందులో ప్రయాణిస్తున్న వారు గాయాలతో బయటపడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. కొంచెం వాన కురిసినా ఈ రహదారిపై మోకాళ్ల లోతు నీళ్లు నిల్వ ఉంటున్నాయని చెప్పారు. ఇంత జరుగుతున్నా తన దృష్టికి ఎందుకు తీసుకురాలేదని, స్థానిక నేతలు అధికారులపై ఎందుకు ఒత్తిడి తేలేదని అసహనం వ్యక్తం చేసిన కేంద్ర మంత్రి బండి సంజయ్ వెంటనే ఆర్ అండ్ బి ఉన్నతాధికారులకు ఫోన్ చేసి ప్రజలు ఇంతగా ఇబ్బంది పడుతున్నా ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు. తగిన నిధులు లేవని జవాబివ్వడంతో వెంటనే జిల్లా కలెక్టర్ పమేలా సత్పతికి ఫోన్ చేసి తక్షణమే బావూపేట రహదారిని బాగు చేయాలని, ప్రయాణీకుల రాకపోకలకు ఇబ్బంది రాకుండా యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని కోరారు. సానుకూలంగా స్పందించిన జిల్లా కలెక్టర్ ఆ మేరకు చర్యలు తీసుకుంటానని పేర్కొన్నారు.



# నాలుగేళ్ల చిన్నారిపై వీధి కుక్క దాడి తీవ్రగాయాలు



సత్తనపల్లి పట్టణంలోని 12 వార్డు, రఘురాం నగర్ నందు, వీధి కుక్కలు హల్ చేస్తున్నాయి. తాజాగా దేశినేని అశోక్ (4) అనే బాలుడి పై కుక్క దాడి చేసింది. ఘటనలో ఆరు గాట్లు పడ్డాయి. బాలుడి కేకలకు స్థానికులు అప్రమత్తమై కుక్కను తరిమి కొట్టారు. చికిత్స కొరకు బాలుడిని స్థానిక ఏరియా ఆసుపత్రికి తరలించారు. స్థానిక ఏరియా వైద్యశాలలో బాలుడికి చికిత్స అందిస్తున్నారు. బాలుడికి ప్రాణాపాయం తప్పింది. మున్సిపాలిటీ సిబ్బందికి ఎన్ని సార్లు చెప్పినా పట్టించుకోవడంలేదని స్థానికులు వాపోతున్నారు.

రోడ్డుపై ద్విచక్ర వాహనాలు వెళ్తున్న కుక్కలు వాహనదారులు వెంట పడుతున్నాయని స్థానికులు వాపోతున్నారు.

# ఆగి ఉన్న లారీని ఢీకొన్న ప్రైవేట్ కంపెనీ బస్సు




రేణిగుంట ఆగి వున్న లారీని ఒక ప్రైవేట్ కంపేనీ బస్సు ఢీకొట్టింది. ఘటనలో ఒకరు మృతి చెందారు. పదకొండు మందికి గాయాలు అయ్యాయి. రేణిగుంట నారాయణ కళాశాల సమీపంలో ఘటన జరిగింది. మృతురాలు అమర్ రాజా కంపెనీలో విధులు నిర్వహిస్తున్న ఉషా మహాలక్ష్మి (25)గా గుర్తించారు. గాయపడిన క్షతగాత్రులను అమరాజ హాస్పిటల్ కు తరలించి వైద్య చికిత్స అందిస్తున్నారు. రేణిగుంట ఎస్సై అరుణ్ కుమార్ రెడ్డి ప్రమాద ఘటనపై కేసు నమోదు చేసారు.

# మంత్రి సీతక్క కు మావోయిస్టు పార్టీ మరో సంచలన లేఖ

వరంగల్ జూలై 5 : మంత్రి సీతక్క కు వార్నింగ్ ఇస్తూ వారం క్రితం మావోయిస్టులు విడుదల చేసిన లేఖ విపరీతంగా వైరల్ అయిన సంగతి తెలిసిందే. అయితే, ఈ లేఖలోని అంశాలపై ప్రస్తుతం విశ్లేషకులు పలు సందేహాలను వ్యక్తం చేస్తున్నారు. తాజాగా, మావోయిస్టు పార్టీ ఆ లేఖ మేం రాయలేదంటూ మరో సంచలన లేఖ విడుదల చేయడమే కారణం.

# మోదీ కానుకగా.....20 వేల సైకిళ్ల పంపిణీ చేయనున్న కేంద్ర మంత్రి బండి సంజయ్



ఈనెల 11న కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ పుట్టిన రోజు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో ప్రభుత్వ పాఠశాలలు, రెసిడెన్సియల్ స్కూళ్లలో చదివే టెన్త్ క్లాస్ విద్యార్థినీ, విద్యార్థులతోపాటు భారీ ఎత్తున సైకిళ్లను పంపిణీ చేయనున్నారు. తన పార్లమెంట్ పరిధిలోని జిల్లాల వారీగా చూస్తే.... కరీంనగర్ జిల్లాలో పదో తరగతి చదువుకునే బాలబాలికలు 3096 మంది ఉన్నారు. రాజన్న సిరిసిల్లలో 3841, జగిత్యాల జిల్లాలో 1137, సిద్దిపేటలో 783, హన్మకొండ జిల్లాలో 491 మంది వెరసి 9348 మంది బాలబాలికలు టెన్త్ క్లాస్ అభ్యసిస్తున్నారు. అట్లాగే కరీంనగర్ కార్పొరేషన్ పరిధిలో 66 డివిజన్లు ఉన్నాయి. ఒక్కో డివిజన్ కు 50 చొప్పున సైకిళ్లను పంపిణీ చేయనున్నారు. వీటితోపాటు ఒక్కో మండలానికి వంద చొప్పున సైకిళ్లను అదనంగా పంపిణీ చేస్తారు. అట్లాగే హుజూరాబాద్, జమ్మికుంట, హుస్నాబాద్, సిరిసిల్ల, వేములవాడ, చొప్పదండి, కొత్తపల్లి మున్సిపాలిటీల పరిధిలో ఒక్కో వార్డుకు 50కి చొప్పున పంపిణీ చేస్తారు. ఇక గ్రామ పంచాయతీల వారీగా 10 నుండి 25 సైకిళ్ల చొప్పున పంపిణీ చేయనున్నారు. వెరసి తన కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో 20 వేల సైకిళ్లను దశలవారీగా పంపిణీ చేసేందుకు సిద్ధమయ్యారు. ఈ మేరకు సైకిళ్ల తయారీలో పేరుగాంచిన ప్రముఖ సంస్థకు నెల రోజుల క్రితమే ఆర్డర్ కూడా ఇచ్చారు. ఇప్పటికే 5 వేల సైకిళ్లు కరీంనగర్ కు వచ్చాయి. తొలి దశలో ఐదు వేల సైకిళ్లను ఈనెల 8 లేదా 9వ తేదీన పంపిణీ చేసేందుకు బండి సంజయ్ సిద్ధమయ్యారు. మిగిలిన సైకిళ్లు కూడా వచ్చిన వెంటనే అసెంబ్లీ నియోజకవర్గాల, మండలాల వారీగా పంపిణీ చేయనున్నారు. ఇక సైకిళ్ల ఖర్చు వివరాలకు వస్తే ఒక్కో సైకిల్ ను రూ.5, 300ల చొప్పున కొనుగోలు చేస్తున్నారు. సైకిల్ రాడ్ కు ఒకవైపు ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఇంకోవైపు బండి సంజయ్ ఫోటోను ముద్రించనున్నారు.టెన్త్ విద్యార్థులకే ఎందుకంటే.... ప్రభుత్వ స్కూళ్లలో చదువుకునే పిల్లలు పేద కుటుంబం నుండి వచ్చిన వాళ్లే ఉంటారనే విషయం తెలిసిందే. తమ ఇంటి నుండి స్కూల్ దాకా వెళ్లడానికి తగిన రవాణా సౌకర్యాల్లేక, ఆటోలు, బస్సులు వెళ్లే స్థోమత లేక ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా టెన్త్ క్లాస్ విషయానికొచ్చే సరికి స్కూల్ వేళలు ముగిసిన తరువాత స్పెషల్ క్లాస్ లకు హాజరు కావాల్సి ఉంటుంది. దీనివల్ల పొద్దుపోయేదాకా స్కూళ్లోనే ఉండాల్సి వస్తుంది. దీనిని దృష్టిలో ఉంచుకుని టెన్త్ బాలబాలికలకు రవాణా ఇబ్బంది ఉండకూడదనే సదుద్దేశంతో బండి సంజయ్ కుమార్ ప్రధాని మోదీ కానుకగా సైకిళ్లను పంపిణీ చేయనుండటం విశేషం.

# ఈ నెల 12న ఉస్మానియా యూనివర్సిటీకి రానున్నభారత ప్రధాన న్యాయమూర్తి

హైదరాబాద్ జూలై 5 భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్ ఈ నెల 12న ఉస్మానియా యూనివర్సిటీకి రానున్నారు. మధ్యాహ్నం మూడున్నర గంటలకు ఠాగూర్ ఆడిటోరియంలో నిర్వహించనున్న కార్యక్రమంలో "భారత రాజ్యాంగం: డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సహకారం" అనే అంశంపై ఆయన ప్రసంగించనున్నారు. విద్యార్థులకు రాజ్యాంగంలోని కీలకమైన అంశాలను అవగాహన చేసుకునేందుకు ఈ ఉపన్యాసం తోడ్పడుతుందని అధికారులు అభిప్రాయపడ్డారు.

# కెటిఆర్ నాయకత్వాన్ని ఆయన చెల్లెలే అంగికరించట్లేదు



హైదరాబాద్ జూలై 5 బిఆర్ఎస్ పార్టీ ఇప్పటికే చచ్చిపోయిందని మంత్రి సీతక్క ఎద్దేవా చేశారు. కెటిఆర్ నాయకత్వాన్ని ఆయన చెల్లెలే అంగికరించట్లేదని, కెటిఆర్ తమ నాయకుడే కాదని బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత ఇంటర్వ్యూలో చెప్పిందని సీతక్క పేర్కొన్నారు.అసెంబ్లీలో చర్చకు రావాలని తమ సిఎం రేవంత్ రెడ్డి అన్నారని తెలిపారు. సిఎం రేవంత్ రెడ్డి విసిరిన సవాల్ బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ కు అర్థం కానట్లుందని అన్నారు. ఆమె మీడియాతో మాట్లాడుతూ.. రేవంత్ రెడ్డి సవాల్ విసిరింది కెటిఆర్ కాదని, మాజీ సిఎం కెసిఆర్ కు అని తెలియజేశారు.

## బాలికల గురుకుల పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



హుస్నాబాద్ మండలంలోని పోతారం ఎస్ గ్రామ పరిధిలోగల మహాత్మ జ్యోతిబాపూలే తెలంగాణ బిసి బాలికల గురుకుల పాఠశాల ను జిల్లా కలెక్టర్ కె. హైమావతి ఆకస్మికంగా పరిశీలించారు.
వంట గదిని పరిశీలిస్తూ కామన్ డైట్ మెనూ పాటించాలని రుచికరమైన ఆహారాన్ని మంచి చదువును అందించాలని బాలికల భద్రత అతి ముఖ్యమని ప్రిన్సిపల్ నీ ఆదేశించారు.

## న్యాయమూర్తి పై ట్రోలింగ్ తగదు

సోషల్ మీడియా వేదికగా హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కె.శ్రీనివాసరెడ్డిని ట్రోల్ చేయడాన్ని ఎ.పి. హైకోర్టు న్యాయవాదుల సంఘం ఖండించింది. ఓ కేసులో ఉత్తర్వులు వెలువరించిన అనంతరం ఆయనను లక్ష్యంగా చేసుకుని సామజిక మాధ్యమాలలో... న్యాయమూర్తిపై ట్రోల్స్.. న్యాయ వ్యవస్థపై దాడేననీ చిదంబరం పేర్కొన్నారు.జస్టిస్ శ్రీనివాసరెడ్డిపై విమర్శలను ఎపి హైకోర్టు న్యాయవాదుల సంఘం అధ్యక్షులు కలిగినీడి ఖండించారు. సోషల్ మీడియా వేదికగా హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కె.శ్రీనివాసరెడ్డిని ట్రోల్ చేయడాన్ని హైకోర్టు న్యాయవాదుల సంఘం ఖండించింది. ఓ కేసులో ఉత్తర్వులు వెలువరించిన అనంతరం ఆయనను లక్ష్యంగా చేసుకుని సామజిక మాధ్యమాలలో తప్పుడు ప్రచారం చేయడంపట్ల తీవ్ర ఆవేదన వ్యక్తం చేసింది. ఇలాంటి చర్యలు వ్యక్తిగతంగా న్యాయమూర్తి ప్రతిష్ఠను దెబ్బతీయడమే కాకుండా న్యాయవ్యవస్థ పునాదులను, న్యాయపాలనను కదిలిస్తాయని పేర్కొంది. న్యాయమూర్తులు భయం, పక్షపాతం లేకుండా తమ రాజ్యాంగ విధులు నిర్వర్తించాలని భావిస్తామని, అలాంటివారిని అపఖ్యాతి పాల్జేయడం ఆమోదయోగ్యం కాదని తెలిపింది. దీనిని న్యాయవ్యవస్థపై ప్రత్యక్షదాడిగా భావించాలని సంఘం పేర్కొంది. న్యాయమూర్తులు ఇచ్చే తీర్పులపై ఏమైనా అభ్యంతరాలు ఉంటే చట్టపరమైన మార్గాల ద్వారా పరిష్కరించుకోవాలని, పరువుకు భంగం కలిగించేలా వ్యాఖ్యలు చేయడం సరికాదని తెలిపింది. న్యాయమూర్తిపై ట్రోల్స్ చేసిన వారిని గుర్తించి అధికారులు చర్యలు తీసుకోవాలని కోరింది. ఈ మేరకు హైకోర్టు న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు కలిగినీడి చిదంబరం, ఉపాధ్యక్షుడు కేవీ రఘువీర్, ప్రధాన కార్యదర్శి సి. సుబోధ్ ఓ ప్రకటన విడుదల చేశారు.

# కేటీఆర్ కు కౌంటర్ ఇచ్చిన రైతు కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి.

మీరు తెచ్చిన దరిద్రపు ధరని వల్ల 30 లక్షల కుటుంబాలు భూమి హక్కు ఉండి కూడా పట్టాలు ఇవ్వక వివిద సమస్యల వల్ల అనేక రకాలుగా నష్టపోయారు.
అప్పట్లో కెసిఆర్ గారు రెవెన్యూ శాఖ నిర్వహిస్తున్న సమయంలో భూదాన బోర్డును రద్దు చేసి అర్ధ రాత్రి దర్వాజలు ఇరగ్గొట్టి దస్త్రాలు ఎత్తుకెళ్లారు.
ఇందిరా గాంధీ పేదలకు అసైన్డ్ చేసిన భూములను రియల్ ఎస్టేట్ వాళ్ళకు వేలం వేసి అమ్మిన ఘనత కెసిఆర్ ది.
IT శాఖ మంత్రిగా KTR ఒక దివాళా తీసిన అమెరికా QUANTELA అనే కంపెనీకు తెలంగాణ రైతాంగ భూముల వివరాలన్నీ వారికి అప్పచెప్పినరు.
రైతు బ్యాంకు ఖాతా నంబరు, ఆధార్ కార్డు వివరాలు వాళ్ళకు ఇచ్చినరు.
30 లక్షల రైతుల కుటుంబాల జీవితాలను విదేశీ కంపెనీ చేతిలో పెట్టి, రైతుల జీవితాలతో ఆడుకున్న ఘనత కెసిఆర్ ది.
రెవెన్యూ శాఖ నిర్వహించి రైతులను నమ్మించిన KCR మరియు IT శాఖ మంత్రిగా రైతులను మోసం చేసిన %ఖు=% ఇద్దరూ నేరస్తులే.
ఖమ్మం జిల్లాలో మిర్చి రైతులు మార్కెట్లో న్యాయ మైన ధర ఇవ్వలేదని గట్టిగా అడిగినందుకు ఆ రైతులకు బేడీలు వేయడం అప్పటి %ఖజ=% ప్రభుత్వ నిర్వాకం.
ఇప్పుడు KTR ఈ రోజు రైతులపై నటిస్తున్న కపట ప్రేమ ఆశ్చర్యకరమైనది.

## తన పుట్టిన రోజుకు సంబంధించి జగ్గారెడ్డి కీలక నిర్ణయం

### సిగాచి పరిశ్రమ ప్రమాదం నేపధ్యం లో తన పుట్టిన రోజు వేడుకలకు దూరం కాంగ్రెస్ కార్యకర్తలు, నా అభిమానులు ఎవరూ కూడా నా బర్త్ డే వేడుకలు జరపొద్దు ఎక్కడా ఫ్లెక్సీలు పెట్టొద్దని' సూచించిన జగ్గారెడ్డి

హైదరాబాద్ జులై 5 టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి తన పుట్టిన రోజుకు సంబంధించి కీలక నిర్ణయం తీసుకున్నారు. ఈ ఏడాది తన పుట్టిన రోజు వేడుకలకు దూరంగా ఉండాలని నిర్ణయించారు జగ్గారెడ్డి. ఈనెల 7న జగ్గారెడ్డి, ఆయన కూతురు జయారెడ్డి పుట్టిన రోజు. ప్రతీ ఏటా వీరి బర్త్‌డే సెలబ్రేషన్స్‌ను కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకుల ఆధ్వర్యంగా ఘనంగా నిర్వహించుకుంటారు. అయితే పాశమైలారం సిగాచి పరిశ్రమలో జరిగిన ప్రమాదంలో 39 మంది కార్మికులు మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ విషాద ఘటన నేపథ్యంలో పుట్టిన రోజు వేడుకలకు దూరంగా ఉండాలని ఆయన నిర్ణయించారు.సంగారెడ్డి జిల్లాలో ప్రమాదం జరగడంతో జిల్లా అధికార యంత్రాంగం అంతా సహాయక చర్యల్లో నిమగ్నమైందని.. ఇంకా కొంతమంది ఆచూకీ తెలియడం లేదని... ప్రస్తుత ఈ విషాద సమయంలో తన పుట్టినరోజు వేడుకలు జరపడం సరైనది కాదంటూ టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ తెలిపారు. 'కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు, నా అభిమానులు ఎవరూ కూడా నా బర్త్ డే వేడుకలు జరపొద్దు. ఎక్కడా ఫ్లెక్సీలు పెట్టొద్దని' జగ్గారెడ్డి సూచించారు.

## ప్రభుత్వం వెంటనే స్మార్ట్ మీటర్లను రద్దు చేయాలి సిపిఐ పల్నాడు జిల్లా సహాయ కార్యదర్శి కాసా రాంబాబు డిమాండ్




నరసరావుపేట, సిపిఐ రాష్ట్ర సమితి పిలుపుమేరకు శనివారం పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేట పట్టణంలోని విద్యుత్ కార్యాలయం వద్ద సిపిఐ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా సిపి పల్నాడు జిల్లా సహాయ కార్యదర్శి కాసా రాంబాబు మాట్లాడుతూ, రాష్ట్రంలో విద్యుత్ ఛార్జీల పెంపు, స్మార్ట్ మీటర్ల అమలు, అదానీ ఒప్పందాలపై సిపిఐ తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేసింది. రాష్ట్రవ్యాప్తంగా విద్యుత్ శాఖ కార్యాలయాల వద్ద నిరసన తెలిపారు. ఆయన మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం ప్రజలపై విద్యుత్ భారాలు మోపుతోందని ఆరోపించారు. రాష్ట్రంలో విద్యుత్ సర్దుబాటు ఛార్జీల పేరిట ఇప్పటికే రూ.15,485 కోట్ల భారం ప్రజలపై పడిందని చెప్పారు. గృహ వినియోగదారులకు బలవంతంగా స్మార్ట్ మీటర్లు అమర్చేందుకు ప్రభుత్వం కుట్రపూరితంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. అంతేకాదు, గత ప్రభుత్వం అదానీతో కుదుర్చుకున్న సోలార్ విద్యుత్ ఒప్పందాలను కూడా రద్దు చేయకపోవడం ప్రజలపై మరింత భారం మోపుతుందన్నారు. గతంలో ప్రతిపక్ష నేతగా చంద్రబాబు నాయుడు ఈ విద్యుత్ చార్జీల పెంపును, స్మార్ట్ మీటర్ల అమలను తీవ్రంగా వ్యతిరేకించారని, అవసరమైతే వాటిని పగలగొట్టాలని కూడా అన్నారు అని గుర్తుచేశారు. కానీ ప్రస్తుతం సీఎం అయిన చంద్రబాబు నాయుడు ఏడాదిలోనే నాలుగు సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచారని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఇలాంటి ప్రజా వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. విద్యుత్ పెనుభారాలపై అన్ని వర్గాల ప్రజలు, ప్రజా సంఘాలు, రాజకీయ పార్టీల ప్రతినిధులు ఈ నిరసనల్లో భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఏరియా కార్యదర్శి చక్రవర్ణ సత్యనారాయణ రాజు, సిపిఐ ఏరియా కార్యవర్గ సభ్యులు రోడ్డ అంజిరెడ్డి, సిపిఐ నాయకులు చిట్యాల శ్రీనివాస్ రెడ్డి, ప్రసాదు, అబ్రహం, కోటి, విజయ, రమేషు, రాజు, గాదకుమారి, సిహెచ్ నాగేశ్వరావు, కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

# పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం -ఎమ్మెల్యే కోట్ల



బేతంచర్ల: రాష్ట్ర ప్రజలకు సంక్షేమ ఫలాలు అందించడమే ప్రభుత్వం ధ్యేయమని డోన్ నియోజకవర్గ ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి,అన్నారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా శనివారం మండల పరిధిలోని బుగ్గానపల్లె,బుగానపల్లె తాండ,సిమెంట్ నగర్ గ్రామాలలో ఆయన పర్యటించారు. ఆయనతోపాటు మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ,కూటమి నాయకులు సందర్శించి ఇంటింటి పర్యటన చేపట్టారు.కాలనీలలోని ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం సిమెంట్ నగర్ లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ బేతంచర్ల మండలానికి త్రాగునీరు ఇబ్బందులు లేకుండా చూస్తామని అలాగే గత ప్రభుత్వంలో పాణ్యం సిమెంట్ ఫ్యాక్టరీ మూతపడడంతో మా ప్రభుత్వం వచ్చిన తర్వాత మేము యాజమాన్యంతో మాట్లాడి మళ్లీ పున:ప్రారంభించమన్నారు.అలాగే మండలానికి జల జీవన్ మిషన్ అమృ2.0 రోడ్ల అభివృద్ధి కొరకు 200 కోట్లు మంజూరైనట్లు ఆయన తెలిపారు.అనంతరం బేతంచర్ల పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాలను తనకి నిర్వహించారు.కాన్పుల వార్డులోని గర్భిణులను బాలింతలను వారికి అందుతున్న సేవల గురించి అడిగి తెలుసుకున్నారు.వైద్య సేవలు సక్రమంగా అందేలాగా చూడాలని డాక్టర్లకు సూచించారు.కార్యక్రమంలోనాయకులు ఎల్లనాగయ్య,బుగ్గన ప్రసన్న లక్ష్మి,పోలూరు రాఘవరెడ్డి,భీమేశ్వర్ రెడ్డి,పాల శేఖర్,గ్రామాల నాయకులుసతీష్,శ్రీధర్,సుమంత్,చంద్ర,బాలాజీచిన్నరాముడు,వాసు,సుభాన్,సురేష్,రాజేష్,నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మొక్కలు నాటిన మండల టిడిపి అధ్యక్షుడు మూలే రామేశ్వర్ రెడ్డి..

.కొలిమిగుండ్ల జూలై 5 కొలిమిగుండ్ల మండలంలోని గోరుమానుపల్లి గ్రామంలో రోడ్లు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి జన్మదిన వేడుకలను మండల టిడిపి అధ్యక్షుడు మూలే రామేశ్వర్ రెడ్డి టిడిపి నాయకులు కార్యకర్తలు కలిసి శనివారం నాడు ఘనంగా నిర్వహించారు. మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి జన్మదిన వేడుకలు సందర్భంగా గ్రామంలో మండల టిడిపి అధ్యక్షుడు మూలే రామేశ్వర్ రెడ్డి మొక్కలను నాటారు.

# దమ్ముంటే రేవంత్ రెడ్డి రాజీనామా చేసి..బీసీ నీ సీఎం చేయండి

×నేను బిజెపి అధ్యక్షపదవికి రాజీనామా చేసి బిసి ని అధ్యక్షున్ని చేస్తా

×బీసీ రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్ బీసీ లను మోసం చేసింది

×ప్రజా సమస్యలే మా ప్రధాన ఏజెండా

×ంఎఅఅ అంటే ఆల్ ఇండియా ఛీటింగ్ కమిటి అన్నట్టుగా వ్యవహరిస్తోంది కాంగ్రెస్.

×సమర భేరి" సభలో మోదీ,బిజెపి, ఆర్ఎస్ఎస్‌ను విమర్శించడమే తప్పమాట్లాదిండి ఏమిలేదు

× ఆపరేషన్ సిందూర్ విషయంలో భారత సైనికుల త్యాగాలను కించపరిచేలా మాట్లాడే వాళ్లు ప్రజల క్షమాపణ చెప్పాలి.

× మతపరమైన రిజర్వేషన్స్ కు బిజెపి వ్యతిరేకం

× కేంద్ర ప్రభుత్వ నిధులపై కాంగ్రెస్ చర్చకు సిద్ధమా..?



**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి:** జూలై 5 మామూలు కార్యకర్తగా పార్టీలో పనిచేస్తూ, సైకిళ్లపై తిరుగుతూ పోస్టర్లు అంటించడం, బ్యానర్లు వేయడం, బూత్ ఏజెంట్‌గా పార్టీ కోసం నిబద్ధతతో పనిచేయడం ద్వారా నా రాజకీయ ప్రయాణం బిజెపిలో ప్రారంభమైందన్నారు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రామచంద్రరావు. బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్. రాంచందర్ రావు బాధ్యతలు స్వీకరించిన అనంతరం మీడియాతో మాట్లాడారు.విద్యార్థి పరిషత్‌లో ఉన్న సమయంలో ప్రారంభించిన ఉద్యమ స్వభావం, బిజెపిలో కొనసాగించాను.దేశంలో సొంత మెజార్టీతో బిజెపి ప్రభుత్వం 13 రాష్ట్రాల్లో అధికారంలో ఉంది. మరికొన్ని రాష్ట్రాల్లో ఎన్డీయే కూటమి ద్వారా అధికారంలో ఉంది.ఇటువంటి బలమైన పార్టీలో సాధారణ కార్యకర్తగా ఉన్న నాకు, పార్టీ అధిష్టానం నమ్మకంతో రాష్ట్ర అధ్యక్ష బాధ్యతను అప్పజెప్పడం, నేను పనిచేసిన కృషికి గుర్తింపుగా భావిస్తున్నాను.బిజెపి అంటే కార్యకర్తల పార్టీ. ఈ రోజు తెలంగాణలో 40 లక్షల మంది కార్యకర్తలు బూత్ స్థాయిలో అహర్నిశలు పనిచేస్తున్నారు.బిజెపి బలోపేతం వెనుక వేలాది మంది కార్యకర్తల త్యాగాలు ఉన్నాయి. వారి ప్రాణత్యాగాలే బిజెపిని 14 కోట్ల సభ్యత్వంతో ప్రపంచంలో అతిపెద్ద పార్టీగా అవతరించిందన్నారు.నేను కూడా ఒక కార్యకర్తగా అహోరాత్రులు పార్టీ కోసం కృషి చేశాను. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ? బీఆర్ఎస్ పార్టీలు రెండు విఫలమైన ప్రభుత్వాలు.ఈ రోజు తెలంగాణ ప్రజలు బిజెపిని అధికారంలోకి తీసుకురావాలని కోరుకుంటున్నారు. ప్రజలు బిజెపికి ఒక అవకాశం ఇవ్వాలనే భావనతో ఎదురుచూస్తున్నారు.గత ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ప్రజలను మభ్యపెట్టే హామీలు ఇచ్చింది. రైతులు, మహిళలు, విద్యార్థులకు అనేక రకాల హామీలు ఇచ్చింది. కానీ అధికారంలోకి వచ్చిన తర్వాత, "డబ్బుల్లేవు... ప్రభుత్వం భిక్షాటన స్థితిలో ఉంది... ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేకపోతున్నాం అని ఏడుస్తోందని ఎద్దేవా చేసారు..రాష్ట్రంలో ఇలాంటి పరిస్థితులు ఉన్నప్పటికీ.. కాంగ్రెస్ పార్టీ హామీలు ఎలా ఇచ్చింది... ఇది ప్రజలను మోసం చేసే ఆలోచనే. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6 గ్యారంటీలు, 420 హామీలు ఇచ్చి ఇవాటిలో ఏవీ అమలు చేయలేదు.రైతుల రుణ మాఫీను పూర్తిగా చేయకుండా మధ్యలో నిలిపివేశారు. రైతు భరోసా పేరుతో రూ. 15 వేలు ఇస్తామని చెప్పి రూ. 12 వేలకు తగ్గించారు. ఇప్పటివరకు రెండు దఫాలు మోసం చేశారు. మళ్లీ సర్పంచ్ ఎన్నికలు వస్తున్నాయని హడావుడిగా రూ. 6 వేలు చొప్పున మాత్రమే రైతు భరోసా ఇచ్చి చేతులు దులుపుకున్నారు.రైతులను మోసం చేస్తే, దగా చేస్తే కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు తగిన గుణపాఠం చెబుతారు.బిజెపి పట్ల ప్రజల్లో ఆదరణ పెరుగుతోందని తెలుసుకున్న కాంగ్రెస్ తప్పుడు ప్రచారం చేస్తోంది."తెలంగాణలో యూరియా లేదంటూ" దుష్ప్రచారం చేస్తున్నారు.యూరియా కొరత యూపీఏ ప్రభుత్వంలోనే వచ్చింది. ఆ సమయంలో యూరియాకు రైతులు షాపుల ముందు క్యూలలో నిలబడాల్సి వచ్చేది. యూరియా దొరక్క రైతులు ఆత్మహత్యలకు పాల్పడిన ఘటనలు జరిగాయి.కానీ ఇప్పుడు మోదీ ప్రభుత్వం తెలంగాణకు అవసరమైన మేరకు 12 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను సరఫరా చేసింది. అదనంగా 2 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను మంజూరు చేసింది.కేంద్రం పంపిన యూరియాను సకాలంలో సరఫరా చేయలేని కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇబ్బందులు కలిగిస్తోంది. ఆ యూరియాను ఏమయ్యిందో చెప్పాలి. యూరియా సరఫరా విషయంలో బిజెపి చర్చకు సిద్ధంగా ఉంది. మరి కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధమా..?గ్రెస్ నిర్వహించిన "సామాజిక న్యాయ సమర భేరి" సభలో మోదీ గారు, బిజెపి, ఆర్ఎస్ఎస్‌ను విమర్శించడమే తప్ప సామాజికంగా వెనుకబడిన వర్గాల గురించి కనీసం మాట్లాడలేదు. 50 ఏళ్లు పాలించిన కాంగ్రెస్ ప్రజల గురించి ఒక్కసారి కూడా ఆలోచించలేదు.కాంగ్రెస్ అవినీతి పాలనతో విసిగిపోయిన ప్రజలు కాంగ్రెస్ ముక్త్ భారత్ కోరుతూ వరుసగా మూడు సార్లు కాంగ్రెస్ పార్టీని ఓడించారు.బిజెపి ప్రజల కోసం పనిచేసే పార్టీ, కాంగ్రెస్ అధికారం కోసం, అవినీతి కోసం పనిచేసే పార్టీ.ంఎఅఅ అంటే ంశ్రీశ్రీ ఎనిటతిజీ అప్తవజీబితినిణ అనీఎఎతిబిబివవ అన్నట్టుగా వ్యవహరిస్తోందని విమర్శించారు. కాంగ్రెస్.అధికారంలోకి వచ్చిన కొద్ది కాలంలోనే ప్రజల మధ్య విపరీతమైన వ్యతిరేకతను ఎదుర్కొంటోంది కాంగ్రెస్. ఇంత తక్కువ కాలంలో ఇంతటి వ్యతిరేకత వచ్చిన పార్టీ మరొకటి లేదు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు గట్టి బుద్ధిచెబుతారు.నిన్నటి సభలో భవిష్యత్తులో అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 100 ఎమ్మెల్యేలు, 15 ఎంపీ సీట్లు గెలుస్తామని కాంగ్రెస్ నాయకులు చెప్పారు. బహుశా ఆ కాంగ్రెస్ నాయకులు టంగ్ స్లిప్ అయి మాట్లాడినట్లున్నారు. 100 మంది ఎమ్మెల్యేలు, 15 ఎంపీ సీట్లు బిజెపి గెలుస్తుందని చెప్పబోయి పొరపాటుగా కాంగ్రెస్ గెలుస్తుందని అన్నారు.రాబోయే రోజుల్లో తెలంగాణ ప్రజలు "కాంగ్రెస్ ముక్త్ భారత్" అని నినదిస్తారన్నారు.ప్రజలను మోసగించిన కాంగ్రెస్ ప్రభుత్వంపై బిజెపి ధర్మయుద్ధం చేస్తుంది.గత జీహెచ్ఎంసీ ఎన్నికల్లో కాంగ్రెస్ కేవలం రెండు సీట్లు మాత్రమే గెలుచుకుంది. ఇటీవల జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఓడిపోయింది. బిజెపి మూడు ఎమ్మెల్సీ సీట్లు గెలుచుకుంది. గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నిరుద్యోగులకు రూ. 4 వేల భృతి ఇస్తామని చెప్పి ఆ హామీని మర్చిపోయారు.సంపదతో ఉన్న తెలంగాణను భిక్షాటన చేసే స్థితికి తీసుకువచ్చారు.బిజెపి నాయకులు అందరి సహకారంతో, కార్యకర్తల బలంతో తెలంగాణ రాష్ట్రంలో బిజెపిని అధికారంలోకి తీసుకురావడానికి కృషి చేస్తాం.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో వార్డు మెంబర్ల నుంచి జడ్పీటీసీల వరకు అన్ని సీట్లలో బిజెపి పోటీ చేస్తుంది. అత్యధిక స్థానాల్లో గెలుస్తుంది.హర్యానా, త్రిపుర వంటి రాష్ట్రాల్లో ప్రజలు బిజెపిని గెలిపించినట్లుగా తెలంగాణలోనూ గెలిపిస్తారు.బిజెపి పరిపాలనలో అవినీతి ఉండదు, అబద్ధాలు ఉండవు.తెలంగాణను వికసిత రాష్ట్రంగా మార్చేందుకు డబుల్ ఇంజిన్ ప్రభుత్వం అవసరం. అందుకు కార్యకర్తలంతా కృషి చేయాలి.బిజెపి బలోపేతం అవుతోంది. త్వరలో రాష్ట్రంలో అధికారంలోకి రావడం ఖాయం."సెక్యులరిజం", "సోషలిజం" వంటి పదాలు కాంగ్రెస్ విధించిన ఎమర్జెన్సీ తర్వాత రాజ్యాంగంలో చేర్చబడ్డాయి. కాంగ్రెస్ మతపరమైన రాజకీయాలతో ఈ పదాలను చేర్చింది. దేశ చరిత్రలో ఎమర్జెన్సీ విధించి ప్రజల హక్కులను కాలరాసిన పార్టీ కాంగ్రెస్.ఆపరేషన్ సిందూర్ విషయంలో భారత సైనికుల త్యాగాలను కించపరిచేలా మాట్లాడే వాళు ప్రజల ముందుకి వచ్చి క్షమాపణ చెప్పాలి.బడుగు, బలహీన వర్గాల కోసం మోదీ ప్రభుత్వం కృషిచేస్తోంది. స్వయంగా ప్రధానమంత్రి మోదీ గారే బ్యాక్‌వర్డ్ క్లాస్‌కు చెందినవారు.బిజెపి పాలిత రాష్ట్రాల్లో సగం మందికిపైగా ముఖ్యమంత్రులు బ్యాక్‌వర్డ్ వర్గాలకు చెందినవారే ఉన్నారు.గ్రామీణ ప్రాంతాల్లో బిజెపికి విశేష ఆదరణ లభిస్తోంది. గత అసెంబ్లీ ఎన్నికల్లో 8 ఎమ్మెల్యేలు, లోక్‌సభలో 8 ఎంపీ స్థానాల్లో గెలుపుతో పాటు, తాజాగా ఎమ్మెల్సీ ఎన్నికల్లో 3 సీట్లలో విజయం సాధించాం. ఇవి బిజెపి బలపడుతున్న సంకేతాలు. రాష్ట్ర వ్యాప్తంగా ఓటు శాతం స్థిరంగా పెరుగుతుండటం ప్రజల విశ్వాసానికి నిదర్శనం. కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలను మోసం చేసింది. అసలు ఆ పార్టీకి స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించే ఆలోచన లేదు. కేవలం బీసీలను బిజెపి పార్టీ నుంచి డైవర్ట్ చేసేందుకే రిజర్వేషన్ల హామీ ఇచ్చింది.42 శాతం రిజర్వేషన్ల విషయంలో తీసుకొచ్చిన బీసీ బిల్లుకు బిజెపి మద్దతు ఇచ్చింది. దాన్ని అమలు చేయాల్సిన బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వానిదే నన్నారు..కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి ఏడాది 2 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చింది. బీఆర్ఎస్ ప్రభుత్వం పోయే సమయానికి రాష్ట్రంలో లక్షా 30 వేల ఉద్యోగ ఖాళీలు ఉండేవి. మరి ఆ ఖాళీలను కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు భర్తీ చేయలేదు..?తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం నరేంద్ర మోదీ ప్రభుత్వం రూ. 12 లక్షల కోట్ల నిధులు ఇచ్చింది. దీనిపై కాంగ్రెస్ చర్చకు సిద్ధమా..? అని ప్రశ్నించారు.

## టిటిడిలో నిర్మాణంలో ఉన్న భవనాలను నిర్దిష్ట సమయంలో పూర్తి చేయాలి

– టిటిడి ఈవో జె. శ్యామలరావు

అలిపిరి టోల్ గేట్ విస్తరణకు చర్యలు

మార్కెటింగ్ గోడౌన్ లో కోల్డ్ స్టోరేజ్ ఏర్పాటు





తిరుపతి, శ్రీవారి భక్తుల సౌకర్యార్థం నిర్మిస్తున్న భవనాలను నిర్దిష్ట సమయంలో పూర్తి చేయాలని టిటిడి ఈవో జె. శ్యామల రావు అధికారులను ఆదేశించారు. టిటిడి పరిపాలనా భవనంలోని సమావేశ మందిరంలో అదనపు ఈవో శ్రీ సిహెచ్ వెంకయ్య చౌదరితో కలసి శనివారం అధికారులతో ఈవో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ టిటిడిలో జరుగుతున్న పనులపై ఎప్పటికప్పుడు సమీక్షించుకుని నిర్దేశించిన సమయానికి పనులు పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. గుత్తేదారులలో అలసత్వం లేకుండా ఇంజనీరింగ్ అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేసి నివేదిక సమర్పించాలని కోరారు. టిటిడిలో దళారి వ్యవస్థ, నకిలి టికెట్ల పేరుతో సేవల టికెట్ల అమ్మకాలు, అవినీతిపై మరింత నిఘా ఉంచేందుకు తగు చర్యలు తీసుకోవాలన్నారు. భక్తులకు మరింత నాణ్యంగా, వేగంగా సేవలు అందించేందుకు అలిపిరి టోల్ గేట్ ప్లాజా వద్ద చెకింగ్ పాయింట్ విస్తరణ, లేటెస్ట్ కెమెరాల ఏర్పాటు, వాహనాలు, లగేజీ స్కానింగ్ యంత్రాలు, సెక్యూరిటీ పెంచే అంశం తదితర అంశాలపై టిటిడి సెక్యూరిటీ, ఇంజనీరింగ్, ఐటీ అధికారులు అంతర్జాతీయ విమానాశ్రయాలలో సౌకర్యాలను పరిశీలించి నివేదిక సమర్పించాలన్నారు.భక్తులకు మరింత సౌకర్యవంతంగా, పరిశుభ్రంగా, ఆధునిక సౌకర్యాలతో కళ్యాణ కట్ట కొరకు ఎంపిక చేసిన ప్రాంతంలో ప్రయోగాత్మకంగా నిర్మాణం చేపట్టి దశలవారీగా విస్తరణ చేసే అంశాన్ని పరిశీలించాలన్నారు. భక్తులకు అన్నప్రసాదాలు అందించేందుకు నిల్వ వుంచే వంటసామాగ్రి కోసం మార్కెటింగ్ గోడౌన్ లో కోల్డ్ స్టోరేజ్ ఏర్పాటుపై చర్యలు తీసుకోవాలన్నారు. మాస్టర్ ప్లాన్ లో భాగంగా అలిపిరి భూదేవి కాంప్లెస్ లో ట్రాఫిక్ నిర్వహణపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. తిరుచానూరు శ్రీ పద్మావతీ అమ్మవారి ఆలయం, శ్రీ కపిలతీర్థం, నారాయణవనంలోని శ్రీ కల్యాణ వేంకటేశ్వర స్వామి ఆలయం, నాగలాపురం శ్రీ వేదనారాయణ స్వామి ఆలయం, అమరావతిలోని శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయం, ఒంటిమిట్ట శ్రీ కోదండరామ స్వామి ఆలయం, తిరుమలలోని పాపవినాసం, శిలాతోరణం ప్రాంతాలలో వేగంగా అభివృద్ధి కార్యక్రమాలను పూర్తి చేయాలని ఆదేశించారు. నవీ ముంబై, బాంద్రా, యానం, అనంతవరం, ఉల్లందూర్ పేట తదితర ప్రాంతాలలో ఆలయాల నిర్మాణాలపై తాజా పరిస్థితిని నివేదించాలన్నారు. ఈ కార్యక్రమంలో జేఈవో వి. వీరబ్రహ్మం, సివిఎస్వో కె.వి. మురళీకృష్ణ, ఎఫ్.ఏ అండ్ సీఏవో ఓ. బాలాజీ, టివి సత్యనారాయణ, తదితర అధికారులు పాల్గొన్నారు.

## టిడిపి పాలనలో ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు : మండల కన్వీనర్



సి.బెళగల్ తెలుగుదేశం ప్రభుత్వం పాలనలోనే ప్రతి ఒక్క కుటుంబానికి సంక్షేమ పథకాలు అందుతాయని సి.బెళగల్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు బి చంద్రశేఖర్ అన్నారు. శనివారం సి.బెళగల్ మండలంలోని గుండ్రేవుల గ్రామం నందు సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని 6,7బూత్ నంబర్ లో ప్రతి ఇంటికి వెళ్లి టిడిపి పాలనలో చేస్తున్న సంక్షేమ పథకాలను తెలియజేశారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటైనప్పుడు నుంచి ప్రతి నెల ఒకటో తేదీన వృద్ధులకు, వితంతువులకు 4000 రూపాయలు, వికలాంగులకు, కుష్టి వ్యాధిగ్రస్తులకు 6000, దివ్యాంగులకు, ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న వారికి 15 వేల రూపాయలు పెన్షన్లు అందజేయడం జరుగుతుందని తెలిపారు. అలాగే దీపం పథకం కింద అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి ఏడాదికి మూడు సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నామని, అలాగే తల్లికి వందనం ద్వారా ఇంట్లో ఎంతమంది పిల్లలు చదువుతుంటే అంతమందికి 13 వేల రూపాయలు అకౌంట్లలో జమ చేయడం జరుగుతుందని తెలిపారు. అలాగే అన్నదాత సుఖీభవ పథకం ఈనెల చివరిలోపు విడుదల చేసి రైతులకు ఇచ్చిన అతను నిలబెట్టుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ బి.చంద్రశేఖర్, సింగిల్ విండో అధ్యక్షుడు చిన్న తిమ్మప్ప, సీనియర్ నాయకులు పోలకల్ అమర్నాథ్, గోపాల్ రెడ్డి, సయ్యద్ బాషా, గంగన్న, ఆంజనేయులు చినబాబు బూత్ కన్వీనర్లు, బూత్ ఇన్చార్జులు, గ్రామ కమిటీ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్డీఏ కూటమిలో భాగంగా జిల్లాలో బిజెపి పార్టీకి రావలసినవన్నీ పదవులు ఇవ్వాలి

### టిడిపి జిల్లా అధ్యక్షులు తిక్కరెడ్డి కలిసిన రామకృష్ణ



కౌతాళం బిజెపి కర్నూలు జిల్లా అధ్యక్షులు అక్కమ్మ తోట రామకృష్ణ శనివారం టిడిపి కర్నూల్ జిల్లా అధ్యక్షులు తిక్కరెడ్డి ఎమ్మిగనూరు లోని ఆయన నివాసంలో బిజెపి కర్నూలు జిల్లా అధ్యక్షులు రామకృష్ణ కలిసి కర్నూలు జిల్లాలోని పాణ్యం మరియు కర్నూల్,కోడుమూరు,ఎమ్మిగనూరు,ఆదోని,మంత్రాలయం,ఆలూరు,పత్తికొండ 8 నియోజకవర్గాలకు సంబంధించిన కో-ఆపరేటివ్ సొసైటీ ల చైర్మన్స్ ను మరియు మెంబర్స్ ను మరియు దేవాలయ ఎండోమెంట్ చైర్మన్స్ మరియు మెంబర్స్ ను డీలర్స్,ఫీల్డ్ అసిస్టెంట్స్,వెలుగు బుక్ కీపర్స్,స్కూల్స్ లో మధ్యాహ్నం భోజనం వంట వండుటకు ఇవన్నీ కూడా జిల్లా మొత్తం మీద కేటాయించాలని టిడిపి జిల్లా అధ్యక్షులు తిక్కరెడ్డి లెటర్ ప్యాడ్ ద్వారా విషయం తెలపడం జరిగింది.ఆయన కూడా సానుకూలంగా స్పందిస్తూ మీరు ఇచ్చిన ఈ లెటర్ ప్యాడ్స్ ను స్టేట్ పార్టీకి పంపిస్తానని మీకు రావాల్సినవన్నీ త్వరలోనే అమలు చేస్తామని తెలపడం జరిగింది.

## రైతులకు శుభవార్త..
## ఆగస్టు నాటికి కొత్త పాస్ పుస్తకాలు



రీసర్వే పూర్తైన గ్రామాల్లో ఆగస్టు నాటికి రైతులకుకొత్త పాస్ పుస్తకాలు అందించాలని సీఎం చంద్రబాబుఅధికారులను ఆదేశించారు. ప్రతి పాస్బుక్పై ఖీఖీ కోడ్తో పాటు ఆధార్ ఆధారంగా తమ సొంత భూమివివరాలు తెలుసుకునేలా చర్యలు సూచించారు. 2027డిసెంబర్ నాటికి భూముల రీసర్వే పూర్తి చేయాలని సీఎం స్పష్టం చేశారు. అలాగే అక్టోబర్ నాటికి ప్రతి ఒక్కరికీ శాశ్వత కుల ధ్రువీకరణ పత్రాలు పంపిణీ చేయాలని సూచించార.

## లైంగిక దాడులు చేసే వారిని ఊరుకొనేది లేదు

హైదరాబాద్, జూలై 5,చిన్నారులపై లైంగిక దాడులకు పాల్పడే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ వదిలిపెట్టే ప్రసక్తే లేదని, వారికి అత్యంత కఠినమైన శిక్షలు తప్పవని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి హెచ్చరించారు. మహిళలు, చిన్నారుల భద్రతకు తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని ఆయన స్పష్టం చేశారు.హైదరాబాద్‌లో శనివారం "లైంగిక దాడుల బాధిత చిన్నారుల రక్షణ, భద్రత" అనే అంశంపై నిర్వహించిన ఒక సదస్సులో ముఖ్యమంత్రి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, చిన్నారులపై జరిగే లైంగిక హింసను సమాజంలో ప్రతి ఒక్కరూ ముక్తకంఠంతో ఖండించాలని పిలుపునిచ్చారు. బాధితులకు అండగా నిలిచేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన భరోసా కేంద్రాలు ఎంతో కీలక పాత్ర పోషిస్తున్నాయన్నారు. వాటి ద్వారా బాధితులకు పూర్తి భద్రత, సహకారం అందిస్తున్నామని వివరించారు.ప్రస్తుత డిజిటల్ యుగంలో ప్రజలు, ముఖ్యంగా యువత సోషల్ మీడియా వాడకం విషయంలో చాలా అప్రమత్తంగా ఉండాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. ఈ కీలకమైన సదస్సులో సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, హైకోర్టు న్యాయమూర్తులు, డీజీపీ జితేందర్, ఇతర ఉన్నత పోలీసు అధికారులు పాల్గొన్నారు.

## మదర్ సా టీచర్ కీచకం

లక్నో, జూలై 5 ఉత్తరప్రదేశ్‌లోని మీరట్‌లో అత్యంత దారుణమైన ఘటన వెలుగులోకి వచ్చింది. ఓ మదరసా టీచర్, బంధువైన విద్యార్థినిని మూడేళ్లుగా గృహ నిర్బంధంలో ఉంచి, చిత్రహింసలకు గురిచేస్తూ లైంగిక దాడికి పాల్పడ్డాడు. ఈ అఘాయిత్యంలో బాధితురాలు మూడుసార్లు గర్భం దాల్చగా, నిందితుడు తన భార్యతో కలిసి బలవంతంగా అబార్షన్లు చేయించాడు. ఈ అమానవీయ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు నిందితుడైన టీచర్‌ను అరెస్ట్ చేశారు.వివరాల్లోకి వెళితే, బీహార్‌కు చెందిన 22 ఏళ్ల యువతిని ఐదేళ్ల క్రితం ఆమె బంధువైన 45 ఏళ్ల వ్యక్తి పెళ్లి చేసుకుంటానని నమ్మించి మీరట్‌కు తీసుకొచ్చాడు. అనంతరం ఆమెను ఓ స్థానిక మదరసాలో చేర్పించి, తన ఇంట్లోనే ఉంచుకున్నాడు. గత మూడేళ్లుగా ఆమెను బయటకు వెళ్లకుండా నిర్బంధించి, చిత్రహింసలు పెడుతూ లైంగికంగా వేధించాడు. బాధితురాలు ఈ విషయాన్ని ఎవరికైనా చెప్పడానికి ప్రయత్నిస్తే, ఆమెకు మానసిక స్థితి సరిగా లేదని ఇరుగుపొరుగు వారిని నమ్మించేవాడు.జూన్ 9న బాధితురాలు ఇంటికి తిరిగి వెళ్లేందుకు ప్రయత్నించగా, ఈ విషయం తెలుసుకున్న నిందిత దంపతులు ఆమెను మళ్లీ గదిలో బంధించారు. గురువారం మరోసారి ఆమెను తీవ్రంగా కొట్టడంతో, బాధితురాలు గట్టిగా కేకలు వేసింది. ఆమె అరుపులు విన్న స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం అందించడంతో ఈ దారుణం బయటపడింది.ఘటనాస్థలానికి చేరుకున్న పోలీసులు బాధితురాలిని రక్షించారు. ఆమె ఫిర్యాదు మేరకు నిందితుడైన టీచర్‌పై భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్) సెక్షన్ల కింద అత్యాచారం కేసు, అతడి భార్యపై నేరపూరిత కుట్ర కేసు నమోదు చేశారు. ఎస్పీ సిటీ ఆయుష్ విక్రమ్ సింగ్ మాట్లాడుతూ, "యువతి చేసిన ఆరోపణలు చాలా తీవ్రమైనవి. నిందితుడైన టీచర్‌ను అరెస్ట్ చేశాం. ఈ ఘటనపై లోతుగా దర్యాప్తు చేస్తున్నాం," అని తెలిపారు. బాధితురాలి వాంగ్మూలాన్ని నమోదు చేసుకుని, వైద్య పరీక్షలు నిర్వహించామని, నివేదికల కోసం ఎదురుచూస్తున్నామని పోలీసులు వెల్లడించారు. పరారీలో ఉన్న నిందితుడి భార్య కోసం గాలిస్తున్నారు.

## సైఫ్ కు షాక్



ముంబై, జూలై 5 బాలీవుడ్ నటుడు సైఫ్ అలీఖాన్‌కు మధ్యప్రదేశ్ హైకోర్టులో గట్టి షాక్ తగిలింది. మధ్యప్రదేశ్‌లోని తన పూర్వీకుల ఆస్తులను ఎనిమీ ప్రాపర్టీగా ప్రకటిస్తూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని సైఫ్ అలీఖాన్ సవాలు చేస్తూ దాఖలు చేసిన పిటిషన్‌ను హైకోర్టు కొట్టేసింది. సైఫ్ కుటుంబానికి చెందిన రూ.15,000 కోట్ల ఆస్తులను ఎనిమీ ప్రాపర్టీగా నిర్ణయిస్తూ హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. అంతేకాకుండా ఈ విషయంపై మరోసారి విచారణ జరపాలని, ఏడాదిలోగా తుది నిర్ణయం తీసుకోవాలని ట్రయల్ కోర్టును ఆదేశించింది. దీంతో సైఫ్ ఆస్తుల యాజమాన్య హక్కులపై సందిగ్ధం నెలకొంది.భోపాల్‌లో సైఫ్ కుటుంబానికి అతడి నాన్నమ్మ సాజిదా సుల్తాన్ నుంచి పలు రాజభవనాలు వారసత్వంగా వచ్చాయి. భోపాల్ చివరి నవాబు హమీదుల్లా ఖాన్ కుమార్తె సాజిదా. ఆయన పెద్ద కుమార్తె అబీదా సుల్తాన్ దేశ విభజన నేపథ్యంలో 1950లో పాకిస్థాన్‌కు వలస వెళ్లారు. సాజిదా ఇక్కడే నివసిస్తూ పటౌడీ నవాబు అయిన ఇఫ్తిఖర్ అలీఖాన్ ను పెళ్లాడారు. సాజిదాకు ఆమె తండ్రి నుంచి వారసత్వంగా వచ్చిన ఆస్తులు కాలక్రమంలో ఆమె వారసులైన సైఫ్ కుటుంబానికి దక్కాయి.అయితే హమీదుల్లాకు చట్టబద్ధ వారసురాలు అబీదా మాత్రమే అని, ఆమె పాక్‌కు వలస వెళ్లినందువల్ల ఎనిమీ యాక్ట్ ప్రకారం ఆ ఆస్తులను కాందిశీకుల ఆస్తులుగా గుర్తిస్తున్నట్లు కస్టోడియన్ ఆఫ్ ఎనిమీ ప్రాపర్టీ కార్యాలయం 2015లో ప్రకటించింది. దీన్ని సవాలు చేస్తూ సైఫ్ కుటుంబసభ్యులు మధ్యప్రదేశ్ హైకోర్టులో పిటిషన్ వేశారు. ఈ పిటిషన్‌ను హైకోర్టు కొట్టివేస్తూ పలు కీలక ఆదేశాలిచ్చింది.ఈ వివాదం 2014లో మొదలైంది. కస్టోడియన్ ఆఫ్ ఎనిమీ ప్రాపర్టీ డిపార్ట్‌మెంట్ నోటీసు నుండి వచ్చింది.. ఇది పటౌడి కుటుంబ ఆస్తులను ఎనిమీ ప్రాపర్టీ చట్టం పరిధిలోకి తీసుకువచ్చింది.. వాటిని విదేశీ పౌరుడి ఆస్తులుగా.. ప్రభుత్వ నియంత్రణకు లోబడి ఉంటుందని ప్రకటించింది. ఇటీవలి పరిణామాలలో, మధ్యప్రదేశ్ హిఫ్ కోర్టు స్థానిక ట్రయల్ కోర్టు 25 ఏళ్ల నాటి తీర్పును రద్దు చేసి, కేసును పూర్తిగా తిరిగి విచారించాలని ఆదేశించింది. కోర్టు తాజా ఆదేశం ప్రకారం ఈ విషయాన్ని ప్రారంభం నుండి పునఃపరిశీలించాలని, ట్రయల్ కోర్టుకు ఒక సంవత్సరం లోపు విచారణను ముగించాలని ఆదేశాలు జారీ చేసింది.

## రామచంద్రరావు బాధ్యతల స్వీకరణ

హైదరాబాద్, జూలై 5, తెలంగాణ బీజేపీ చీఫ్ గా రామచందర్‌రావు బాధ్యతలు స్వీకరించారు. నాంపల్లిలోని పార్టీ ఆఫీసులో బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమానికి కార్యకర్తలు, అభిమానులు భారీగా తరలివచ్చారు. కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, ఎంపీ డీకే ఆరుణ, బీజేపీ ఓఒంలు హాజరయ్యారు. రామచందర్‌రావు తన నివాసం నుంచి పార్టీ శ్రేణులతో కలిసి భారీ ర్యాలీగా బయలుదేరారు. అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించే ముందు ఆయన ఉస్మానియా విశ్వవిద్యాలయంలోని సరస్వతీ దేవి ఆలయంలో, చారిత్రక చార్మినార్ వద్ద ఉన్న భాగ్యలక్ష్మి అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, అమ్మవార్ల ఆశీర్వాదం తీసుకున్నారు.

## ఆదిత్య ఫార్మసీ ఎండీ సూసైడ్

విజయవాడ, జూలై 5 ఆదిత్య ఫార్మసీ మేనేజింగ్ డైరెక్టర్ నరసింహమూర్తి రాజు ఆత్మహత్యకు పాల్పడ్డారు. విజయవాడలోని క్షత్రియ భవన్‌లో ఆయన మరణించినట్లు గుర్తించారు. గత సంవత్సరం జరిగిన ఒక స్నేహితుడి హత్య కేసులో ఆయన నిందితుడిగా ఉన్నారు. ఇటీవలే ఆయన బెయిల్‌పై విడుదలయ్యారు.ఈ నేపథ్యంలో ఆయన ఆత్మహత్యకు పాల్పడటం కలకలం రేపుతోంది. పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించి, ఆత్మహత్యకు గల కారణాలపై దర్యాప్తు చేస్తున్నారు. నరసింహమూర్తి రాజు శుక్రవారం హైదరాబాద్ నుంచి విజయవాడకు చేరుకున్నారు.

## మాజీ ముఖ్యమంత్రికె.సి.ఆర్ ని మర్యాదపూర్వకంగా కలసిన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ,జిల్లా నేతలు.

మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మరియు ఏం.ఎల్.సి నవీన్ రెడ్డి,మాజీ ఎం.ఎల్.ఏలు రావుల.చంద్రశేఖర్ రెడ్డి,జైపాల్ యాదవ్,గువ్వల.బాలరాజు× ఈరోజు నందినగర్ నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసారు.ఈ సందర్భంగా వారు కె.సి.ఆర్ ఆరోగ్య,యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. కొద్దిసేపు భేటీ అయిన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి బృందంతో కె.సి.ఆర్ పార్టీ నిర్మాణం,రాష్ట వ్యాప్తంగా ప్రజల సమస్యలు,జిల్లాలో పార్టీ బలోపేతం గురించి చర్చించి పలు సూచనలు చేశారు. మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర సాధకులు తెలంగాణ అభివృద్ధి ప్రదాత మాకు మార్గదర్శకులు కె.సి.ఆర్ అని వారి నాయకత్వం మాకు ప్రజలకు శ్రీరామరక్ష అని కొనియాడారు.

# రాష్ట్రపతి పాలన విధించండి

గుంటూరు, జూలై 5, గుంటూరు జిల్లా పొన్నూరు మండలం మన్నవ గ్రామపంచాయతీ సర్పంచ్ బొనిగల నాగమల్లేశ్వరరావుపై ప్రత్యర్థులు దాడి చేశారు. ఓ షాపు వద్ద ఉంటున్న నాగమల్లేశ్వరరావుపై అకస్మాత్తుగా అత్యంత పాశవికంగా ప్రత్యర్థులు దాడి చేశారు. కర్రలతో తలపై కసికసిగా బాదుతూ ఆయన ప్రాణాలు తీసేందుకు యత్నించారు. దీనిపై పోలీసులు కేసులు నమోదు చేశారు. సోషల్ మీడియాలో వీడియో వైరల్ కావడంతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఈ దాడికి పాల్పడిన నిందితులు పరారీలో ఉన్నారని వారి కోసం గాలిస్తున్నట్?ట తెలిపారు. ప్రత్యర్థుల దాడిలో గాయపడిన నాగమల్లేశ్వరరావుకు ముందు పొన్నూరులోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు చెప్పడంతో గుంటూరు ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స కొనసాగుతోంది. వైసీపీ నేత నాగమల్లేశ్వరరావుపై టీడీపీ నేతలే హత్యాయత్నం చేశారని వైఎస్ఆర్‌సీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డి ఆరోపించారు. చంద్రబాబును ట్యాగ్ చేస్తూ తీవ్ర విమర్శలు చేశారు. రెడ్ బుక్ రాజ్యాంగం నడుస్తున్న ఆంధ్రప్రదేశ్‌లో రాష్ట్రపతి పాలన ఎందుకు పెట్టకూడదని ప్రశ్నించారు. ఇంకా ఆయన ఏమన్నారంటే..." చంద్రబాబు స్వయంగా ప్రోత్సహిస్తూ, తన వాళ్లతో చేయిస్తున్న ఈ దారుణాలతో, వరుసగా జరుగుతున్న ఘటనల నేపథ్యంలో, రాష్ట్రంలో ఎవ్వరికీ రక్షణలేని పరిస్థితులు నెలకొన్నాయి. మాఫియా తరహాలో రాష్ట్రాన్ని నడుపుతున్న చంద్రబాబుకు అసలు పదవిలో ఉండే అర్హత ఉందా? రాజకీయ నాయకులకు, పౌరులకు రక్షణ లేని ఈ రాష్ట్రంలో, రాజ్యాంగాన్ని, చట్టాన్ని ఉల్లంఘిస్తూ, లా అండ్ ఆర్డర్ కాపాడలేని పరిస్థితుల్లో రాష్ట్రపతి పాలన ఎందుకు పెట్టకూడదని ప్రశ్నిస్తున్నాను." అని ఎక్స్‌లో పోస్టు పెట్టారు. అంతకు ముందు వైసీపీ కార్యాలయంలో మాట్లాడిన మాజీ మంత్రి అంబటి రాంబాబు కూటమి సర్కారుపై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. మూడు దాడులు-ఆరు కేసుల అన్నట్టు చంద్రబాబు పాలన సాగిస్తున్నారని మండిపడ్డారు. రోజూ వైసీపీ నేతలే టార్గెట్‌గా కేసులు పెట్టడమో హత్యలు చేయడమే చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నాగమల్లేశ్వరరావుపై దాడి పొన్నూరు ఎమ్మెల్యేకి తెలియకుండానే జరిగిందా అని ప్రశ్నించారు. నిందితులను రక్షించేందుకు పోలీసులు, ఎమ్మెల్యే ప్రయత్నిస్తున్నారని అన్నారు. వారిని ఊరు దాటించింది వారేనని అన్నారు. అన్నింటికీ తగిన గుణపాఠం చెప్పే రోజు కచ్చితంగా వస్తుందని అంబటి వార్నింగ్ ఇచ్చారని అన్నారు

## సుంకాల జాబితా లిస్ట్ లో భారత్ ఉందా...

న్యూయార్క్, జూలై 5 అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి వాణిజ్య యుద్ధానికి తెరలేపారు. సుమారు 12 దేశాల నుంచి దిగుమతయ్యే వస్తువులపై కొత్తగా సుంకాలు విధించేందుకు ఉద్దేశించిన లేఖలపై ఆయన సంతకాలు చేశారు. దీంతో ఆ జాబితాలో భారత్ ఉందా లేదా అనే తీవ్ర ఉత్కంఠ నెలకొంది. ఈ సుంకాల నుంచి మినహాయింపు పొందేందుకు భారత్ చేస్తున్న ప్రయత్నాలు ఇంకా ఓ కొలిక్కి రాలేదు.ఎయిర్ ఫోర్స్ వన్ విమానంలో ప్రయాణిస్తూ అధ్యక్షుడు ట్రంప్ ఈ విషయాన్ని మీడియాకు వెల్లడించారు. "నేను కొన్ని లేఖలపై సంతకాలు చేశాను. అవి సోమవారం వెల్లడవుతాయి. బహుశా 12 దేశాలకు వేర్వేరు మొత్తాల్లో డబ్బు, వేర్వేరు సుంకాలు ఉంటాయి" అని తెలిపారు. ఆయా దేశాల పేర్లను మాత్రం ఆయన సోమవారమే వెల్లడిస్తామని స్పష్టం చేశారు. ఈ కొత్త సుంకాలు ఆగస్టు 1 నుంచి అమల్లోకి రావచ్చని, కొన్ని దేశాలపై ఇది 70 శాతం వరకు కూడా ఉండే అవకాశం ఉందని ట్రంప్ సంకేతాలు ఇచ్చారు.మరోవైపు అమెరికాతో మధ్యంతర వాణిజ్య ఒప్పందం కుదుర్చుకునేందుకు వెళ్లిన భారత ఉన్నతస్థాయి అధికారుల బృందం చర్చలు ముగించుకుని వెనక్కి వచ్చింది. అమెరికా కోరుతున్న వ్యవసాయ, డెయిరీ ఉత్పత్తుల మార్కెట్ ప్రవేశంపై ఏకాభిప్రాయం కుదరకపోవడంతో చర్చలు అసంపూర్తిగా ముగిశాయి. భారత ప్రతినిధి బృందానికి ముఖ్య సంధానకర్త రాజేశ్ అగర్వాల్ నేతృత్వం వహించారు.జులై 9లోగా సుంకాల నుంచి మినహాయింపు పొందేందుకు ఇరు దేశాల మధ్య రాజకీయ స్థాయిలో చివరి నిమిషంలో ఒప్పందం కుదరవచ్చని ఇంకా ఆశలు మిగిలే ఉన్నాయి. అయితే, ఏ గడువుకూ లోబడి వాణిజ్య ఒప్పందాలు చేసుకోబోమని భారత వాణిజ్య మంత్రి పీయూశ్ గోయల్ ఇప్పటికే స్పష్టం చేశారు. దేశ ప్రయోజనాలకే తమ తొలి ప్రాధాన్యత అని ఆయన తేల్చిచెప్పారు.అమెరికా వ్యవసాయ ఉత్పత్తులకు భారత్‌లో విస్తృత మార్కెట్ కల్పించాలన్నది ప్రధాన అడ్డంకిగా మారింది. ఈ అంశం దేశంలోని చిన్న రైతుల జీవనోపాధితో ముడిపడి ఉండటంతో భారత్ దీనిని సున్నితమైన విషయంగా పరిగణిస్తోంది. అదే సమయంలో భారత్ నుంచి ఎగుమతయ్యే టెక్స్‌టైల్స్, లెదర్, పాదరక్షలు వంటి వాటిపై సుంకాల రాయితీలు కోరుతోంది. దీంతో జులై 9 గడువు సమీపిస్తున్న వేళ ఏం జరగనుందనేది ఆసక్తికరంగా మారింది.

## నెల్లూరులో రైతుల ఆందోళన

నెల్లూరు, జూలై 5 శ్రీరాములు నెల్లూరు జిల్లాలోని కరేడు గ్రామ ప్రజలు కన్నెర్ర చేశారు. ఇండోసోల్ కంపెనీకి భూములు ఇచ్చేది లేదని తేల్చి చెప్పారు. భూసేకరణ కోసం శుక్రవారం జరిగిన అభిప్రాయసేకరణ కార్యక్రమాన్ని అడ్డుకున్నారు. మొదటి నుంచి ఇండోసోల్‌కు వ్యతిరేకంగా గళం విప్పుతున్నామని అయినా సరే అధికారులు పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ అభిప్రాయం తెలుసుకోకుండానే భూములు కేటాయిస్తున్నారని మండిపడ్డారు. ఇండోసోల్ కోసం భూములు కేటాయించి శుక్రవారం ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టారు. దీనిపై ప్రజలు మండిపడుతున్నారు. ఎలాంటి అనుమతులు లేకుండా భూములు కేటాయించి ఇప్పుడు ప్రజాభిప్రాయసేకరణ చేయడం ఏంటని ప్రశ్నిస్తున్నారు. ఎన్ని రకాలుగా వచ్చినా ఒక్క ఎకరా కూడా పరిశ్రమకు ఇచ్చేది తెగేసి చెప్పారు. దీంతో గ్రామ సభ మొదలైన కాసేపటికే ప్రభుత్వానికి, అధికారులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. పోలీసులు జోక్యంతో పరిస్థితి చక్కబడినా ప్రజల అభిప్రాయం మాత్రం మారలేదు. "ఇండోసోల్ వద్దు.. మా భూములు ఇచ్చేది లేదు, సేవ్ కరేడు" అంటూ ప్రజలు గళమెత్తారు. కనీసం ప్రభుత్వ ప్రతిపాదన ఏంటీ అనే విషయాన్ని కొందరు తెలుసుకునే ప్రయత్నం చేసినప్పటికీ వారిపై మిగతా ప్రజలు మండిపడ్డారు. భూములు ఇచ్చే ఆలోచన లేనప్పుడు మిగతా వాటి గురించి ఎందుకు ఆరా తీస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వారిపై దాడికి యత్నించారు. మిగతా ప్రజలు జోక్యం చేసుకొని రైతులను వారించారు. దీంతో పరిస్థితి సద్దుమణిగింది. ఇలాంటి వివరాలు తెలుసుకునే వారంతా తమ గ్రామస్తులు కాదని అంటున్నారు. బయట వ్యక్తులు ఇక్కడకు వచ్చి భూములు ఇచ్చేందుకు అనుకూలం అంటూ తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. కరేడు గ్రామానికి చెందిన ఒక్క రైతు కూడా భూములు ఇచ్చేందుకు అంగీకరించడం లేదని తేల్చి చెప్పారు. అధికారులు మాట్లాడుతూ.... అభివృద్ధి, ఉపాధి, ఉద్యోగాలు కావాలంటే పరిశ్రమలు రావాలని అన్నారు. కొందరు త్యాగం యావత్ జిల్లాలకు మంచి జరుగుతుందని చెప్పారు. దీనిపై ప్రజలు మండిపడ్డారు. పరిశ్రమలకు భూములు ఇచ్చేసి తామంతా కూలీలుగా మారాలా అంటూ అధికారులను నిలదీశారు. మంచి పటలు పండే భూములు ఎలా ఇస్తామని అధికారులను ఎదురు ప్రశ్నించారు. ఇలా భూములు ఇచ్చుకుంటూ పోతే తిండికి ఫుడ్ దొరకని పరిస్థితి ఏర్పడుతుందని అభిప్రాయపడ్డారు. ప్రశాంతంగా ఉన్న ప్రాంతాల్లో పరిశ్రమలు పెట్టి కాలుష్యాన్ని వ్యాప్తి చేస్తారా అని ఎదురు ప్రశ్నించారు. అందుకే అలాంటి పరిస్థితి భవిష్యత్ తరాలకు రాకుండా ఉండాలి అంటే తాము భూములు ఇచ్చేది లేదని తేల్చి చెప్పారు. ఉలవపాడు మండలంలోని తీర ప్రాంతమైన కరేడు ఏరియాలో ఇండోసోల్ పరిశ్రమ ఏర్పాటుకు నిర్ణయించింది. దీని కోసం మార్చి 25న ఇండోసోల్‌కు భూములు కేటాయిస్తున్నట్లు జీఓ జారీ చేశారు. జూన్ 19న భూసేకరణ చేస్తున్నామని నోటిఫికేషన్ ఇచ్చారు. వైసీపీ హయాంలో కొంత భూసేకరణకు యత్నించారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత మరికొంత భూమిని కేటాయిస్తూ మొత్తంగా సేకరించాలని చర్యలు చేపట్టారు. దీనికి వ్యతిరేకంగా రైతులు గళం విప్పారు. రైతులు ఉద్యమ బాట పట్టారు. సేవ్ కరేడు పేరుతో కొన్ని రోజులుగా ఆందోళనలు చేపడుతున్నారు.

## విశాఖపట్నంలో షాకింగ్ ఘటన

విశాఖపట్టణం, జూలై 5 సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఇన్‌స్టాగ్రామ్ పరిచయాలు.. చాలా సందర్భాల్లో మహిళలు, యువతులకు కొత్త తలనొప్పులు తెచ్చిపెడుతున్నాయి. కాలక్షేపం కోసం మొదలైన స్నేహం కాస్త.. హద్దులు దాటి మితిమీరుతోంది. అవతలివాడి మాయమాటలకు మైమచిపోయి.. ప్రమాదంలో పడుతున్న సందర్భాలు కూడా చాలానే ఉన్నాయి. తాజాగా.. విశాఖపట్నంలో షాకింగ్ ఘటన తెరపైకి వచ్చింది. ఓ మహిళకు తన కూతురు అశ్లీల ఫోటోలు సోషల్ మీడియాలో కనిపించేసరికి ఉలిక్కిపడింది. పెళ్లి చేసి పంపిన కూతురు ఫోటోలు ఇలా బయటపడడంతో ఆమె కాపురం ఏమవుతుందోనని కంగారు పడింది. విశాఖ సైబర్ క్రైమ్ పోలీసులను ఆశ్రయించేసరికి.. అసలు విషయం బయటపడింది.. దీంతో ఆ నిందితుడిని అరెస్ట్ చేసిన పోలీసులు.. కటకటాల వెనక్కి నెట్టారు.. ఇంతకీ ఆ నిందితుడు ఎవడంటే..? గతంలో కూతురుతో పరిచయం ఉన్న యువకుడేనని.. పోలీసులు నిగ్గుతెల్చారు.. కూతురు ఫొటోలతో తల్లికి ఎందుకు బ్లాక్ మెయిల్ చేశాడు.. అసలు వ్యవహారం ఏంటి..? అనే విషయాలను ఇప్పుడు తెలుసుకోండి..విశాఖ నగరంకు చెందిన ఓ మహిళకు గుర్తు తెలియని ఒక వాట్సాప్ నెంబర్ నుంచి కొన్ని ఫోటోలు వచ్చాయి. దాన్ని ఓపెన్ చేసి చూసేసరికి ఒక్కసారిగా షాక్..! అవి ఎవరివో ఫోటోలు కాదు.. తన కూతురే.. అవి కూడా అశ్లీలంగా ఉన్నాయి. ఈ లోగానే మరో మెసేజ్.. ఆ అడిగినంత డబ్బులు ఇవ్వకపోతే ఈ ఫోటోలన్నీ సోషల్ మీడియాలో పెడతానని బెదిరింపులు. దీంతో ఆ తల్లికి చెమటలు పట్టాయి. ఎందుకంటే కూతురు అత్తింట్లో ఉంటుంది. ఇటీవల వివాహం చేసి పంపించింది. ఇప్పుడు ఆమె ఫోటోలు సోషల్ మీడియాలో కనిపించేసరికి ఆ తల్లి తల్లడిల్లిపోయింది. తీవ్ర ఆందోళన గురైన బాధితురాలు.. సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసింది.కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంబించిన పోలీసులు.. బాధితురాలి కూతురు ఇన్‌స్టా అకౌంటు వెరిఫై చేశారు. కూపి లాగితే కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. పెళ్లికి ముందు తనకి ఒక తెలియని ఇంస్టాగ్రామ్ ఎకౌంటు నుంచి రిక్వెస్ట్ వచ్చి.. ఓ యువకుడు పరిచయం అయ్యాడు. మాటలతో మభ్య పెట్టి వీడియో కాల్ చేయించుకొని స్క్రీన్ షాట్ తీసుకొని ఫోటోలు సేవ్ చేసుకున్నాడు. ఆ తరువత బాధితురాలికి పెళ్లైన విషయం తెలుసుకొని.. వాళ్ళ తల్లికి బ్లాక్ మెయిల్ చేయాలని నిర్ణయించుకున్నాడు. తల్లి నెంబర్ కి డబ్బులు కోసం అ ఫొటోస్ పంపించి బెదిరించాడు. కీలక ఆధారాలు సేకరించిన పోలీసులు.. కర్నూలుకు చెందిన నిందితుడని ట్రాక్ చేశారు. చివరకు అరెస్ట్ చేసి జైలుకు పంపారు.

ఎవరికైన అపరిచిత వ్యక్తుల నుంచి సోషల్ మీడియాలో ముఖ్యంగా టెలిగ్రామ్, ఇంస్టాగ్రామ్, ఫేస్బుక్, వాట్సప్ నందు రిక్వెస్ట్ వచ్చినా యాక్సెప్ట్ చేయకుండా ఉండాలని, అలానే మన సోషల్ మీడియా ఎకౌంటులను ప్రైవేటులో పెట్టుకోవాలని, అవతలి వారి పట్ల ఎప్పుడూ అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు పోలీసులు. తెలియని వ్యక్తులతో సాన్నిహిత్యం పనికి రాదని, తెలియని లింక్ పై క్లిక్ చేయవద్దని సైబర్ క్రైమ్ పోలీసులు పేర్కొన్నారు. సైబర్ క్రైమ్ పిర్యాదుల కోసం సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్ లిలిలి.ఇఎవతీఇతీతిఎవ.ణనీల.తిని, లేదా టోల్ ఫ్రీ నెంబర్: 1930 లేదా శ్రీ కమిషనర్ ఆఫ్ పోలీస్: 7995095799వారికి కాల్ చేసి ఫిర్యాదు చేయాలని.. వెంటనే చర్యలు తీసుకుంటామని సూచించారు.

# మణికొండ విద్యార్థి విభాగం నియామకం



**రాజేంద్రనగర్ నియోజకవర్గ ప్రజాబలం ప్రతినిధి 5 జూలై 2025**భారత రాష్ట సమితి విద్యార్థి విభాగం తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ముఖేష్, రాజేంద్రనగర్ అధ్యక్షుడు గౌతమ్, మణికొండ పార్టీ అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ మరియు బి.ఆర్.ఎస్ స్థానిక పార్టీ నాయకులు కలసి కట్టుగా మణికొండ విద్యార్థి విభాగం (బి.ఆర్.ఎస్.వీ) కమిటీని నియమించడం దరిమిలా అందులో భాగంగా మణికొండ విద్యార్థి విభాగం అధ్యక్షుడుగా వీరమల్ల అజయ్ కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ గా సంగం శశాంక్, ప్రధాన కార్యదర్శిగా గుట్టమీది సాయితేజ, ఉపాధ్యక్షునిగా డి.ఆదర్శ్, కార్యదర్శిగా కరుణాకర్, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా ధనరాజ్ మరియు కార్యవర్గ సభ్యులుగా శ్రీకర్, అరుణ్, అనిల్, గణేష్, సంతోష్, మనోజ్ లకు నియామక పత్రాలు అందజేయడం జరిగినది.

# పారదర్శకంగా పనులు పర్యవేక్షించండీ




**రాజేంద్రనగర్ నియోజకవర్గ ప్రజాబలం ప్రతినిధి 5 జూలై 2025**మణికొండ మునిసిపాలిటీ పరిధిలో ప్రజా సౌకర్యార్థం మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించాలని 777 లక్షల బడ్జెట్ తో పలు అభివృద్ధి పనులను రాజేంద్రనగర్ నియోజకవర్గ శాసన సభ్యుడు ప్రారంభించే సందర్భముగా సమ న్యాయం పాటిస్తూ పారదర్శకంగా పనులు పర్యవేక్షించడానికి వీలుగా వివిధ పార్టీల నాయకులు పాల్గొనడానికి ఆహ్వానించడ మైనదని మునిసిపల్ అధికారులు తెలియ జేసినారు, కానీ అందుకు పూర్తి విరుద్ధంగా మునిసిపల్ కమిషనర్ వ్యవహరిస్తూ పక్ష పాత ధోరణితో ఒంటెద్దు పోకడగా మణికొండ భారత రాష్ట సమితి స్థానిక నాయకులను కలుపుకు పోన్నందుకు విరుద్ధముగా, ఇట్టి చర్యలను ప్రజల మద్దతుతో బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు సీతారాం ధూళిపాళ, కుంభగల్ల ధనరాజ్, గుట్టమీద నరేందర్, బొమ్ము ఉపేందర్నాథ్ రెడ్డి, అందె లక్ష్మణ్ రావు, ఏర్పుల శ్రీకాంత్, రామ సుబ్బారెడ్డి, రూపా రెడ్డి, సంగం శ్రీకాంత్, గోరుకంటి విఠల్, బుద్ధోల్ బాబు, భాను చందర్, యాలల కిరణ్, శ్రీనాథ్ గౌడ్, ఆరిఫ్ షేక్ మహమ్మద్, జైరామ్ తది తరులు తీవ్రంగా ఖండిస్తున్నామని తెలియ జేసినారు.

# ఆయిల్ ఫామ్ తో అన్నదాతలకు అధిక లాభాలు

## లీవ్ ఆయిల్ ఫామ్ కంపెనీ ప్రతినిధులు



రైతులకు సూచనలు చేస్తున్న లీవ్‌పామ్ కంపెనీ ప్రతినిధులు

**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి (జులై 05 ప్రజాబలం )**సంగారెడ్డి జిల్లా : అల్లాదుర్గం మండల కేంద్రంలో ప్రత్యేకంగా రైతులతో సమావేశం ఏర్పాటు చేసి, లీవ్ ఆయిల్ ఫామ్ కంపెనీ, టెక్నికల్ అడ్వైజర్ డాక్టర్,వైయస్, రంగనాయకులు, ఆయిల్ ఫామ్ సాగుపై అవగాహన కల్పించారు, ఆయిల్ ఫామ్ సాగు తో అధిక లాభాలు ఆర్జించవచ్చని, ఆయన అన్నారు, ఒకసారి పంట వేయడంతో దీర్ఘకాలికంగా లాభాలు అందుకోవచ్చు అని అన్నారు, కోతులు పందుల బెడద ఈ పంటకు అసలే ఉండదన్నారు, మొదటి మూడు సంవత్సరాలు అంతర్ పంటలను సాగు చేసుకుని, తర్వాత మూడు సంవత్సరాల నుంచి, 30 సంవత్సరాల వరకు, ప్రతి 20 రోజులకు ఈ పంటతో ఆదాయం వస్తుందన్నారు, ఈ కార్యక్రమంలో లీవ్ ఫామ్ అసిస్టెంట్ మేనేజర్ జాన్సన్, ఏ ఈ ఓ నవీన్ కుమార్, తదితరులు పాల్గొన్నారు....

# ముఖ్యమంత్రి సహాయనిది చెక్కు అందజేత



**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి (జులై 05 ప్రజాబలం )**సంగారెడ్డి జిల్లా : నియోజకవర్గంలోని పుల్కల్ మండల పరిధిలో గల సూర్ రెడ్డి ఇటిక్యాల, గ్రామంలో, తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మరియు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ, ఆదేశానుసారం ఎస్, ఇటిక్యాల గ్రామానికి చెందిన, తెనుగు కిష్టయ్య,కు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రామ్ శెట్టి, మాజీ పార్టీ అధ్యక్షుడు ప్రతాప్ రెడ్డి, గ్రామ పార్టీ నాయకులు చెన్నారెడ్డి, సురేందర్ గౌడ్, రాజు,నారాయణ, పార్టీ నాయకుల చేతుల మీదుగా అందజేయడం జరిగింది.....

# సికింద్రాబాద్, విశాఖపట్నం వందేభారత్ రైళ్లలో కోచ్‌ల సంఖ్య పెంపు

హైదరాబాద్ జూలై 5 సికింద్రాబాద్, విశాఖపట్నం మధ్య నడుస్తున్న వందేభారత్ రైళ్లలో కోచ్‌ల సంఖ్య పెరిగిది. ప్రయాణికుల రద్దీ దృష్ట్యా మరో నాలుగు కోచ్‌లను దక్షిణ మధ్య రైల్వే (ఎస్సీఆర్) జోడించింది. ఇప్పటివరకు 14 ఏసీ చైర్ కార్ కోచ్‌లు ఉండగా వాటిని 18కి పెంచారు. దీంతో మొత్తం బోగీల సంఖ్య 20కి చేరింది. రెండు ఎగ్జిక్యూటివ్ క్లాస్ కోచ్‌ల సంఖ్యలో ఎలాంటి మార్పు లేదని తెలిపింది.సికింద్రాబాద్-విశాఖపట్నం వందేభారత్ రైలు (20707, 20708) ఉదయం 5.05 గంటలకు బయల్దేరి మధ్యాహ్నం 1.50 గంటలకు విశాఖ చేరుకుంటుంది. తిరిగి విశాఖపట్నం నుంచి మధ్యాహ్నం 2.30కి బయల్దేరే రైలు(20708) రాత్రి 11 గంటలకు సికింద్రాబాద్‌కు చేరుకుంటుంది. వారంలో ఆరు రోజులు అందుబాటులో ఉండే ఈ రైలులో గతంలో కూడా కోచ్‌ల సంఖ్యను పెంచారు. ఆ తర్వాత వాటిని ఉపసంహరించుకున్నారు. తాజాగా మరోసారి కోచ్‌లను అదనంగా జోడించారు.

# మణికొండలో క్రీడా పోటీలు




**రాజేంద్రనగర్ నియోజకవర్గ ప్రజాబలం ప్రతినిధి 5 జూలై 2025** మణికొండ మునిసిపాలిటీ పరిధిలోని ఫ్యూచర్ కిడ్స్ స్కూలు ఆద్వర్యంలో ఆంధ్ర తెలంగాణ జోన్ ఈ ఛాంపియన్ షిప్ క్రీడా పోటీలు జయశంకర్ పార్కులో మొదలు పెట్టడం జరిగినదనీ మణికొండ బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ కార్యదర్శి కోఆర్డినేటర్ శ్రీనివాస్ రావు తెలియ చేశారు. ఇట్టి క్రీడా పోటీలకు ముఖ్య అతిథిగా గ్రేటర్ అల్కాపుర్ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు ఉత్తమ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. శనివారం రోజున జరిగిన ఆడ పిల్లల పోటీలలో ఫ్యూచర్ కిడ్స్ స్కూలుతో పాటు సుజాత, నాసిర్, గీతాంజలి వేదిక, ఇంటర్ నేషనల్, కల్పా స్కూలు విద్యార్థినిలు పాల్గొన్నారు. ఈ సందర్భముగా పురుషుల క్రీడా పోటీలు ఆదివారం రోజున కొనసాగుతావని తెలియ పరచినారు.

# నేర ప్రవృత్తిని వీడకుంటే కఠిన చర్యలు తప్పవు

## రౌడీ షీటర్లను హెచ్చరించిన బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్



**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ జూలై 5** :మందమర్రి సర్కిల్ పరిధిలోని రౌడీషీటర్లు తమ నేర ప్రవృత్తిని తక్షణమే విడనాడి, సమాజంలో మంచి పౌరులుగా జీవించాలని, లేనిపక్షంలో అత్యంత కఠినమైన చర్యలు ఎదుర్కోవలసి వస్తుందని బెల్లంపల్లి అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ రవికుమార్ తీవ్రంగా హెచ్చరించారు. రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్ అంబర్ కిషోర్ ఝూ (ఐపీఎస్) మరియు మంచిర్యాల డీసీపీ ఏ. భాస్కర్ (ఐపీఎస్) ఆదేశాల మేరకు శనివారం మందమర్రి సర్కిల్ కార్యాలయంలో రౌడీషీటర్లకు ప్రత్యేక కౌన్సిలింగ్ నిర్వహించారు.

ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ గతంలో మీరు చేసిన నేరాలను పక్కనపెట్టి, మంచిగా బ్రతకడానికి ఇదొక అవకాశమన్నారు. మీ ప్రవర్తనలో మార్పు రాకపోతే, పోలీసు శాఖ కఠినంగా వ్యవహరించాల్సి వస్తుందన్నారు. ప్రతి రౌడీషీటర్ యొక్క కదలికలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామన్నారు. ఎలాంటి చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడినా, ఉపేక్షించే ప్రసక్తే లేదు," అని స్పష్టం చేశారు.

నేరాల వల్ల కేవలం నేరస్తులే కాకుండా, వారి కుటుంబ సభ్యులు, ముఖ్యంగా పిల్లల భవిష్యత్తు అంధకారమవుతుందనిఆవేదన వ్యక్తం చేశారు. డాక్టర్ల పిల్లలు డాక్టర్లు, పోలీసుల పిల్లలు పోలీసులు అవుతున్నారని, మీ పిల్లలు కూడా మిమ్మల్ని అనుసరిస్తే వారూ నేరస్తులుగానే మారే ప్రమాదం ఉందన్నారు. మీ పిల్లల భవిష్యత్తును నాశనం చేయకండి," అని హితవు పలికారు. మంచి నడవడికతో జీవించే వారికి పోలీసు శాఖ అండగా ఉంటుందని ఏసీపీ భరోసా ఇచ్చారు. మీరు చేసే మంచి పనులను కూడా ఇకపై మీ రికార్డులలో నమోదు చేస్తామని మీలో సంపూర్ణమైన మార్పు వస్తే, ఉన్నతాధికారుల సూచనల మేరకు మీపై ఉన్న రౌడీ షీట్‌ను తొలగించే విషయాన్ని కూడా పరిశీలిస్తామన్నారు. గతాన్ని మరిచి, కొత్త జీవితాన్ని ప్రారంభించండని ఆయన పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో మందమర్రి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కె. శశిధర్ రెడ్డి, మందమర్రి ఎస్ఐ శివనీతి రాజశేఖర్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# మంత్రి వివేక్ పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఊరుకునేది లేదు

## -బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గందే రామచందర్



**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ జూలై 5:**తెలంగాణ కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామిపై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ అవాస్తవాలైన ఆరోపణలు చేస్తూ అవాకులు చవాకులు టిఆర్ఎస్ నాయకులు మాట్లాడితే ఊరుకునేది లేదనీ వారికి తగిన బుద్ధి చెప్తామని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గందె రామచందర్, ఓద్నాల కొమురయ్యలు హెచ్చరించారు. మందమర్రి పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ మంత్రి గడ్డం వివేక్ అవినీతికి ఆమడ దూరంలో ఉంటాడని హయాంలో అవినీతి జరగనివ్వడని తెలిపారు. బిఆర్ఎస్ నాయకులు ఆరోపించినట్లుగా మందమర్రి పట్టణంలో రైతులకు యూరియా కొరత లేదని ఫెర్టిలైజర్ షాపుల్లో నిల్వలు సరిపడా ఉన్నాయని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వ కాలంలో ప్రజలకు ఇచ్చిన హామీల్లో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కొత్త రేషన్ కార్డులు ఏ ఒక్కరికి కూడా ఇవ్వలేదని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రతి ఒక్క నిరుపేద కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తుందని తొమ్మిది రోజుల్లో రాష్ట్రంలోని రైతులందరికీ ఎకరాలతో సంబంధం లేకుండా రైతు భరోసా పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఇవన్నీ చూస్తూ కూడా గనుల శాఖ మంత్రి గడ్డం వెంకటస్వామిని ప్రభుత్వాన్ని విమర్శించడం బిఆర్ఎస్ పార్టీ వాళ్ళది అవగాహన లేమి తనమని ఇకముందు మంత్రిపై ఎలాంటి నిరూపించలేని ఆరోపణలు చేస్తే ఊరుకునేది లేదని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కమల మనోహర్రావు, మాజీ ఎంపీటీసీ రాజయ్య, దుర్గం కుమార్, ఎండి తాజ్ పాల్గొన్నారు.

# బిజెపి మాజీ జిల్లా అధ్యక్షుని ఘనంగా జన్మదిన వేడుకలు.



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** బిజెపి వేములవాడ పట్టణ శాఖ ఆధ్వర్యంలో, రాజన్న సిరిసిల్ల జిల్లా బిజెపి మాజీ అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ప్రతాప రామకృష్ణ 65వ జన్మదిన సందర్భంగా వేములవాడ లోని రాజన్న ఆలయంలో 65 కోడె మొక్కులను చెల్లించుకుని 65 కిలోల కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకోవడం జరిగింది. ఈ సందర్భంగా వేములవాడ పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద300 మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. బిజెపి పార్టీ వీర అభిమానులు 20 మందితో రక్తదాన శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి వేములవాడ పట్టణ అధ్యక్షుడు రాపల్లి శ్రీధర్, బిజెపి రాష్ట్ర దళిత మోర్చా అధ్యక్షుడు కుమ్మరి శంకర్, బిల్లా కృష్ణ హరి, సంటి మహేష్, రేగుల మల్లికార్జున్, సంటి అంజిబాబు, కృష్ణ స్వామి, బచ్చు వంశీకృష్ణ, వేములవాడ రూరల్ మాజీ ఎంపీపీ బండ మల్లేశం యాదవ్, గోపు బాలరాజు, తదితర నాయకులు పాల్గొన్నారు.


## కేంద్ర మంత్రి బండి సంజయ్ పుట్టినరోజు కానుకగా విద్యార్థులకు సైకిళ్ళ పంపిణీకి రంగం సిద్ధం.



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం),** కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి, కరీంనగర్ పార్లమెంటు సభ్యుడు బండి సంజయ్ కుమార్ జన్మదినం జూలై 11వ తేదీ సందర్భాన్ని పురస్కరించుకొని కరీంనగర్ పార్లమెంటు నియోజకవర్గం పరిధిలో ప్రభుత్వ పాఠశాలలు, రెసిడెన్షియల్ స్కూళ్లలో పదవ తరగతి చదివే విద్యార్థిని, విద్యార్థులకు భారీ ఎత్తున సైకిళ్లను పంపిణీ చేసేందుకు రంగం సిద్ధం చేసుకున్నారు. ఈ మేరకు ఇప్పటికే సైకిళ్లను కూడా ఆర్డర్ ఇచ్చారు. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని జిల్లాల వారీగా 9,348 మంది బాల బాలికలు పదవ తరగతి చదివే విద్యార్థులు ఉన్నారు.

అలాగే కరీంనగర్ కార్పొరేషన్ పరిధిలో 66 డివిజన్లు ఉన్నాయి. ఒక్కో డివిజన్ కు 50 చొప్పున సైకిళ్లను పంపిణీ చేయనున్నారు. వీటితోపాటు ఒక్కో మండలానికి 100 చొప్పున సైకిళ్లను అదనంగా పంపిణీ చేస్తారు. అలాగే హుజురాబాద్, జమ్మికుంట, హుస్నాబాద్, సిరిసిల్ల, వేములవాడ, చొప్పదండి, కొత్తపల్లి మున్సిపాలిటీల పరిధిలో ఒక్కో వార్డుకు 50 చొప్పున సైకిళ్లను అందించనున్నారు. ఇక గ్రామపంచాయతీ వారిగా పది నుండి 25 సైకిళ్ల చొప్పున అందజేయనున్నారు. కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో 20వేల సైకిళ్లను దశలవారీగా పంపిణీ చేసేందుకు బండి సంజయ్ సిద్ధమయ్యారు. ఈ మేరకు సైకిల్ తయారీలో పేరుగాంచిన ప్రముఖ సంస్థకు నెల రోజుల క్రితమే ఆయన ఆర్డర్ ఇవ్వడం జరిగింది. ఇప్పటికే 5000 సైకిల్లు కరీంనగర్ కు చేరుకున్నాయి. తొలి దశలో ఐదువేల సైకిళ్లను ఈనెల 8 లేదా 9వ తేదీన పంపిణీ చేసేందుకు బండి సంజయ్ నిర్ణయించుకున్నారు. మిగిలిన సైకిల్లు కూడా వచ్చిన వెంటనే అసెంబ్లీ నియోజకవర్గాల వారిగా, మండలాల వారిగా పంపిణీ చేయనున్నారు. ఒక్కొక్క సైకిలను 4000 రూపాయల చొప్పున కొనుగోలు చేస్తున్నారు. సైకిల్ రాడుకు ఒకవైపు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ బొమ్మ, మరొకవైపు బండి సంజయ్ ఫోటోను ముద్రించనున్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే పిల్లలు పేద కుటుంబం నుండి వచ్చిన వాళ్లే ఉంటారని విషయం తెలిసిందే, తమ ఇంటి నుండి స్కూల్ దాకా వెళ్లడానికి తగిన రవాణా సౌకర్యాలు లేక, ఆటోలు, బస్సులలో వెళ్లే ఆర్థిక స్తోమత లేక కొందరు విద్యార్థులు ఇబ్బంది పడుతుంటారు. ముఖ్యంగా పదవ తరగతి విద్యార్థులు విషయానికొచ్చేసరికి స్కూల్ వేళలు ముగిసిన తర్వాత కూడా వారు స్పెషల్ క్లాస్ లకు హాజరు కావాల్సి ఉంటుంది. దీనివల్ల బాగా పొద్దు పోయేదాకా స్కూళ్లలోనే ఉండాల్సి వస్తుంది. దీనిని దృష్టిలో ఉంచుకొని టెన్త్ బాల, బాలికలకు రవాణా ఇబ్బంది ఉండకూడదని సదుద్దేశంతో కేంద్ర మంత్రి బండి సంజయ్, ప్రధాని మోడీ కనకగా సైకిలను పంపిణీ చేయడం ఉండడం విశేషం.

## వేములవాడ మాజీ ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్ బాబు పేరు ఓటరు జాబితా నుండి తొలగింపు.





**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ నియోజకవర్గం నుండి నాలుగు సార్లు ఎమ్మెల్యేగా గెలిచి అప్పటి అధికార పార్టీ బి ఆర్ ఎస్ సభ్యుడు చెన్నమనేని రమేష్ బాబు పేరును వేములవాడ పట్టణ ఓటర్ జాబితా నుండి రెవెన్యూ అధికారులు తొలగించడం జరిగింది. నాలుగు సార్లు వేములవాడ నియోజకవర్గం నుండి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి గెలిచిన చెన్నమనేని రమేష్ బాబు, అతనిపై నాలుగు సార్లు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ఎమ్మెల్యేగా పోటీ చేసి ఓటమిపాలై, ప్రస్తుతం వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ హైకోర్టులో చెన్నమనేని రమేష్ బాబు భారత పౌరుడు కాదని, అతనికి జర్మనీ పౌరసత్వం ఉందని, జర్మనీ దేశ పాస్ పోర్ట్ పైననే ప్రతిసారి ఇండియాకు వస్తున్నాడని, 14 సంవత్సరాలు న్యాయస్థానంలో పోరాడి చివరకు ఆది శ్రీనివాస్ హైకోర్టులో విజయం సాధించాడు. హైకోర్టు చెన్నమనేని రమేష్ బాబుకు 30 లక్షల రూపాయల జరిమానా కూడా విధించింది. అందులో ఐదు లక్షల రూపాయలు హైకోర్టుకు, 25 లక్షల రూపాయలు ఆది శ్రీనివాస్ కు ఖర్చుల కింద చెల్లించాలని హైకోర్టు తీర్పు వెల్లడించింది. హైకోర్టు తీర్పుకు అనుగుణంగా చెన్నమనేని రమేష్ బాబు అట్టి రూపాయలను చెల్లించడం జరిగింది. చెన్నమనేని రమేష్ బాబు భారత పౌరుడు కాదు కాబట్టి అతనికి వేములవాడ పట్టణం లోని ఓటరు జాబితా నుండి అతని పేరు ఎందుకు తొలగించకూడదో తెలపాలని గత వారం వేములవాడ పట్టణంలోని చెన్నమనేని రమేష్ బాబు నివాసానికి రెవెన్యూ అధికారులు నోటీసులు అంటించడం జరిగింది. అట్టి నోటీసులకు ఎలాంటి సమాధానం చెన్నమనేని రమేష్ బాబు నుండి రాకపోవడంతో అతని పేరును ఓటరు జాబితా నుండి తొలగించినట్లు 05-07-2025 శనివారం రోజున వేములవాడ పట్టణంలోని రెండవ బైపాస్ రోడ్డులో గల చెన్నమనేని రమేష్ బాబు నివాసానికి రెవిన్యూ అధికారులు మళ్లీ నోటీసులు అంటించడం జరిగింది. దీనితో చెన్నమనేని రమేష్ బాబు భారత పౌరుడు కాదని, అతను జర్మనీ పౌరుడని తేటతెల్లమయింది.

## సీనియర్ జర్నలిస్టు టీవీ9 రిపోర్టర్ ప్రసాద్ ఆకస్మిక మృతి చాలా బాధాకరం.

**ప్రసాద్ మృతి మీడియా రంగానికి తీరని లోటు,**
**ప్రసాద్ కుటుంబానికి భగవంతుడు మనోధైర్యాన్ని కల్పించాలి.**
**బీసీ సాధికారిత సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు. పొలాస నరేందర్.**



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** వేములవాడ, సిరిసిల్ల ప్రాంతాల్లో జర్నలిస్టుగా గర్దాస్ ప్రసాద్ పనిచేసి మంచి పేరు ప్రఖ్యాతలు గడిచారని, రాజన్న సిరిసిల్ల జిల్లాలోని అధికారులతో, ప్రజలతో, వివిధ రాజకీయ పార్టీల నేతలతో, మీడియా మిత్రులతో మంచి సంబంధాలు కలిగి ఉన్నాడని బీసీ సాధికారిత సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు పొలాస నరేందర్ అన్నారు.

దురదృష్టవశాత్తు ప్రసాద్ గుండె పోటుతో మృతి చెందడం చాలా బాధను కలిగించిందని, మంచి మిత్రుడు ని కోల్పోవడం దురదృష్టకరమన్నారు. ప్రజా సమస్యలను మీడియా ద్వారా పరిష్కరిస్తూ, వివాదాలకు తావు లేకుండా మెదులుకునేవాడని, ప్రసాద్ ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని నరేంద్ర తెలిపారు.

## టీవీ9 రిపోర్టర్ ప్రసాద్ మృతి మీడియా రంగానికి తీరని లోటు.
## వేములవాడ నియోజకవర్గం బి ఆర్ ఎస్ పార్టీ ఇంచార్జ్ చల్మెడ.



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం),** టి యు డబ్ల్యు జే 143 సభ్యుడు సిరిసిల్ల నియోజకవర్గ టీవీ9 రిపోర్టర్ గర్దాస్ ప్రసాద్ (45) శనివారం ఉదయం గుండెపోటుతో మృతి చెందడం మీడియా రంగానికి, వారి కుటుంబ సభ్యులకు తీరని లోటు అని బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జ్ చల్మెడ లక్ష్మీనరసింహారావు అన్నారు. గర్దాస్ ప్రసాద్ గత కొన్ని సంవత్సరాలుగా మీడియా రంగంలో పనిచేస్తూ సిరిసిల్ల, వేములవాడ ప్రాంతంలో మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదించి ప్రజలతో పాటు జిల్లాలోని అధికారులతో మంచికి మారుపేరు గా సత్సబంధాలు కలిగి ప్రజా సమస్యలను మీడియాతో పరిష్కరిస్తూ మంచి పేరు తెచ్చుకున్నారు. అయితే దురదృష్టవశాత్తు ప్రసాద్ శనివారం రోజు గుండెపోటుతో మృతి చెందడం చాలా బాధాకరమన్నారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి, సంతాపాన్ని వ్యక్తం చేస్తూ, ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని దేవున్ని ప్రార్థిస్తున్నామన్నారు.

## టీవీ 9 జర్నలిస్టు కుటుంబానికి అండగా నిలిచిన కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి.
## 50 వేల ఆర్థిక సాయం చేసిన బండి సంజయ్.



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి, కరీంనగర్ పార్లమెంటు సభ్యుడు బండి సంజయ్ సిరిసిల్ల టీవీ9 రిపోర్టర్ గర్దాస్ ప్రసాద్ అకాల మృతికి సంతాపం తెలిపారు. మృతి చెందిన జర్నలిస్టు గర్దాస్ ప్రసాద్ కుటుంబానికి 50వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా బండి సంజయ్ కుమార్ మాట్లాడుతూ టీవీ9 రిపోర్టర్ గర్దాస్ ప్రసాద్ మృతి బాధాకరమని, వారి కుటుంబానికి ఆ భగవంతుడు మనోధైర్యాన్ని కల్పించాలని కోరుకున్నట్లు తెలిపారు. శనివారం ఉదయం గుండెపోటుతో జర్నలిస్ట్ ప్రసాద్ మృతి చెందిన విషయం అందరికీ తెలిసిందే. సిరిసిల్ల, వేములవాడ పట్టణాల్లో జర్నలిస్టుగా ప్రసాద్ పనిచేసి మంచి పేరు, గుర్తింపు సంపాదించుకున్నాడని, అందరితో కలుపుగోలుగా ఉంటూ, ఆప్యాయంగా అందరిని పలకరించేవాడని, తోటి జర్నలిస్టు మిత్రులకు గుర్తు చేసుకుంటున్నారు.

## దహన సంస్కారాలకు 21 వేల ఆర్థిక సాయం అందజేత.
## మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్.



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** భర్త, కొడుకు మరియు కోడలు కూడా గతంలోనే మరణించారు. ఉన్న ఒక్కగానొక్క మనవడికి అంగవైకల్యం, మనవరాలను చూసుకుంటూ కాలం వెళ్ళదిస్తుండగా పేదింటి కుటుంబానికి పెద్ద కష్టం వచ్చింది.

వివరాల్లోకి వెళ్తే బోయినపల్లి మండలం రత్నపేట గ్రామానికి చెందిన రాజూరి. లలితవ్వ(79) భర్త లక్ష్మీపతి శుక్రవారం రాత్రి స్వర్గస్తులయ్యారు. దహన సంస్కారాలకు కూడా డబ్బులు లేని నిరుపేద కుటుంబం. శనివారం రోజున దహన సంస్కరణ చేయనున్నారని వీరి సన్నిహితులు తెలియజేస్తూ, మీకు తోచిన సాయం అందించండి అని మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ వారిని కోరడంతో ట్రస్ట్ మరియు ఇతర వాట్సాప్ గ్రూప్ లలో పోస్ట్ చేయగా దాతలు వెంటనే స్పందించి విరాళాల రూపంలో డబ్బులు అందించడంతో రత్నంపేట గ్రామానికి వెళ్లి లలితవ్వ మనుమడు రాజూరి రాజశేఖర్ కు 21 వేల నగదు రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించడం జరిగిందని ట్రస్టు నిర్వాహకులు మధు మహేష్ తెలియజేశారు.

ఈ సందర్భంగా మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు డాక్టర్. రవీందర్ మాట్లాడుతూ పోస్ట్ పెట్టిన పన్నెండు గంటల లోపే వారికి వచ్చిన కష్టం తమ కష్టంగా భావించి మానవత్వంతో స్పందించి దహన సంస్కరాలకు సహకారం అందించిన దాతలకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు మధు మహేష్, డాక్టర్ బెజ్జంకి రవీందర్, వోద్యాల వేణు, మహమ్మద్ అబ్దుల్ రఫీక్, తాళ్లపల్లి ప్రశాంత్, గొండ ప్రసాద్, రత్న పేట గ్రామస్తులు రాజేశం, రాజేంద్రప్రసాద్, కిరణ్, రాంబాబు, లింగారావు, విజేందర్, ప్రసాద్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## రాజన్న ఆలయంలో నిర్వహిస్తున్న చతుర్వేద స్మార్త పరీక్షలను పరిశీలించిన ఈవో.






**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం వేములవాడకు సంబంధించిన శ్రీ రాజరాజేశ్వర వేద ఆగమ సంస్కృత విద్యాలయ ట్రస్ట్ - వేద పాఠశాల ఆధ్వర్యంలో తేదీ03-07-2025 నుండి తేదీ06-07-2025 వరకు ఆలయ ఓపెన్ స్లాబ్ యందు నిర్వహిస్తున్న శ్రీ పార్వతి రాజరాజేశ్వర అఖిలభారత వేద శాస్త్ర స్మార్త ఆగమ విద్వత్ సదస్సు - చతుర్వేద స్మార్త పరీక్షలను శనివారం రోజు రాజన్న ఆలయ ఈవో రాధాబాయి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులతో పాటుగా పర్యవేక్షకులు జి శ్రీనివాస్ శర్మ పాల్గొన్నారు.





**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి:**హైదరాబాద్ నగర మాజీ మేయర్, టిపిసిసి ఉపాధ్యక్షులు బొంతు రామ్మోహన్ జన్మదిన సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని ప్రభుత్వ ప్రధాన సలహదారులు వేం నరేందర్ రెడ్డి మరియు భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి ,టీపీసీసీ అధ్యక్షులు బి.మహేష్ కూమార్ గౌడ్ తో కలిసి మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది..

## పెంచిన విద్యుత్ సర్దుబాటు చార్జీలను తక్షణమే తగ్గించాలి

## సీపీఐ పార్టీ మండల అధ్యక్షుడు సుల్తాన్.



తుగ్గలి: రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన ఏడాది కాలంలో విద్యుత్ సర్దుబాటుచార్జీల పేరుతో రూ.15,485 కోట్ల భారం ప్రజలపై మోపడం,అంతేగాక గృహాలకు స్మార్ట్ మీటర్లను బిగించేందుకు కుట్రపూరితంగా వ్యవహరించడం పట్ల సీపీఐ మండల కార్యదర్శి సుల్తాన్ మండిపడ్డారు.కూటమి ప్రభుత్వం ఎన్నికల వాగ్దానాలకు తిలోదకాలు ఇచ్చి విద్యుత్ చార్జీల భారాలను మోపటం ప్రజలను దారుణంగా మోసగించడమే అని అన్నారు.గత ఎన్నికల సందర్భంగా తామ అధికారంలోకి వస్తే విద్యుత్ ఛార్జీలు తగ్గిస్తామని,స్మార్ట్ మీటర్ల ఏర్పాటును రద్దు చేస్తామని,అక్రమంగా జరిగిన సోలార్ విద్యుత్ ఒప్పందాలను రద్దు చేస్తామని హామీ ఇచ్చి తాను ముఖ్యమంత్రి అయిన ఏడాది కాలంలో 4 సార్లు విద్యుత్ చార్జీల భారాలను వినియోగదారులపై మోపడం సిగ్గుచేటన్నారు.గృహ వినియోగాలకు సంబంధించి విద్యుత్ స్మార్ట్ మీటర్లు బిగించేందుకు సిద్ధమయ్యారు.గత జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఆదానీతో చేసుకున్న ఒప్పందాల వల్ల రానున్న 25 ఏళ్లపాటు దాదాపు ఒక లక్షా పదివేల కోట్ల రూపాయల భారం ప్రజలపై పడుతుందని,ఈ ఒప్పందాలపై కూటమి ప్రభుత్వం కనీసం సమీక్షగాని,కనీసం నోరు మెదపడంగానీ చేయడం లేదన్నారు.ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం పెంచిన విద్యుత్ సర్దుబాటు ఛార్జీలు తగ్గించాలని స్మార్ట్ మీటర్ల ఏర్పాటును ఉపసంహరించుకోవాలని అదానీతో జరిగిన సోలార్ విద్యుత్ ఒప్పందాన్ని రద్దు చేయాలని సుల్తాన్ డిమాండ్ చేశారు.అనంతరం తహసిల్దార్ కార్యాలయం నందు సీనియర్ అసిస్టెంట్ సుధాకర్ రెడ్డి గారు వినతి పత్రాన్ని అందజేశారు.ఈ నిరసన కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు నబి రసూల్,సిపిఐ నాయకులు ఉమాపతి,అఖిల భారత యువజన సమైక్య జిల్లా ఉపాధ్యక్షులు కే హనుమేష్,ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి వినోద్,రజాక్ తదితరులు పాల్గొన్నారు.

# వనపర్తి జిల్లాను సందర్శించిన నీతి అయోగ్ బృందం



వనపర్తి జిల్లా భారత దేశ వికాసం అనేది జిల్లాలు, రాష్ట్రాల వికాసం పైనే ఆధారపడి ఉంటుందని నీతి ఆయోగ్ ఉప కార్యదర్శి అరవింద్ కుమార్ అన్నారు.

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు ముఖ్యంగా ప్రజలకు తాగు, సాగు నీరు క్షేత్ర స్థాయిలో ఏ విధంగా అందుతుంది, వాటి నాణ్యత ప్రమాణాలు ఎలా వున్నాయి అనే విషయాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి నివేదిక ఇచ్చేందుకు న్యూఢిల్లీ నుండి కేంద్ర కమిటీ శనివారం వనపర్తి జిల్లాను సందర్శించింది.

కేంద్ర ప్రభుత్వం నీతి ఆయోగ్ ద్వారా కమిటీ బృందాలను ఏర్పాటు చేసి దేశంలోని ఆయా రాష్ట్రాల్లో పర్యటించి జల్ జీవన్ మిషన్ అభియాన్ ఏ విధంగా అమలవుతుంది అనే విషయాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి వాస్తవిక నివేదికను ఇచ్చేందుకు ఏర్పాటు చేసిన బృందాలలో 28వ బృందం శనివారం వనపర్తి జిల్లాను సందర్శించింది.

ఈ బృందానికి నీతి ఆయోగ్ డిప్యూటీ సెక్రెటరీ అరవింద్ కుమార్ నాయకత్వం వహించగా డిప్యూటీ డైరెక్టర్ సెంట్రల్ వాటర్ కమిషన్ అరుణ్ కుమార్, సెంట్రల్ గ్రౌండ్ వాటర్ బోర్డ్ సైంటిస్ట్ పి. యాదయ్య సహాయకులుగా ఉన్నారు. కేంద్ర బృందానికి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి కలెక్టరేట్ లో స్వాగతం పలికారు. అనంతరం సమావేశ మందిరంలో సమావేశం ఏర్పాటు చేసి వనపర్తి జిల్లాలో మిషన్ భగీరథ ద్వారా ప్రజలకు అందిస్తున్న తాగు నీరు విధానం, అవాంతరాలను అధిగమించేందుకు చేపట్టిన చర్యల పై ప్రొజెక్టర్ ద్వారా, నివేదిక రూపంలో అందజేశారు.

ఈ సందర్భంగా డిప్యూటీ సెక్రెటరీ అరవింద్ కుమార్ మాట్లాడుతూ 2047 లో భారత దేశాన్ని అన్ని రంగాల్లో వికసిత దేశంగా చూసేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి అనేక కార్యక్రమాలు చేపడుతున్నాయన్నారు. ఈ కార్యక్రమాలు క్షేత్ర స్థాయిలో ఏ విధంగా అమలు అవుతున్నాయి, ప్రజల జీవన ప్రమాణాలు ఏ విధంగా అభివృద్ధి అవుతున్నాయి అనే విషయాలను తెలుసుకొని నివేదిక ఇచ్చేందుకు వనపర్తి జిల్లాలో శని, ఆదివారం రెండు రోజులు పర్యటించనున్నట్లు తెలిపారు.

వనపర్తి జిల్లాలోని అచ్యుతాపుర్, ఖాసిం నగర్, కానాయపల్లి మంచినీటి శుద్ధి కేంద్రం, రాజీవ్ భీమా లిఫ్ట్ ఇరిగేషన్ 2 వ కెనాల్ ను సందర్శించి జిల్లా ప్రజలకు తాగు నీరు ఎలా ఇస్తున్నారు, నాణ్యత ప్రమాణాలు ఏవిధంగా ఉన్నాయి, సమస్యలు వస్తే ఏ విధంగా అధిగమిస్తున్నారు అనే విషయాలను తెలుసుకోడానికి రావడం జరిగిందన్నారు.

జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ వనపర్తి జిల్లాలో ఇంటింటికి శుద్ధమైన తాగు నీరు ఇవ్వడం జరుగుతుందని, ఓవర్ హెడ్ ట్యాంకులను నెలలో మూడుసార్లు శుభ్రం చేసేవిధంగా అక్కడే రిజిస్టరు పెట్టించడం జరిగిందన్నారు. అదేవిధంగా వ్యవసాయానికి అత్యధికంగా సాగు నీరు ఇస్తున్నట్లు తెలిపారు. వర్షాల వల్ల చెరువులు కుంటలు నింపుకోవడమే కాకుండా పై నుంచి వచ్చే నదీ ప్రవాహం వల్ల రిజర్వాయర్లు, చెరువులు నింపుకోవడం జరుగుతోందన్నారు. భూగర్భ జలాలు పెంచేందుకు వాటర్ కన్సర్వేషన్, వాటర్ షెడ్, రూఫ్ టాప్ హార్వెస్టింగ్ ఇంకుడు గుంతలు ఏర్పాటు చేయడం వంటి కార్యక్రమాలు గ్రామీణాభివృద్ధి శాఖ ద్వారా నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. వేసవి కాలంలో కొంత నీటి సమస్య ఏర్పడితే పరిష్కరించేందుకు బోరు బావులు సిద్ధంగా ఉంటాయని వివరించారు.

అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ ఇన్చార్జి యాదయ్య, మిషన్ భగీరథ ఎస్. ఈ వెంకటరమణ, ఇరిగేషన్ ఎస్. ఐ శ్రీనివాస్ రెడ్డి, మిషన్ భగీరథ ఈ. ఈ మేఘా రెడ్డి, పి.డి. డిఆర్డీఓ ఉమాదేవి ఇతర జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఈవీఎం గోదామ్ ను పరిశీలించిన కలెక్టర్




వనపర్తి జిల్లా కేంద్రంలోని ఈవీఎంలు భద్రపరిచిన గోదాము కట్టుదిట్టమైన భద్రత నడుమ ఉందని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి తెలిపారు. శనివారం ఆర్డీవో కార్యాలయం వెనక ఉన్న ఈవీఎం, వీవీప్యాట్ గోదాము ను నెలవారీ తనిఖీల్లో భాగంగా జిల్లా కలెక్టర్ ,ఆర్డీవో సుబ్రహ్మణ్యంతో కలిసి పరిశీలించారు. ఈసీఐ మార్గదర్శకాలకు అనుగుణంగా గోదాం వద్ద భద్రతా ఏర్పాట్లను తనిఖీ చేశారు. సీసీ కెమెరాల భద్రతా వ్యవస్థను పరిశీలించారు.

కలెక్టర్ మాట్లాడుతూ ఈసీఐ మార్గదర్శకాలకు అనుగుణంగా ఎప్పటికప్పుడు ఈవీఎం, వీవీ ప్యాట్ గోదామును తనిఖీ చేసి సమగ్ర నివేదికను సమర్పిస్తున్నట్లు తెలిపారు. ఈ క్రమంలో శనివారం నెలవారి తనిఖీ లు చేసినట్లు వివిధ రాజకీయ వివరించారు.

తహసిల్దార్ రమేష్ రెడ్డి, ఇతర అధికారులు తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు అందజేత



**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి (జులై 05 ప్రజాబలం )**సంగారెడ్డి జిల్లా : నియోజకవర్గంలోని పుల్కల్ మండల పరిధిలో గల సూర్ రెడ్డి ఇటిక్యాల, గ్రామంలో, తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మరియు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ, ఆదేశానుసారం ఎస్, ఇటిక్యాల గ్రామానికి చెందిన, తెనుగు కిష్టయ్య,కు 60,000 వేల రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రామ్ శెట్టి, మాజీ పార్టీ అధ్యక్షుడు ప్రతాప్ రెడ్డి, గ్రామ పార్టీ నాయకులు చెన్నారెడ్డి, సురేందర్ గౌడ్, రాజు,నారాయణ, పార్టీ నాయకుల చేతుల మీదుగా అందజేయడం జరిగింది.....




**సికింద్రాబాద్ ప్రజాబలం ప్రతినిధి:** టీపీసీసీ ఉపాధ్యక్షుడు మరియు జీహెచ్ఎంసీ మాజీ మేయర్ బొంతు రామ్ మోహన్ జన్మదినం సందర్భంగా బొంతు రామ్ మోహన్ శ్రీమతి బొంతు శ్రీదేవి లను కలిసి శనివారంనాడు వారి నివాసంలో పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసిన మమతా సంతోష్ గుప్తా

Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S
and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449
Email;prajaabalamnews@gmail.com